ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 258 పేజీలు: 10+4 వెల: 6.50

తమిళనాడును ముంచెత్తుతున్న వర్షాలు

జమ్ము- కాశ్మీర్‌లో నేడు ఒమర్ సర్కార్ ప్రమాణం

5

# మన రక్షణవ్యవస్థ టాప్



వికారాబాద్ జిల్లా దామగుండంలో మంగవారం నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్. చిత్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, సిఎం రేవంత్ తదితరులు

## కమ్యూనికేషన్ల రంగంలో అగ్రదేశాలకు దీటుగా ఉన్నాం

## దామగుండం వద్ద నేవీరాడార్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## కలాం జయంతి రోజున ఈ కార్యక్రమం గర్వకారణం

## రాజకీయాలు పక్కనపెట్టి కలిసి నడుద్దాం: రాజ్‌నాథ్

## ప్రాజెక్టుకు పూర్తి సహకారం: సిఎం రేవంత్

## పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అత్యంత పటిష్టమైన రక్షణవ్యవస్థగల భారత్ అగ్రగామిగా నిలుస్తుందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆయుధాల తయారీతో పాటు కమ్యూనికేషన్ల వ్యవస్థలో అగ్ర రాజ్యాలకు ధీటుగా ఉన్నామని స్పష్టం చేశారు. దేశ భద్రత అంశంలో రాజకీయాలను పక్కనబెట్టి అంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ ప్రాంతంలో నేవీరాడార్ స్టేషన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద మనసుతో కృషి అభినందనీయమని కొనియాడారు. మంగళవారం పూడూరు మండలం దామగుండం అటవీప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణానికి రక్షణమంత్రి రాజ్‌నాథ్, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, నేవీచీఫ్ అడ్మినరల్ దినేష్ కే.త్రిపాఠీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, నేవీ వైస్ అడ్మినరల్ రాజేశ్ బండార్కర్, ఎమ్మెల్యేలు టీ.రామ్మోహన్‌రెడ్డి, బీ.మనోహర్‌రెడ్డి, కే.యాదయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. దేశంలోనే రెండో అతిపెద్ద నౌకాదళ రాడార్ స్టేషన్ వికారాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తుండటం గర్వకారణమని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. దేశ భద్రతకు నేవీ రాడార్ స్టేషన్ చాలా ప్రధానమైనదని చెప్పారు. కమ్యూనికేషన్ల వ్యవస్థ రోజు రోజుకు పురోగమనంలో ఉండటంవల్ల అద్భుత ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి నాడు అతిపెద్ద స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తుండటం గర్వంగా ఉందని చెప్పారు. లోఫ్రీక్వెన్సీ స్టేషన్ వల్ల ప్రజలకు ఎలాంటి అపాయం ఉండదని భరోసా ఇచ్చారు. రక్షణ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంచాలా అవసరమన్నారు. సముద్రమార్గాన జల అంతర్గాములకు, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ విభాగాలకు కమ్యూనికేషన్ల వ్యవస్థ పటిష్ట మంతంగా ఉందని చెప్పారు. రక్షణరంగ పరికరాల >>2



రాడార్ స్టేషన్‌కు భూమి పూజ చేస్తున్న దృశ్యం





## మహారాష్ట్ర, జార్ఖండ్‌కు

# మోగిన నగారా

## నవంబర్ 13, 20న అసెంబ్లీ ఎన్నికలు

## 23న ఫలితాల వెల్లడి.. వయనాడ్ ఎంపీ, యుపిలోని 9 అసెంబ్లీ సీట్లకు కూడా 13నే పోలింగ్

## షెడ్యూల్ విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. అదే నెల 23న ఫలితాలు వెల్లడిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ ఈనెల 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన 30వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబరు 4వ తేదీలో ముగుస్తుంది. అదే నెల 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్లు సిఇసి రాజీవ్‌కుమార్ ప్రకటించారు. తొలి విడత నవంబరు 13, రెండో విడత నవంబరు 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు ఈ నెల 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. 25వ తేదీతో నామినేషన్ల గడువు >>2



## అమెరికా నుంచి

# అత్యాధునిక డ్రోన్లు

## అగ్రరాజ్యంతో ఒప్పందం చేసుకొన్న భారత్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** సరిహద్దుల్లో చైనా, పాకిస్తాన్‌ల నుంచి నింతరం ముప్పు పొంచిఉన్న వేళ సైన్యాన్ని మరింత పటిష్టపరిచేలా భారత్ కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికా నుంచి అత్యాధునిక సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు డీల్‌పై మంగళవారం భారత్ సంతకం చేసింది. ఈ డీల్ కింద మన ప్రభుత్వం మొత్తం 31 ఎంక్యూ9బి డ్రోన్లను కొనుగోలు చేస్తోంది. వీటికి ప్రత్యేక క్షిపణులు, లేజర్ గైడెడ్ బాంబులను కూడా ఈ జనరల్ అటామిక్స్ సంస్థ సమకూర్చనుంది. ఈ మొత్తం 31 డ్రోన్లలో 15 నౌకాదళానికి, 8 సైన్యానికి, మిగిలినవి వాయుసేనకు కేటాయించనున్నారు. ఈ ఒప్పందం మొత్తం విలువ 3.5 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. ఆగస్టులో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన బృందానికి డ్రోన్ సామర్థ్యాలను ప్రదర్శించి చూపించారు. ఇప్పటికే పశ్చిమాసియా, అఫ్గాన్ సంక్షోభాల్లో ఈ డ్రోన్లను విరివిగా వాడారు. ముఖ్యంగా చైనాతో ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి ఉంచేందుకు ఇవి అవసరమని భారత్ భావిస్తోంది. చాలా ఎక్కువ ఎత్తులో విహరించగలిగే ఈ డ్రోన్లు ఏకబిగిన >>2

# బిఆర్ఎస్, బిజెపి ఒకేదారి

## మనం మంచి వ్యూహంతో పనిచేయాలి: దీపాదాస్ మున్షీ

## క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించం: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

## గాంధీభవన్‌లో మెదక్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్యనేతల సమావేశం





గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్. చిత్రంలో మంత్రి దామోదర రాజనర్సింహ, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు

**హైదరాబాద్,అక్టోబరు 15,ప్రభావార్త:** బిఆర్ఎస్-బిజెపి కలిసి పనిచేస్తున్నాయ్ స్థానిక సంస్థలలో మంచి వ్యూహంతో పనిచేయాలని ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ కార్యకర్తలకు ఉద్బోదించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మెదక్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్యనేతల సమావేశాలలలో మాట్లాడుతూ మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలలో బిఆర్ఎస్ ఓట్లను బిజెపికి మళ్ళించారని ఆమె వివరించారు. క్షేత్రస్థాయిలో గట్టి పట్టు కోసం మీరంతా కలిసికట్టుగా పనిచేయాల్సి వుంటుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్‌పార్టీకి మెదక్ అత్యంత ప్రాధాన్యత కలిగిన జిల్లా అని గతంలో ఇక్కడ ఎంపిగా ఇందిరాగాంధీ గెలిచారని ఆమె గుర్తుచేశారు. మెదక్ జిల్లాలో కెసిఆర్ హరీష్‌రావు లాంటి బిఆర్ఎస్ లీడర్లను నిలువరించేలా మనబలం ప్రజల్లో పెంచుకోవాలని కార్యకర్తలకు ఉద్బోధించారు. టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలు క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించమని అది కేవలం కార్యకర్తలకే కాదు ఎంతటి గొప్పనాయకుడైనా పార్టీ విధానాలకు కట్టుబడి ఉండాలని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అద్భుతపాలన చేస్తున్నారని అన్నారు,. ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నాం, ఉద్యోగ కల్పన చేస్తున్నాం అని ఆయన తెలిపారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఐదువందలకు గ్యాస్ సిలెండర్, రైతులకు రుణ మాఫీ, స్కిల్‌యూనివర్సిటీ ఇలాంటి పథకాలు ప్రజలలో ప్రచారం చేయాలని తెలిపారు. ప్రజల మద్దతు మన ప్రభుత్వంకు ఉండేలా నిరంతరం బూత్‌లెవల్ కార్యకర్తలు ఓటర్లతో అనుసంధానం కావాలని కోరారు. క్షేత్రస్థాయిలో లోతుగా సంబంధాలు పెట్టుకోవాలని రాబోయే ఎన్నికలలో మరింత గట్టి పట్టు ప్రజలలో పెంచుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గ నాయకులు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. నియోజకవర్గ ఇంచార్జీలు బేషజాలకు పోవద్దన రాబోయే ఎన్నికలలో అందరు క్షేత్రస్థాయిలో ప్రజల వద్ద వారి మనస్సు గెలుచుకొనేలా పనిచేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశించారు.మెదక్ జిల్లా సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహా పొన్నం ప్రభాకర్, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్‌రావు, >>2





## రెండు, మూడు రోజుల్లో

# కొత్త విసిలు!

## గవర్నర్‌కి చేరిన నియామక ఫైలు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల్లో ఎనిమిదింటికి రెండు, మూడు రోజుల్లో ఉప కులపతుల(వీసీ) నియామకం జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీసీల నియామకం కోసం నియమించిన సెర్చ్ కమిటీలు సమావేశాన్ని పూర్తి చేసి ముగ్గురి పేర్లతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించగా.. ప్రభుత్వం గవర్నర్ ఆమోదం కోసం పంపించినట్టు తెలిసింది. గవర్నర్ ఆమోదం లభించిన వెంటనే వీసీ నియామకాలకి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, జేఎన్‌టీయూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు పూర్తయ్యాయి. సెర్చ్ కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాయి. శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) సెర్చ్ కమిటీలు పెండింగ్‌లో పడటంతో.. ఆ రెండు యూనివర్సిటీలకి సంబంధించిన వీసీల నియామకం ఆలస్యం కానుంది. వాటికోసం ఎదురు చూడకుండా ఇప్పటికే సెర్చ్ కమిటీలు పూర్తయిన 8 యూనివర్సిటీల వీసీల నియామకం కోసం సంబంధించిన ఫైల్‌ను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కార్యాలయానికి మంగళవారం పంపించినట్టు >>2

## రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 33 మంది కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ(రెరా) తీసుకునే నిర్ణయాల విషయంలో సవాల్ చేసేందుకు అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 33 మంది సిబ్బందిని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసినా కొంతకాలంగా సిబ్బందిని నియమించలేదు. రెరా ట్రిబ్యునల్ పని ప్రారంభించేలా సిబ్బందిని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పిలేట్‌కు వచ్చిన కేసులను దశలవారీగా విచారణ చేపట్టి పరిష్కరించనున్నారు.

## హైదరాబాద్‌లో దారుణం 3

## అర్ధరాత్రి యువతిపై అత్యాచారం

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై

# కేసులు కొట్టివేత

## హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై డివిజన్ బెంచ్‌కి వెళ్లే యోచనలో అభ్యర్థులు



**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో ఈ నెల 4న వాదనలు పూర్తయి తీర్పును రిజర్వులో పెట్టినకోర్టుమంగళవారం తీర్పునిచ్చింది. ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకి.. అలాగే తుది కీలో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించి.. వాటికి మార్కులు కలిపి తిరిగి జాబితాను ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. రెండు పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు సింగిల్ జడ్జి తీర్పునిచ్చారు. తీర్పుపై గ్రూప్-1 అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో లంచ్‌మోషన్ దాఖలు చేయనున్నట్టు చెబుతున్నారు. డివిజన్ బెంచ్‌లో బుధవారం మధ్యాహ్నం విచారణకు వచ్చే అవకాశం ఉందని అభ్యర్థులు చెబుతున్నారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌తోపాటు, ప్రిలిమ్స్ కీని సవాల్ చేస్తూ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు కాగా.. పిటిషన్లపై జస్టిస్ పుల్లా కార్తీక్ వాదనలను విని తీర్పును రిజర్వు చేయగా.. మంగళవారం రెండు పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో లంచ్‌మోషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. జీవో 29పై డివిజన్ బెంచ్‌లో మంగళవారం వాదనలు ప్రారంభం కాగా.. నేడు(బుధవారం) పూర్తి వాదనలను విన్న తరువాత తీర్పును వెలువరించే అవకాశం ఉంటుందని పిటిషన్ దారులు చెబుతున్నారు. దాంతోపాటు ఎస్టీ రిజర్వేషన్ కేసులన్నీ క్లబ్ చేసి నేడు హైకోర్టులో విచారించే అవకాశం ఉంటుందని పిటిషన్‌దారులైన గ్రూప్-1 అభ్యర్థులు చెబుతున్నారు.



## పలువురు ఐఎఎస్‌ల అభ్యర్థనలను అంగీకరించని 'క్యాట్'

## విచారణ వచ్చే 5కు వాయిదా..

## నేడు హైకోర్టుకు ఐఎఎస్ అధికారులు

# ఎపికి వెళ్లాల్సిందే..

## అక్కడి ప్రజలు వరదలతో సతమతమవుతున్నారు, సేవలందించండి..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్) షాక్ ఇచ్చింది. ఏ రాష్ట్రం వాళ్లు ఆ రాష్ట్రంలో బుధవారం రిపోర్ట్ చేసి తీరాలని మంగళవారం విచారణ సందర్భంగా ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్‌ల కేటాయింపులకు సంబంధించి డీవోపిటి ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి క్యాట్ నిరాకరించింది. ప్రతివాదులైన కేంద్రం,డివోపిటికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. 5వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను క్యాట్ ఆదేశించింది. ఈనెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ,కె.ఆమ్రపాలి,ఏ.వాణీప్రసాద్,డి.రోనాల్డ్‌రోస్,జి.సృజనలకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ నుంచి ఊరట లభించలేదు. పిటీషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజా హితాన్నే పరిగణనలోకి తీసుకున్నామని క్యాట్ పేర్కొంది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపేటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫార్సులను డీవోపిటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ,ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి >>2

# పినపాక నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

## -మంత్రి పొంగులేటి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15:** దొరల పాలనలో నిర్లక్ష్యంతో విధులు నిర్వహించిన అధికారులు ప్రజాపాలన వచ్చిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను హెచ్చరించారు. పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఆయన మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల వద్ద నుంచి సమాచారం సేకరించారు. అన్ని విభాగాల అధికారులతో సుమారు మూడు గంటల పాటు సమీక్ష నిర్వహించిన ఆయన ఇందుకు సంబంధించి విషయాలపై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి గడిచిన పది నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించామన్నారు. రైతాంగానికి పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల హామీలకు బలైపోయిన రైతాంగాన్ని ఆదుకునే దిశగా రుణమాఫీపై ఇచ్చిన హామీని కేవలం 26 రోజుల వ్యవధిలో సమర్థవంతంగా రూ.18వేల కోట్ల రుణమాఫీ రైతులకు వర్తింపజేశామన్నారు. మరో రూ.13వేల కోట్లకు సంబంధించి రైతాంగానికి చేయాల్సిన రుణమాఫీపై కసరత్తు జరుగుతుందన్న మంత్రి పొంగులేటి అతిత్వరలో రైతులకు రుణమాఫీ అందుతుందన్నారు. ప్రత్యేకించి సీతారామా ప్రాజెక్టుపై దృష్టి సారించిన ప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పులుసుబొంత ప్రాజెక్టు ఖచ్చితంగా ప్రారంభించి తీరుతామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో రూ.125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల సముదాయానికి శ్రీకారం చుట్టిన సంగతి అందరికి తెలిసిందేనని ఇందులో భాగంగా ఇప్పటికే 28 నియోజకవర్గాలో ప్రతి పాదనలు, శంకుస్థాపనలు పూర్తయ్యాయని పినపాక నియోజకవర్గంలో కూడా అతి త్వరలో ఒకే గూటికింద అన్ని వర్గాల విద్యార్థులు పూర్తి సదుపాయాలతో ఉన్నత విద్యతో వచ్చేలా ప్రభుత్వం సంకల్పించచన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసుకోబోతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తి డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభం అవుతుందని అందుకు అనుగుణంగా కమిటీల ఏర్పాటు వేగవంతమైందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నుండి 4000 ఇళ్ల వరకు మంజూరు జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా దామగుండంలో మంగవారం రాడార్ స్టేషన్ నమూనాను పరిశీలిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, సిఎం రేవంత్

# మన రక్షణ వ్యవస్థ టాప్

>> తయారీకి హైదరాబాద్ కేంద్రబింధువుగా మారిందని తెలిపారు. ఇక్కడ అనేక ఆయుధ తయారీ కర్మాగారాలు ఉన్నాయని గుర్తు చేశారు. కమ్యూనికేషన్ల వ్యవస్థ గురించి రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. పోస్టుకార్డు, ఇన్‌ల్యాండ్ లెటర్ల నుంచి మొదలైన సమాచార వ్యవస్థ ఈమెయిల్, ఇంటర్నెట్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వరకు దూసుకుపోవడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టజీవులని ఆయన అన్నారు. ఈ ప్రాంతం భౌగోళిక, చారిత్రక, ఇతిహాసాలకు ప్రసిద్ధిగాంచినదని రాజ్‌నాథ్ కొనియాడారు. శాతవాహన, మౌర్య, కాకతీయుల కాలం నుంచి ఇక్కడి నాగరికత అద్భుతమని అన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధి, అద్భుత కట్టడాలకు ప్రసిద్ధిగాంచిన తెలంగాణకు నేవీ రాడార్ వ్యవస్థ కలికితురాయిగా నిలుస్తుందని ఆయన వివరించారు. నేవీ రాడార్ కేంద్రం వల్ల వికారాబాద్ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని రక్షణమంత్రి హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తాము వేరు పార్టీ అయినా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ అతిపెద్ద ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం అందజేస్తామని స్పష్టం చేశారు. తమిళనాడులో 34 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్ వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరుగలేదన్నారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తామని చెప్పారు. మన దేశానికి మూడు వైపులా సముద్రాలు ఉన్నాయని, రక్షణశాఖకు సంబంధించిన ప్రాజెక్టులు, కర్మాగారాల ఏర్పాటుకు ఈ ప్రాంతం చాలా అనువైనదని సీఎం అన్నారు. నేవీ రాడార్ కేంద్రం కోసం 2015లో అప్పటి ప్రభుత్వమే భూబదలాయింపులు జరిపిందని గుర్తు చేశారు. అప్పటి నిర్ణయాలను ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ వేత్తలు దేశం గురించి ఆలోచించాలని సూచించారు. దీనిపై రాజకీయాలు వద్దని హితవు పలికారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు దేశంలోనే రెండో పెద్ద ప్రాజెక్టు రావడం హర్షనీయమని అన్నారు. దామగుండం పర్యాటక ప్రాంతంలోకి ప్రజలు పర్యటించేందుకు రక్షణశాఖ ఎలాంటి ఆంక్షలు విధించరాదని రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎం కోరారు. నేవీ అడ్మినరల్ దినేష్ త్రిపాఠీ మాట్లాడుతూ రెండు ప్రభుత్వాలు సంయుక్త సహకారంతో రాడార్ స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. సేఫ్టీ జోన్‌గా ఉన్నందున వికారాబాద్ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. 2900 ఎకరాలలో రాడార్ స్టేషన్ పూర్తవుందని ఆయన వివరించారు.

# మోగిన నగారా

>> ముగుస్తుంది. 28న నామినేషన్ల పరిశీలన, 30వ తేదీతో నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబరు 13న పోలింగ్ జరుగుతుంది. ఇకపోతే.. రెండో విడత నోటిషికేషన్ ఈ నెల 22న వెలువడుతుంది. 29వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబరు 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహారణ గడువు నవంబరు 1వ తేదీతో ముగుస్తుంది. నవంబరు 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.

కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు వచ్చే నెల 26తో ముగుస్తోంది. ఈలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే యేడాది జనవరి 5వ తేదీలో ముగుస్తుంది. మహారాష్ట్ర బిజెపి, శివసేన, ఎన్‌సిపితో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.

యుపిలో ఉప ఎన్నికలు.. 9 స్థానాలకు వచ్చే నెల 13న ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల తేదీని ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. నవంబరు 13న పోలింగ్ జరగనుండగా, నవంబరు 23న ఫలితాలు వెల్లడిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బిజెపి 3, రాష్ట్రీయ లోక్‌దళ్, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యుపిలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలకూ ఉప ఎన్నికలు తప్పనిసరి అయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి యుపిలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

# ఎపికి వెళ్లాల్సిందే..

>> వెళ్లాల్సి ఉంది.ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన,హరికిరణ్,శివశంకర్ తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని,కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డీవోపిటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.వాదనలు విన్న అనంతరం డీవోపిటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, క్యాట్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయిస్తామని ఆ ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు తెలిపారు. బుధవారం లంచ్ మోషన్‌దాఖలు చేయనున్నారు. క్యాట్ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. డీవోపిటీ ఫైనల్ కాదు, కోర్టుకు వెళ్లే హక్కు ఐఏఎస్‌లకు ఉంది అని ఐఏఎస్‌ల తరపు న్యాయవాది మీడియాకు చెప్పుకొచ్చారు. కాగా, ఉమ్మడి రాష్ట్రంలోని ఐఏఎస్,ఐపిఎస్‌లను 2014లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య విభజిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్,వాణీ ప్రసాద్,రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ,ఆమ్రపాలి,ప్రశాంతి ఐపిఎస్ అధికారులు అంజనీకుమార్,సంతోశ్ మెహ్రా,అభిలాష బిస్త్,అభిషేక్ మహంతిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఐఏఎస్ కేడర్‌కు చెందిన అధికారులు అనంతరాము,సృజన గుమ్మిళ్ల,ఎస్ఎస్ రావత్, ఎల్.శివశంకర్,సి.హరికిరణ్ ఐపిఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను తెలంగాణకు కేటాయించారు. విభజన తీరుపై అభ్యంతరాలు తెలుపుతూ 2014లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ తర్వాత రంగనాథ్,సంతోష్ మెహ్రా తమ పిటీషన్లను వెనక్కి తీసుకున్నారు. మిగతా పిటీషన్లపై దర్యాప్తు జరిపిన క్యాట్ 2016లో అధికారులకు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. క్యాట్ తీర్పులను సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీవోపిటీ 2017లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఏపికి కేటాయించబడిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు ఈనెల 16లోగా ఏపీకి వెళ్లి రిపోర్ట్ చేయాలని డీవోపిటీ తాజాగా ఆదేశించిది. దీంతో పలువురు ఐఏఎస్ అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. అయితే డీవోపిటి ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.



పంజాబ్ గ్రామపంచాయతి ఎన్నికలలో మంగళవారం అమృత్‌సర్‌లో ఓటువేసిన అనంతరం సిరా చుక్కను చూపుతున్న మహిళా ఓటర్లు

# అమెరికా నుంచి అత్యాధునిక డ్రోన్లు

>> సుమారు 40 గంటలకుపైగా గాల్లో ఉండగలవు. ఇవి నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులను, 450 కిలోల బాంబులను మోసుకెళ్లగలవు. ఇప్పటికే భారత్‌లో వీటిల్లో మరోరకమైన సీగార్డియన్ డ్రోన్లను వినియోగిస్తోంది. వీటిని కూడా జనరల్ అటామిక్స్ నుంచి లీజ్‌పై భారత్ తీసుకొంది. ఈ యేడాది జనవరిలో కాంట్రాక్టు ముగియగా మన నౌకాదళం మరో నాలుగేళ్లపాటు దీనిని పొడిగించింది.

### మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల పరిశీలకులుగా

# రాష్ట్రానికి చెందిన ముగ్గురు నేతలు

### డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులను నియమించింది. ఈ మేరకు మంగళవారం ఏఐసిసి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణాకు చెందిన ముగ్గురు నేతలు ఉన్నారు.

మహారాష్ట్రంలో ఐదు డివిజన్‌లలో 11 మందిని నియమించగా వీరిలో రాష్ట్రం నుంచి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క ఉన్నారు. మరట్వాడాకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నార్త్ మహారాష్ట్రకు సీతక్కను నియమించారు. ఇక ఝార్ఖండ్‌కు తెలంగాణ నుంచి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు సీనియర్ నేతలు తారిక్, అధిర్ రంజన్ చౌదరీలు ఉన్నారు.

# ఎపిలో నేటి నుంచి కొత్త మద్యం పాలసీ

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నూతన మదనయం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది . గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకువచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగినట్లు అధికార వర్గాలుయ తెలిపాయి.. జూన్ నుంచి ప్రతినెలా 9 %పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంబించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ ప్రక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. వీటిని లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించారు.ఆ విధంగా 3,396వరకు మద్యం షాపులను దరఖాస్తుదారులక కేటాయించారు.రాష్ట్రంలో అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, అత్యధికంగా తిరుపతి జిల్లాల్లో 227 దుకాణాన్ని నోటిపై చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్యయ్యేసరికి మొత్తం 3396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89882 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ.1797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది.

## వారం - వర్జ్యం

తేది : 16-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా.8.41
ఉత్తరభాద్ర రా.7.17
వర్జ్యం : ఉ.6.36-8.00, 2) తె.5.48-7.12
దు.ఉ.11.37-12.24
శుభసమయం : ఉ.5.00-5.30,సా.3.00-4.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు చికాకు కలిగిస్తాయి.

**వృషభం :** పట్టుదల పెరుగుతుంది. బంధువులకు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఎదుటివారి విషయాలలో జోక్యం తగదు.ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకు పెడతాయి.

**సింహం:** పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు. ఇంటాబయటా కొంతవరకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.కీలక నిర్ణయాలలో భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుపాల్గొంటారు.

**వృశ్చికం:** శ్రమకు తగిన ఫలితం దక్కదు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:** సోదరుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సాంకేతిక, రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిఆర్‌ఎస్, బిజెపి ఒకేదారి

>> డిసిసి అధ్యక్షులు ఎంపి ఎమ్మెల్యే అభ్యర్థులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆదిలాబాద్ జిల్లా సమావేశం ప్రారంభం అయింది. అందులో జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క కూడా పాల్గొన్నది.

ఎమ్మెల్యేలు ప్రేమసాగర్,ఎడ్మ బొజ్జు, వినోద్, మాజీ మంత్రులు వేణుగోపాలచారీ, ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు విఠల్,శ్యాంనాయక్, కంది శ్రీనివాసరెడ్డి, ఆత్రం సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# రెండు, మూడు రోజుల్లో కొత్త విసిలు

>> తెలుస్తోంది. గవర్నర్ ఆమోదం తెలిపితే 8 యూనివర్సిటీలకి వీసీలను నియమించే అవకాశం ఉన్నటుటన తెలుస్తోంది. 8 యూనివర్సిటీలే కాకుండా అగ్రికల్చర్ యూనివర్సిటీ, హార్టీకల్చర్ యూనివర్సిటీకి కూడా వీసీలను నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీల నియామకం కోసం విద్యా శాఖ తరఫున అర్హులైన ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించగా.. సుమారు 1038 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో నుంచి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకి అనుగుణంగా అర్హత ఉన్న వారి జాబితాను సెర్చ్ కమిటీలకి విద్యాశాఖ అందజేసింది. వారిలో ఒక్కో యూనివర్సిటీకి ముగ్గురు ప్రొఫెసర్లను ప్రతిపాదిస్తూ సెర్చ్ కమిటీలు ప్రభుత్వానికి నివేదికలను సమర్పించింది. వాటిని గవర్నర్ ఆమోదానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. ఈ ఏడాది మే 21 నుంచి 10 యూనివర్సిటీలకి రెగ్యులర్ వీసీల పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి ఐఎఎస్ అధికారులను యూనివర్సిటీలకి ఇన్‌ఛార్జ్ వీసీలుగా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 10 యూనివర్సిటీలకి ఐఎఎస్ అధికారులు ఇన్‌ఛార్జ్ వీసీలుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. జూన్‌లో 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వర్సిటీల్లో పరిపాలన రెగ్యులర్‌గా సాగాలని.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చూడాలనే వీసీల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 15/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 675393
2nd Prize Rs.7000/- 75717
3rd Prize Rs.3500/-
14822 24346 34666 43632 52524
55350 59218 64793 90563 99830
4th Prize Rs.200/-
0372 0407 0752 1355 1892
2551 2698 5238 7182 8756
5th Prize Rs.100/-
1681 2371 3170 4539 4893
5149 5188 5785 7243 8557
6th Prize Rs.50/-
0151 1612 3658 5325 6434 7670
0199 1667 3679 5369 6451 7996
0267 1697 3876 5526 6452 8184
0269 1699 3900 5530 6464 8287
0421 1830 3993 5585 6498 8404
0478 1936 4018 5607 6618 8744
0528 1953 4020 5645 6660 9040
0533 2034 4057 5677 6727 9054
0863 2130 4189 5685 6732 9122
0934 2251 4278 5691 6766 9388
1052 2341 4338 5761 6770 9439
1086 2398 4449 5946 6939 9620
1099 2449 4677 5982 7021 9741
1130 2866 4682 6003 7027 9883
1298 2962 4950 6044 7244 9981
1547 3004 5027 6165 7383
1589 3331 5196 6218 7439

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 080841
2nd Prize Rs.7000/- 97127
3rd Prize Rs.3500/-
06573 19922 49085 55835 60877
64087 70480 77890 80780 94424
4th Prize Rs.200/-
0866 1819 2950 4805 5321
6111 6534 8364 8592 8604
5th Prize Rs.100/-
0493 0545 3735 3951 4756
7647 8007 8640 9348 9679
6th Prize Rs.50/-
0108 1681 2671 3954 6401 8441
0207 1746 2833 3960 6426 8522
0265 1773 2930 4160 6473 8567
0548 1828 2959 4329 6949 8568
0705 1878 3023 4565 6971 8602
0724 1980 3111 4571 7004 8649
0750 2053 3136 4622 7089 8682
0785 2161 3152 4870 7381 8781
0807 2223 3171 5016 7387 8949
1026 2323 3232 5220 7442 9358
1135 2352 3475 5287 7472 9397
1139 2359 3494 5625 7479 9659
1343 2453 3584 5762 7685 9868
1363 2468 3712 5961 8005 9883
1402 2550 3816 6043 8068 9905
1627 2606 3868 6125 8148
1678 2631 3949 6228 8418

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 723419
2nd Prize Rs.7000/- 39227
3rd Prize Rs.3500/-
04267 19484 29814 35093 52954
74858 75810 79727 82240 93959
4th Prize Rs.200/-
2734 2945 3131 3884 4464
6417 6856 8592 8745 9851
5th Prize Rs.100/-
1506 1554 2372 3747 5250
5876 6185 6801 6839 9587
6th Prize Rs.50/-
0002 2053 3632 5371 6742 8638
0077 2073 3652 5400 6862 8917
0475 2371 3820 5479 6996 9027
0616 2384 3870 5507 7083 9217
0697 2416 3905 5611 7142 9236
0770 2440 3916 5616 7152 9297
0786 2456 3956 5733 7204 9304
1092 2461 3987 5848 7300 9313
1140 2628 4080 5868 7347 9367
1145 3124 4086 5991 7483 9661
1162 3186 4438 6056 7494 9665
1164 3211 4515 6146 7547 9676
1333 3315 4760 6226 7571 9688
1459 3404 4820 6418 7669 9775
1603 3481 4908 6577 7851 9817
1670 3498 5018 6583 8089
1671 3500 5192 6642 8461

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 516182
2nd Prize Rs.7000/- 63024
3rd Prize Rs.3500/-
00946 12169 15166 19664 23701
60188 63595 72555 73864 91461
4th Prize Rs.200/-
0730 1850 1985 2032 2704
4011 4078 8386 8500 8734
5th Prize Rs.100/-
0905 1210 2182 3222 3854
6875 6892 7101 8482 8736
6th Prize Rs.50/-
0082 1990 3994 5572 7344 8402
0120 2082 4103 5654 7375 8437
0122 2401 4108 5855 7513 8537
0249 2653 4241 5861 7529 8588
0444 2718 4291 6058 7546 8700
0525 2839 4293 6084 7549 8772
0555 2900 4366 6148 7551 8796
0716 3103 4494 6301 7588 8941
1106 3167 4597 6496 7877 8955
1172 3512 4732 6542 7912 8962
1337 3542 4737 6579 7934 8997
1390 3564 4741 7004 7938 9119
1517 3612 4805 7108 8044 9133
1608 3619 4892 7140 8109 9298
1694 3650 4976 7194 8226 9347
1851 3926 5014 7217 8283
1973 3947 5486 7271 8306

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 971475
2nd Prize Rs.7000/- 27736
3rd Prize Rs.3500/-
03040 21709 24076 37531 37561
41554 71722 82863 87542 99337
4th Prize Rs.200/-
0820 2308 3034 3283 4403
4466 5528 6245 7652 8059
5th Prize Rs.100/-
0563 0775 3451 6457 6780
6834 7138 8060 8334 9994
6th Prize Rs.50/-
0055 1521 2504 4150 6374 8119
0187 1583 2679 4190 6507 8137
0222 1700 2703 4454 6526 8196
0427 1814 2743 4543 6557 8257
0485 1880 2845 4583 6743 8311
0505 1914 2904 4864 6900 8637
0539 1924 3157 5083 7033 8647
0565 1979 3224 5087 7223 8855
0575 1990 3306 5147 7236 9332
0669 2021 3323 5217 7403 9357
0739 2231 3616 5607 7414 9466
0985 2242 3620 5744 7438 9684
0998 2411 3838 5848 7555 9705
1191 2414 3929 6185 7599 9733
1254 2453 3985 6202 7657 9734
1267 2475 4023 6259 7960
1387 2478 4035 6339 8011

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 364289
2nd Prize Rs.7000/- 29699
3rd Prize Rs.3500/-
15135 23270 23616 35888 46973
71886 82607 88868 97116 98209
4th Prize Rs.200/-
0991 1469 1750 2983 5014
5532 7877 7973 8000 8760
5th Prize Rs.100/-
1022 1541 2852 2974 5481
5687 5739 5878 7438 7527
6th Prize Rs.50/-
0033 1997 3141 5160 6972 8445
0073 2057 3156 5286 7011 8485
0306 2073 3227 5454 7032 8541
0356 2167 3458 5675 7063 8626
0365 2238 3562 5698 7075 8738
0367 2429 3809 6008 7081 9047
0662 2561 3958 6132 7126 9138
0850 2563 4074 6223 7204 9435
1033 2588 4112 6233 7251 9513
1352 2736 4347 6502 7670 9514
1554 2768 4495 6573 7725 9574
1845 2853 4654 6590 7943 9739
1902 2875 4696 6593 8007 9934
1941 2889 4767 6644 8071 9952
1947 2937 4776 6676 8125 9979
1952 2954 4796 6849 8337
1972 3121 4888 6939 8393

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 347729
2nd Prize Rs.7000/- 79294
3rd Prize Rs.3500/-
00622 06865 20629 38489 46224
48695 50184 75108 81174 90012
4th Prize Rs.200/-
0884 2587 2769 4854 5186
5241 6319 6543 7001 8490
5th Prize Rs.100/-
0341 1039 2814 2978 3235
3767 3883 4697 6008 8269
6th Prize Rs.50/-
0018 1794 3113 4800 6378 8547
0090 1877 3147 4826 6555 8554
0092 1956 3308 5123 6581 8791
0131 1972 3502 5393 6628 9071
0206 2058 3503 5496 6823 9087
0234 2211 3537 5517 6981 9164
0325 2344 3636 5616 7131 9185
0362 2406 3680 5683 7267 9279
0534 2479 3772 5791 7285 9332
0646 2489 3807 5890 7626 9403
0690 2503 3836 5931 7662 9488
0702 2514 4230 5933 7721 9597
1046 2706 4270 5944 7802 9838
1170 2721 4358 5952 7966 9948
1232 2780 4362 6187 7974 9954
1271 3038 4447 6239 8356
1408 3067 4791 6326 8458

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 678876
2nd Prize Rs.7000/- 93734
3rd Prize Rs.3500/-
21046 25000 36184 37755 38603
41943 50296 58207 70247 75160
4th Prize Rs.200/-
0049 0293 2785 5204 5807
5976 8372 8689 9320 9365
5th Prize Rs.100/-
0221 0755 1603 1836 1978
3414 4351 5042 6879 8545
6th Prize Rs.50/-
0090 1908 3170 4641 6214 8141
0255 2056 3285 4648 6229 8234
0256 2068 3319 4701 6386 8240
0298 2072 3348 4768 6422 8294
0326 2237 3552 4939 6523 8413
0398 2270 3597 4988 6524 8690
0435 2319 3675 5114 6625 8762
0690 2339 3746 5223 7038 8786
0726 2504 3794 5230 7192 8800
0833 2506 3798 5280 7353 8827
0859 2550 3947 5327 7368 9115
1014 2674 4063 5431 7559 9398
1114 2707 4152 5544 7820 9712
1298 2928 4155 5623 7933 9890
1824 3000 4497 5715 7941 9895
1846 3013 4513 6140 8036
1857 3096 4608 6170 8047

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 955855
2nd Prize Rs.7000/- 59304
3rd Prize Rs.3500/-
08112 26507 27033 33210 35921
36599 40470 76973 92002 93565
4th Prize Rs.200/-
3487 4712 5546 5760 8581
8674 8843 8928 9109 9688
5th Prize Rs.100/-
0043 0196 0700 4859 5258
6179 6591 7551 9112 9750
6th Prize Rs.50/-
0046 2376 3675 5565 7322 8911
0490 2558 3763 5630 7560 8916
0584 2682 3953 5637 7689 8968
0648 2794 4170 5653 7822 9046
0662 2854 4535 5715 8240 9139
0699 2863 4566 5734 8395 9408
0728 2992 4571 5778 8401 9411
0733 3139 4615 5995 8462 9448
0848 3305 4656 6323 8496 9467
1257 3329 4708 6444 8543 9535
1365 3337 4801 6513 8617 9563
1853 3381 4843 6527 8655 9738
1894 3439 5051 6562 8723 9919
2086 3470 5072 6653 8754 9929
2201 3496 5145 6945 8757 9965
2219 3595 5295 7048 8794
2241 3621 5393 7305 8833

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 838316
2nd Prize Rs.7000/- 53052
3rd Prize Rs.3500/-
12724 15244 18908 21191 32295
47108 64530 70045 77806 87024
4th Prize Rs.200/-
0092 3863 4025 4162 4499
4936 5497 6772 8338 9595
5th Prize Rs.100/-
1173 1533 1857 2003 2530
5072 6868 7784 8190 9027
6th Prize Rs.50/-
0189 1938 3213 4549 6158 8013
0374 2136 3395 4558 6266 8218
0406 2155 3447 4610 6426 8256
0706 2249 3460 4693 6656 8329
0867 2323 3710 4697 6771 8440
0869 2330 3884 4858 6906 8837
0930 2354 3924 5084 6991 8859
0945 2410 4026 5155 7196 9011
1156 2423 4044 5291 7209 9120
1220 2475 4075 5337 7326 9161
1431 2639 4086 5573 7432 9237
1471 2819 4103 5744 7542 9437
1559 2995 4264 5816 7709 9455
1728 3033 4298 5889 7782 9504
1735 3067 4425 5893 7788 9681
1807 3120 4454 6033 7858
1876 3148 4505 6089 7988

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 436374
2nd Prize Rs.7000/- 47601
3rd Prize Rs.3500/-
14830 25582 25842 36743 47117
58335 69567 71543 82306 93233
4th Prize Rs.200/-
0720 0897 2455 2871 3121
6326 7227 7394 7472 9539
5th Prize Rs.100/-
0079 0503 1116 2388 5257
6094 6337 6384 8321 9908
6th Prize Rs.50/-
0016 1193 2505 4206 6405 8051
0123 1287 2753 4207 6431 8097
0186 1293 2819 4365 6485 8186
0198 1494 3069 4502 6491 8415
0295 1511 3117 4571 6516 8583
0419 1590 3212 4707 6732 9248
0474 1720 3365 4786 6758 9319
0606 1735 3575 4849 6823 9425
0674 1811 3580 5216 6885 9501
0697 1884 3616 5337 7193 9520
0787 1924 3659 5525 7278 9541
0887 1967 3746 5563 7427 9589
0891 1983 3915 5639 7460 9748
0898 2231 3928 5932 7635 9757
0924 2321 3995 5974 7706 9804
1020 2409 4154 6012 7835
1092 2419 4185 6329 7998

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 946155
2nd Prize Rs.7000/- 81758
3rd Prize Rs.3500/-
13407 24684 35235 35391 46584
46984 57932 68680 79273 81144
4th Prize Rs.200/-
1336 1691 2225 2484 2825
3032 3555 3867 7329 9941
5th Prize Rs.100/-
0296 0634 0782 1920 2079
2654 3068 4444 5524 6545
6th Prize Rs.50/-
0170 2141 3345 4775 7231 8773
0181 2153 3353 5307 7249 8816
0274 2389 3542 5394 7481 8835
0440 2417 3659 5515 7529 8898
0478 2577 3735 5546 7598 8911
0522 2628 3789 5640 7606 9053
0674 2720 3797 6070 7719 9104
0709 2734 3799 6129 7753 9147
0815 2844 3880 6177 7851 9401
0984 2887 3894 6232 7854 9434
1101 3139 3898 6301 7976 9493
1312 3151 4069 6503 8002 9534
1373 3165 4083 6577 8014 9612
1620 3167 4202 6899 8504 9701
1847 3181 4336 6934 8677 9850
2015 3225 4449 6953 8745
2068 3235 4602 7158 8763



పోలీసులను టార్గెట్ చేస్తూ నక్సలైట్లు అమర్చిన బీరు బాంబులు

# భద్రతా దళాలను టార్గెట్ చేసిన నక్సల్స్

## పూసుగుప్ప అటవీ ప్రాంతంలో దాడికి వ్యూహం

## మూడు బీరు బాంబులను నిర్వీర్యం చేసిన పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎదురుదెబ్బలు తింటున్న మావోయిస్టులు దీనికి ప్రతీకారంగా తెలంగాణలో భద్రతా దళాలను లక్ష్యం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు పొరుగున వున్న తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసు గుప్ప అటవీ ప్రాం తంలో పోలీసుపై దాడి చేసేందుకు నక్స లైట్లు మూడు బీరు బాంబులను వుంచగా పోలీసులు వాటిని సకాలంలో నిర్వీర్యం చేయ డంతో పెద్ద ప్రమాదం తప్పింది. బీరు మాటిళ్లలో చిన్నపాటి ఐఈడీ బాం బులను అమర్చి వాటిని పోలీసులు కూంబింగ్‌కు వచ్చే సమయంలో పేల్చాలని నక్సలైట్ల వ్యూహం కాగా ఛత్తీస్ఘఢ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళుతున్న గ్రే హౌండ్స్ పోలీసులు, స్థానిక పోలీసులు కల్వర్టులు, అనుమానిత ప్రాంతాలు, గతంలో మావోయిస్టులకు ప ట్టువున్న ప్రాంతాలలో ముందస్తు తనిఖీలు చేయసాగారు. ఇందులో భాగంగా పూసుగుప్ప అడవుల్లో గాలింపు జరుపుతున్న పోలీసులకు 81 సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ పరిధిలో కొన్నిచోట్ల అనుమానిత వస్తువులు, కరెంటు వైర్లు, బీరు బాటిళ్లు కనిపించాయి. దీంతో ఈ ప్రాంతంలో గాలింపులో వున్న పోలీసులు వేరు వేరుగా విడిపోయి గాలింపు చేబట్టగా మూడు బీరు బాటిళ్లలో ఐఈడీ బాంబులు కనిపించాయి. వీటిని పోలీసు బలగాల వెంట ఉన్న పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే సిబ్బంది వెంటనే పేలకుండా చేశారు.

# గురుకులాలకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొన్నం

## కెసిఆర్ వల్లనే గురుకులాలకు తాళాలువేసే పరిస్థితి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల గేట్లకి తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్ట ర్లను బీసీ సంక్షేం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రాష్ట్రంలో అద్దె బకాయిలు చెల్లించలేదని పేర్కొంటూ వివిధ గురుకులాల పాఠశాలలు, కాలేజీలకి యజమానులు తాళాలు వేయడంపై మంత్రి సీరియస్‌గా స్పందించారు. దసరా సెలవుల అనంతరం గురుకుల పాఠశాలలు, కాలేజీలు తిరిగి ప్రారంభం అవుతున్నాయని.. గురుకులాల్లో 70 శాతానికిపైగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలు.. ఈ 10 నెలల్లోవి కావని.. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న బకాయిలను అడగలేక ఇప్పుడు ఇటువంటి నిర్ణయం తీసుకోవడంపై మంత్రి సీరియస్ అయ్యారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకులు వివరాలను తెప్పించుకొని వాటిని విడుదల చేసి భవనాల సమస్యలను పరిష్కరించాలని సమావేశాలను కూడా నిర్వహించినట్టు మంత్రి పొన్నం గుర్తు చేశారు. ఒకటి, రెండు రోజులోలన నిధులను విడుదల చేసే సమయంలో వారు ఎవరి మాటలనో పట్టుకొని కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరుతున్నట్టు తెలిపారు. బకాయిలు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తాను గురుకుల మంత్రిగా యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని.. గురుకులాల్లో పెట్టిన బ్యానర్లను వెంటనే తొలగించాలని, విద్యార్థులకు సక్రమంగా తరగతులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని.. లేదంటే ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయన్నారు. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత తమదేనని..తాను, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్ని కురుకులాలపై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పాత బకాయిలతో సహా మెస్ ఛార్జీలు మూడు రోజుల క్రితమే చెల్లించామని.. గురుకులాలకి తాళం వేస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. గురుకుల భవనాల యజమానులు ఎక్కడైనా ఇబ్బంది పెడితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రిన్సిపల్స్, ఆర్సీవోలను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ గురుకులాలకు తాళాలు పడ్డాయి. అద్దె చెల్లించ లేదని గురుకులాలకు భవనాల యజమానులు తాళలు వేశారు. తొమ్మిది నెలలుగా సంక్షేమ శాఖల అధికారులు అద్దె చెల్లించనందుకు గాను నిరసనగా విధులకు అంతరాయం కలిగించారు. దసరా సెలవుల తర్వాత స్కూళ్లకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట పడిగాపులు కాస్తున్నారు.

**కెసిఆర్ వల్లనే గురుకులాలకు తాళాలు వేసే పరిస్థితి: మంత్రి సీతక్క**

గురుకులాలకు తాళాలు వేసే పరిస్థితి కెసిఆర్ వల్లనే వచ్చిందని మంత్రి సీతక్క ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశం ముగిసిన వెంటనే ఆమె మీడియాతో మాట్లాడుతూ బిల్లులు పెండింగ్‌లో ఉన్నవి కెసిఆర్‌హయాంలోనివే అని ఆమె అన్నారు. గురుకులాలు మూత పడుతుంటే కెటిఆర్ ఆనంద పడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మీరు లక్షలాది రూపాయలు పెండింగ్‌లో పెట్టకపోతే గురుకులాలు మూతపడకపోయేవని ఆమె అన్నారు.

# మీరే అనుమతి ఇచ్చి, వ్యతిరేకిస్తారా?

## దేశభద్రత వ్యవస్థ ఏర్పాటును వ్యతిరేకించడమంటే దేశ ప్రయోజనాలను వ్యతిరేకించినట్లే

## కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దామగుండం అడ వుల్లో రాడార్ స్టేషన్‌కు భూమిపూజ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ రాడార్ స్టేషన్ అంశం ఇప్పటిది కాదని, గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. ఎన్నో అడ్డంకులు దాటుకుని భూమిపూజ చేసుకోవడం సంతో షంగా ఉందని, అయితే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పదేపదే చొరవ తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాడార్ వ్యవస్థకు ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. వికారాబాద్ మండలం పూడూరు పరిధిలోని దామగూడెం రిజర్వు ఫారెస్టు 1174 హెక్టార్ల భూమిని ఏర్పాటుకు అనుమతి ఇస్తూ 2017 డిసెంబరు 19న జిఒ నంబరు. 44న ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమో దించి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు వ్యతిరేకిస్తున్నారు. అంతే వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. ఆ రోజు కెసిఆర్ ప్రభుత్వం ఆమోదించి ఈరోజు ఆయన కొడుకు ఆధ్వర్యంలో పార్టీ నేతలు వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరోజు సోయి లేకుండా అనుమతులు ఇచ్చారా అంటూ మండి పడ్డారు.

రాడార్ వ్యవస్థ ఏర్పాటుకు అనుమతిస్తూ భూముల బదలాయిం పునకు ఎందుకు అంగీకారం తెలిపారో కెసిఆర్‌ను నిలదీస్తే బాగుండేది అన్నారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రాజకీయ పార్టీలు రాజీ లేకుండా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయినప్పటికీ బిఆర్ఎస్ నేతలు వ్యతిరేకించడమంటే దేశభద్రతను వ్యతిరేకిస్తున్నట్లే అన్నారు. దేశ రక్షణ వ్యవ స్థలను అమానించినట్లే అన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పినా వారిలో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# గందరగోళం మధ్య ముగిసిన డిఎస్సీ-2024 కౌన్సెలింగ్

## కలెక్టర్ల చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు

## నేడు స్కూళ్లలో చేరనున్న కొత్త ఉపాధ్యాయులు

## కొన్ని జిల్లాల్లో నేడు కొనసాగనున్న కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో కొత్తగా డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యాయులకు గందరగోళం మధ్య మంగళవారం జిల్లాల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. కొన్ని పెద్ద జిల్లాల్లో కౌన్సెలింగ్ నేడు(బుధవారం) కూడా కొనసాగనుండగా.. చిన్న జిల్లాల్లో కౌన్సెలింగ్ పూర్తయింది. కౌన్సెలింగ్ పూర్తయిన జిల్లాల్లో కలెక్టర్ల చేతుల మీదుగా అపాయింట్ మెంట్ ఆర్డర్లను కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు తీసుకున్నారు. డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి స్కూల్స్ కేటాయింపు చేస్తారని పాఠశాల విద్య శాఖ అధికారులు సోమవారం ప్రకటించారు. అయితే కొన్ని జిల్లాల్లో.. ఉపాధ్యాయుల వెకెన్సీ లిస్టు ప్రకటించడం ఆలస్యం అయింది. దీంతో ఆయా జిల్లాల్లో కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు అధికారులు ముందుగా ప్రకటించారు. అయితే మధ్యాహ్నం వరకు జిల్లాలోని వెకెన్సీ లిస్టు అందడంతో అక్కడ కూడా కౌన్సెలింగ్ ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం మొదట స్కూల్ అసిస్టెంట్ కౌన్సెలింగ్ నిర్వహించగా.. ఆ తరువాత సెకండరీగ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ)తోపాటు పండిట్, పీఈటీల కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. అయితే ఎక్కువ పోస్టులు ఉన్న పెద్ద జిల్లాల్లో మంగళవారం కౌన్సెలింగ్ పూర్తికాకపోవడంతో.. బుధవారం కూడా కౌన్సెలింగ్‌ను కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం కౌన్సెలింగ్ పూర్తయి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు పొందిన వారు బుధవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం(ఎంఈవో)లో రిపోర్టింగ్ చేసిన అనంతరం వారికి కేటాయించిన స్కూల్‌లో చేరాల్సి ఉంటుంది. గత జూన్‌లో బదలీలు జరిగిన ఉపాధ్యాయులు పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో రిలీవ్ కాకుండా ఉండిపోయిన ఉపాధ్యాయులందరూ కూడా మంగళవారం సాయంత్రం వరకు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రిలీవ్ అయినట్టు తెలుస్తోంది. డీఎస్సీ-2024లో 11,062 పోస్టులకి పరీక్షలు జరగగా.. వాటిలో 10,006 మందిని ఎంపిక చేశారు. వారందరూ బుధ, గురువారాల్లో పాఠశాలల్లో చేరనున్నారు. బదలీ జరిగి పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్న వారు సుమారు 7వేల మంది వరకు ఉండగా.. వారందరూ బుధవారం సాయంత్రం వరకు రిలీవ్ కానున్నారు. డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకి కొన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్‌లలో కౌన్సెలింగ్ నిర్వహించగా.. మరికొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) ఆఫీసుల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించారు.

# నకిరేకల్ - సాగర్ బైపాస్‌కు కేంద్రం రూ.516 కోట్లు మంజూరు

## నకిరేకల్-కనిగిరి జాతీయ రహదారి సురక్షిత ప్రయాణానికి విస్తరణ

## నల్లగొండలో 14 కి.మీ నిడివితో 4 వరుసల బైపాస్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నకిరేకల్- నాగార్జునసాగర్ మార్గంలో ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్డు విస్తరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.516 కోట్ల నిధులు మంజూరుకు సమ్మతి తెలిపింది. తెలంగాణ నకిరేకల్ కూడలి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కనిగిరి మీదుగా సాగే ఈ రహదారిపై నల్లగొండ సెక్షన్‌లో రద్దీకారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. తాజాగా 14కి.మి నిడివితో నాలుగు వరుసలతో మంజూరు చేసిన బైపాస్ వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గతుంది..దీనివల్ల నకిరేకల్ సాగర్ మధ్యరాక పోకలకు సులభతరం అవుంది. కేంద్రమంత్రి గడ్కరీ తన ట్వీట్‌లో సురక్షిత ప్రయాణానికి ఇది దోహదం చేసుందని ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు. అయితే నల్లగొండ నగరవాసులు ఈ రోడ్డు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.516కోట్లతో కొత్త మార్గాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా మంజూరు చేశారు.. దీనికి సంబంధించిన రూట్ మ్యామ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 565జాతీయరహదారిపై అత్యంత ప్రధానమైనదని అని అన్నారు.

# మూసీని మూసి, సుందరీకరణకు లక్షల కోట్లా?

## దామగుండంలో రాడార్ వస్తే యమగండమే

## హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డికి అది ఓ మరణ శాసనం

## ప్రాజెక్టును వ్యతిరేకించిన బిఆర్ఎస్ నేతలు

**మొయినాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నిత్యం స్వచ్ఛమైన గాలి, నీరు ఇచ్చి, లక్షలమంది జీవితాలకు, ఎన్నో లక్షల జీవరాసులను, ప్రకృతిని పెంచి పోషించే అడవి ఇక ఉండదంటే.. వచ్చే నేవీ రాడార్ చుట్టూ 97 కిలోమీటర్ల వరకు నివసించే ప్రజల పరిస్థితి ఏమిటని, ప్రకృతి పరిస్థితి ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, ప్రస్తుత వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి పూడూర్ మండలంలోని దామగుండం వేలఎకరాల దేవుని భూమి, అడవి భూమిని ఎలాంటి నిపుణులతో చర్చలు జరపకుండా నేవీరాడార్ ఏర్పాటుచేశారని, మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం సరైనది కాదని, కేంద్ర ప్రభుత్వం దామగుండంలో ఏర్పాటుచేస్తున్న రాడార్‌పై పునరాలోచన చేయాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అనుమతించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇలాంటి ప్రకృతి విరుచుకపడే వినాశనమైన ప్రాజెక్టులకు అనుమతులిచ్చిందన్నారు, పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన ప్రభుత్వమే ప్రకృతికి మరణ శాపాలుగా మారుతున్నాయన్నారు. అభివృద్ధి పేరుతో అడవులను ముఖ్యంగా మూసీ, కాగ్ననదుల పురుడుపోసుకోనే స్థలంలో ఎలా ఏర్పాటు చేస్తారన్నారు, మూసీ జన్మస్థలాన్ని మూసివేసి, మూసీ సుం దరీకరణకు ముఖ్యమంత్రి లక్షా యాభై వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు? నేవిరాడార్‌ను స్థానిక ప్రజ లు పరిసర ప్రాంతాల ప్ర జలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే, వారిని ఎక్కడి కక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేసి, ఈ నేవీ రాడార్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో ప్రజ లకు అర్థమవు తుంద న్నారు. నేవి కారి డార్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రపోజల్ వచ్చి నప్పుడు తీవ్రంగా వెతిరేకించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని అన్నారు. దామగుండం అడవిలో 12 లక్షల చెట్లను నరికివేస్తే అక్కడ చుట్టు అడవిపై ఆధారపడి బతికే 60 గ్రామాల ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. రాడార్ స్టేషన్ గనుక ఏర్పాటుచేస్తే హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, జిల్లాలో ఉన్న భూమి, నీరు, మాత్రమే కాక ప్రజల, జీవరాసుల పరిస్థితి ఏమవుతుందో ప్రభుత్వానికి తెలియదా అంటూ ప్రశ్నించారు? స్థానిక ప్రజలతో చర్చలు జరపకుండా, మీ గ్రామలకు రోడ్లు వేస్తాం, ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దేశరక్షణ సంస్థల్లో సామన్యులకు ఉద్యోగాలు ఎలా వస్తాయో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. పాడి పశువులు, చుట్టూ 97 కిలోమీటర్ల మేరకు నివసించే ప్రతి జీవరాశిపై మరణశాసనం రాయడమే ఈ నేవి రాడార్ అని అన్నారు. ప్రభుత్వం తిరిగి పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జాచేస్తే ఉరుకోమని, హైడ్రాపేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్లాట్లుగా కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వారికి పునారవసం కల్పించ కుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ముఖ్యమంత్రి కూల్చివేతలు చేపట్టి, ప్రకృతి జోలికోస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం అంటూ పూడూర్ దామగుండంలో 12.9 లక్షల చెట్లను ఎలా నరికివేస్తున్నారన్నారు.



# ఇంటర్ అడ్మిషన్ల గడువు 20వతేదీ వరకు పొడిగింపు

## ప్రైవేటు కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు

## ప్రభుత్వ కాలేజీల్లో లక్ష మంది చేరిక

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ అడ్మిషన్లకి మరోసారి గడువును పొడిగించారు. ఈ నెల 20 వరకు ఇంటర్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం రెండో విడతలో భాగంగా ఏడో గడువు పొడిగించారు. ఇప్పటికే రెండో విడతలో గడువును ఆరుసార్లు పొడిగించగా.. ఇప్పుడు ఏడోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లక్ష మందికిపైగా విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం .. మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది. దాంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను మొదటిసారి జులై 31 వరకు కొనసాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఆగస్టు 20 వరకు పొడిగించారు. ఆ తరువాత గడువును ఆగస్టు 31 వరకు పెంచారు. మరోసారి ఈ గడువును ఈ నెల 7 వరకు పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత సెప్టెంబర్ 15 వరకు .. ఆ తరువాత సెప్టెంబర్ 30 వరకు పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 28న మరోసారి ఇంటర్ అడ్మిషన్లకి గడువును ఈ నెల 15 వరకు పొడిగిస్తూ ఇన్‌ఛార్జ్ ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఆ గడు వును కాస్త ఈ నెల 20 వరకు పొడిగిస్తున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వరకు రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని.. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కాలేజీల్లో చేరితే లేట్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటనలో స్పష్టం చేశారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికల కోసం రిటర్నింగ్ అధికారులను నియమించిన జెపి నడ్డా

## జాతీయ రిటర్నింగ్ అధికారిగా డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** బిజెపి సంస్థాగత ఎన్ని కల నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారులను పార్టీ జాతీయ అధ్య క్షుడు జెపి నడ్డా నియమించారు. జాతీయ రిటర్నింగ్ అధికారులు, కో రిటర్నింగ్ అధికారులను నియ మిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రిటర్నింగ్ అధికారిగా ఎంపి, డా. కె. లక్ష్మణ్, కో రిటర్నింగ్ అధికారులుగా ఎంపి నరేష్ బన్సాల్, డా. సబితా పాత్రా, జాతీయ వైస్ ప్రెసిడెంట్ రేఖా వర్మలను ఆదేశాలు జారీ చేశారు.

## మంత్రి కొండా సురేఖకు నవ చండీయాగ రక్ష బహూకరణ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయాస్తమాను సేవలో భాగంగా నిర్వహించిన నవ చండీయాగ రక్షను ఆలయ అర్చకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు బహూకరించారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మంత్రి సురేఖకు అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనం చేశారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం వల్ల ఈవో పురేందర్ కుమార్, ఇతర సిబ్బందిని మంత్రి సురేఖ అభినందించారు.

## మంత్రి కొండా సురేఖకు రాడార్ స్టేషన్ నమూనా అందించిన నేవీ అధికారి

మరోవైపు, వికారాబాద్ జిల్లా దామగుండంలో విఎల్ఎఫ్ రాడార్ కమ్యూనికేషన్ స్టేషన్ శంకుస్థాపన సందర్భంగా మంత్రి కొండా సురేఖకు నేవీ అధికారి రాడార్ స్టేషన్ నమూనా చిత్రాన్ని బహూకరించారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ నం. ELS-BZA-eTN- 15-2024-25 తేది: 10-10-2024** PUB/1031

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారుడు క్రింది పనికి 01.11.2024న 15.00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

**క్ర.సం.: 01, టెండర్ నం.:** B/E.221/TRS/RC/518 ఇ-టెండర్ నం. ELS-BZA-eTN-15-2024-25 తేది: 10.10.2024. **పని పేరు:** ELS/BZA యొక్క కొలతల & పరీక్షించే ఇన్‌స్ట్రుమెంట్స్ యొక్క సర్వీసింగ్/కేలిబ్రేషన్, రెండు (02) సంవత్సరాల కాలానికి. **పరిమాణం:** 686 నం.లు. **టెండర్ విలువ:** రూ.15,82,852.00. **బయానా:** రూ.31700/-. **టెండర్ డాక్యుమెంట్ ధర:** రూ.0. **పూర్తి చేయు కాలం:** 24 నెలలు (2 సంవత్సరాలు). **టెండర్ ముగింపు తేదీ & సమయం:** 01.11.2024 15.00 గం.

కాగోరు టెండర్‌దారులు టెండర్ ముగింపు తేదీకి ముందే **www.ireps.gov.in** వెబ్‌సైట్‌ను ఏ టెండర్‌కైనా మార్పులు/సవరణలు గుర్తించడానికి వీక్షించవలసినదిగా సూచిస్తున్నారు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ TRS/ELS/విజయవాడ

**టెండర్ ప్రకటన నం.: 03-Mech-RSP-KM-TPT-24-25 తేది: 10.10.2024** PUB/1032

భారత రాష్ట్రపతి తరపున దక్షిణ మధ్య రైల్వే, తిరుపతి, క్యారేజ్ రిపేర్‌షాప్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, IREPS ద్వారా క్రింది పనికి పేరొందిన కాంట్రాక్టర్ల నుండి బహిరంగ టెండర్ కోరుతున్నారు.

**క్ర.సం.: 01, టెండర్ నం.:** టెండర్ ప్రకటన నం. 03-Mech-RSP-KM-TPT-24-25 తేది: 10.10.2024. **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే కుంభమేళా స్పెషల్స్ కొరకు రైల్వే ICF కోచ్‌ల లోపల వాటికి మరియు బయట వాటి యొక్క ఫర్నిషింగ్/స్థాయి పెంపుదల. **అంచనా విలువ:** రూ.4,27,04,024.10 (రూపాయలు నాలుగు కోట్ల ఇరవై ఏడు లక్షల నాలుగు వేల మరియు ఇరవై నాలుగు మరియు పది పైసలు మాత్రమే). **బిడ్ సెక్యూరిటీ:** రూ.3,63,500/-. **టెండర్ ఫారం ధర:** 0. (దయచేసి క్రింద పేర్కొన్న గమనిక 1 సంప్రదించండి) **పూర్తి చేయు కాలం:** LOA యొక్క జారీ తేదీ నుండి 60 క్యాలెండర్ రోజులు.

**గమనిక:** GCC 2022 యొక్క 3 పార్ట్-I పేరా ప్రకారం-టెండర్‌దారులందరికీ టెండర్ ఫారాలు ఉచితంగా ఇవ్వబడతాయి. కనుక టెండర్ డాక్యుమెంట్‌లో టెండర్ డాక్యుమెంట్ ధర పేర్కొనబడలేదు.

**క్ర.సం.:** 01 **వివరణ:** టెండర్ బాక్స్ మూసివేత సమయం: 11.00 గం. తేది: 01.11.2024

A1310 చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
2nd Call
Tender Notice No. 6042/2000/F5/PH/CVO/CMOH, Dt.16.10.2024
**Number of Works: 6,** Value of Works: Zone-I - Rs.5,97,600, Zone-II- Rs.18,06,000/-, Zone-V - Rs.32,44,800/- Zone-VI - Rs.33,88,800/-, Zone-VII- Rs. 14,76,000/- Zone-VIII- Rs. 13,92,000/-.
**Tender Opening Date: 17.10.2024, Closing Date: 23.10.2024.**
**Note: Further details at http://www.apeprocurement.gov.in**
**O/o. the CMOH, Cell: 8886338111** - For Commissioner



**ELECTION COMMISSION OF INDIA**
**REVISION OF ELECTORAL ROLLS FOR MEDAK-NIZAMABAD-ADILABAD-KARIMNAGAR GRADUATES' CONSTITUENCY OF TELANGANA LEGISLATIVE COUNCIL**
**Notice under rule 31(4) of the Registration of Electors Rules, 1960**

In pursuance of rule 31(4) of the Registration of Electors Rules, 1960, each of the Electoral Registration Officer of Medak-Nizamabad-Adilabad-Karimnagar Graduates' Constituency vide his notice dated: 30th Septemebr, 2024, called upon every person entitled to be registered in the electoral roll of the relevant Graduates' Constituency mentioned above, to send to, or deliver at, his office on or before 06.11.2024 **(i.e. the last date of receipt of applications)** application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule of the said notice published in the edition dated 30th September, 2024 of (1) Eenadu and (2) Deccan Chronicle News Papers.

All the above mentioned persons may submit their applications in Form-18 on or before 06.11.2024 **(i.e. the last date of receipt of applications)**, if not already done.

The said details are also available in the official website of the Chief Electoral Officer, Telangana at https://ceotelangana.nic.in

Date : 16.10.2024

**Sd/- Electoral Registration Officer,**
Medak-Nizamabad-Adilabad-Karimnagar Graduates' Constituency & District Revenue Officer Karimnagar.




గచ్చిబౌలి ప్రధాన రహదారికి సమీపంలోని అఘాయిత్యం జరిగిన ప్రదేశం

# అర్ధరాత్రి యువతిపై ఆటోడ్రైవర్ అత్యాచారం

## హైదరాబాద్‌లో మరో దారుణం..

## గచ్చిబౌలి ప్రధాన రహదారిపై ఆటోలో అఘాయిత్యానికి ఒడిగట్టిన నిందితుడు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి

## గోప్యంగా ఉంచి విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 15, ప్రభాతవార్త:** నగరంలో మరో దారుణం చోటుచేసుకుంది. చెన్నై నుంచి నగరానికి వచ్చిన యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. గచ్చిబౌలి ఐటి కారిడార్‌లోని ప్రధాన రహదారి మీద ఆటోలో ప్రయాణిస్తున్న యువతిపై ఆటోలోనే ఆత్యాచారానికి పాల్పడిన నిందితుడు యువతిపై దాడిచేసి దారుణంగా గాయపరిచాడు. దాంతో యువతి అరుపులతో ఆ దారి గుండా వెళ్లే వాహనదారులు రావడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని యువతిని వైద పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. చెన్నై నగరానికి చెందిన బాధిత యువతి(32) నగరానికి వచ్చి నానక్‌రాంగూడలో నివాసం ఉంటూ అమీర్‌పేటలోని ఓ కార్యా లయంలో అర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నది. కాగా సొంత ఊరు చెన్నై వెళ్లిన యువతి సోమవారం మధ్యాహ్నం చెన్నై నుంచి బయలుదేరింది. అర్ధరాత్రి 1.30 గంటలకు లింగంపల్లిలో బస్సు దిగిన ఆ యువతి నానక్‌రాంగూడకు వెళ్లేం దుకు ఆటో కోసం ప్రయత్నించింది. అక్కడే ఉన్న ఓ ఆటోడ్రైవర్ ట్రిపుల్‌ఐటి జంక్షన్ వరకు తీసుకువెళ్లేందుకు అంగీకరించాడు. నానక్‌రాంగూడ వరకు ఆటోలు రావని, ట్రిపుల్‌ఐటి నుంచి నానక్‌రాంగూడకు ఆటోలు ఉంటాయని, తాను ట్రిపుల్‌ఐటి జంక్షన్ వద్ద దించుతానని చెప్పడంతో యువతి ఆటో ఎక్కింది. మార్గమధ్యలో మజీద్‌బండ చౌరస్తా దాటిన తరువాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు రహదారిలో ప్రయాణిస్తుండగా, అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆటోడ్రైవర్ ఒక్కసారిగా ఆటోను రహదారి పక్కకు మళ్లించాడు. రహదారికి ఆనుకొని ఉన్న జీహెచ్ ఎంసీ అద్దె ఫుడ్‌స్టాల్ వెనుక ఆటోను నిలిపిన డ్రైవర్ యువతిపై దాడి చేశాడు. బాధితురాలు కేకలు వేయకుండా నోట్లో బట్టలు కుక్కి ఆటోలో వెనుక సీటుమీద యువతిపై అత్యా చారం చేశాడు. ఆమెను ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపర్చడంతో కేకలు వేసింది. ఆ కేకలు విన్న జొమాటో డెలివరీ బాయ్, మరో ద్విచక్రవాహదారుడు అక్కడి వచ్చారు. వీరి రాకను గమనించిన ఆటోడ్రైవర్ యువతి పర్సులో ఉన్న 2400 రూపాయలను లాక్కొని యువతిని కిందకు నెట్టివేసి అక్కడి నుంచి పారిపోయాడు. యువతి పరిస్థితిని గమనించిన వాహనదారులు డయల్ 100కు ఫోన్ చేశారు.

పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని బాధిత యువతిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి ఫిర్యాదు తీసుకున్నారు. అనంతరం యువతిని వైద్యపరీక్షల నిమిత్తం కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**ఆటోడ్రైవర్ కోసం గాలింపు..**

కాగా యువతి పిర్యాదుతో రంగంలోకి దిగిన సైబరాబాద్ ఎస్ఒటీ, స్పెషల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఆటోడ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు. ఆటోకు ముందు, వెనుక నెంబర్ ప్లేట్ లేకపోవడంతో ఆటోను పసిగట్టడం పోలీసులకు సవాళుగా మారింది. సిసి కెమెరాలను పరిశీ లించిన పోలీసులకు లింగంపల్లిలో యువతి ఆటో ఎక్కిన ద ృశ్యాలు లభిం చాయని సమాచారం. సదరు వివరాల ఆధారంగా ఆటో డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. కాగా యువతిని వైద్య పరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించగా యువతి తల, మెడ భాగంలో గాయాలు కావ డంతో షాక్‌కు గురైన యువతి వివరాలు సరిగా వెల్లడించలేకపోతుందని తెలుస్తుంది. దీంతో గాంధీ ఆసుపత్రికి తరలించి యువతికి కౌన్సిలింగ్ ఇచ్చిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. ఈ కేసు వివరాలను గోప్యంగా ఉంచిన పోలీసులు వివరాలు వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు.

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

- ఆండర్సన్

# చిచ్చుపెడుతున్న 'నిజ్జర్' హత్య

భారత్, కెనడా మధ్య ఉన్న విభేదాలు చిలికి చిలికి గాలివానగా మారి మరింత తీవ్రమయ్యాయి. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కానీ కెనడా భారత్‌తో గిల్లికజ్జాలకు ఉపక్రమిస్తుందనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసులో అనుమానితుల జాబితాలో ఏకంగా భారత్ హై కమిషనర్‌ను ఇరికించే ప్రయత్నం కెనడా చేయడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఆదివారం నుంచి జరుగుతున్న సంఘటనలు ప్రధానంగా కెనడా వైఖరి రెండు దేశాల మధ్య దూరాన్ని మరింత పెంచుతున్నది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తుందంటూ తీవ్ర పదజాలంతో భారత్ ఆరోపించింది. ఉగ్రవాది హర్దీప్‌సింగ్ హత్యకేసులో భారత్ హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మతోపాటు పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా (పర్సన్స్ ఆఫ్ ఇంట్రెస్ట్) కెనడా పేర్కొంటూ మొన్న ఆదివారం భారత విదేశాంగ శాఖకు దౌత్యపరమైన సమాచారాన్ని పంపింది. కెనడా తీసుకున్న ఈ అసాధారణ చర్యతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో తీవ్రంగా స్పందించిన భారత్ మనదేశంలోని కెనడా రాయబారికి సమన్లు ఇవ్వడంతోపాటు కెనడా లక్ష్యంగా చేసుకున్న భారత్ దౌత్యవేత్తలను ఉపసహరించాలని నిర్ణయించింది. ఇప్పుడేకాదు 2020లో భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ట్రూడో కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా దర్యాప్తు ముసుగులో భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కెనడా ప్రయత్నం చేస్తున్నది. వాస్తవంగా గతంలోకి వెళ్లితే నిజ్జర్ కెనడా కేంద్రంగా భారత వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడని కెనడా ప్రభుత్వానికి భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఏమాత్రం పట్టించుకోలేదు. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే నగరంలో గురుద్వార్ సాహెబ్ పార్కింగ్ ప్రదేశంలో నిజ్జర్‌ను గుర్తుతెలియని ఆరుగురు వ్యక్తులు కాల్చిచంపారు. అప్పటి నుంచి ఈ కాల్పుల వెనుక భారత్ ప్రమేయం ఉందనే అనుమానం కెనడా వ్యక్తం చేస్తూనే ఉంది. ముఖ్యంగా భారత్ నిఘా ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. అయితే ఈ ఆరోపణలు ఆధారాలు లేనివని, నిందలు వేయడం తగదని భారత్ ఆ ప్రధానికి గట్టిగా హెచ్చరించింది. హత్యకు సంబంధించిన ఆధారాలు తమకు తెలియచేస్తే పరిశీలించి దర్యాప్తునకు సహకరించే విషయంపై నిర్ణయం తీసుకుంటామని భారత్ ఆనాడే స్పష్టంగా పేర్కొంది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో లబ్ధి పొందేందుకు కేసు దర్యాప్తు సమగ్రంగా జరగకముందే వాస్తవాలు లేకుండా భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మకు వ్యతిరేకంగా కెనడా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి. ఇప్పుడే కాదు 2018లో భారత్‌లో పర్యటించినప్పటి నుంచి కెనడా ప్రధాని ట్రూడో మనదేశంతో ఘర్షణాత్మక వైఖరి అవలంబిస్తున్నారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వ్యక్తులకు ట్రూడో మంత్రివర్గంలో చోటు దక్కడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నది. 2020 భారత ఎన్నికల్లో ట్రూడో ప్రభుత్వం ఒక రాజకీయపార్టీపై ఆధారపడింది. ఆ పార్టీ భారత్‌లో సిక్కు వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడమే పనిగా పెట్టుకుందని భారత విదేశాంగ శాఖ ఒకప్రకటనలో పేర్కొంది. మరోకపక్కనిజ్జర్‌ను పాకిస్థాన్ ఐఎస్‌ఐ ఏజెంట్లు చంపి ఆ నేరాన్ని భారత్‌పై మోపాలనే కుట్ర జరుగుతున్నదని అప్పట్లోనే అంతర్జాతీయ మీడియాలో కథనాలువెలిబుచ్చుతున్నాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురైయేడాది పూర్తయిన సందర్భంగా మొన్న జూన్‌లో అక్కడ పార్లమెంటు దిగువ సభలో కెనడా పార్లమెంటు సభ్యులు ఆయనకు నివాళులు అర్పించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. భారత్ ఉగ్రవాదిగా ప్రకటించి, ఇంటర్‌పోల్ వాంటెడ్ జాబితాలో ఉన్న వ్యక్తికి ఏకంగా పార్లమెంటులో నివాళులు అర్పించడం దారుణమంటూ భారతేకాదు అంతర్జాతీయంగా కూడా విమర్శలు పెల్లుబికాయి. నిజ్జర్ గత చరిత్ర పరిశీలించినా' నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్, గురునానక్ సిఖ్ గురుద్వార్ సాహెబ్' నాయకుడిగా నిజ్జర్ సిఖ్ వేర్పాటువాదిగా గుర్తింపు పొందారు. భారత్‌లోని జలంధర్ ప్రాంతంలో బార్సింగ్‌పూర్‌లో జన్మించిన నిజ్జర్ 1997లో నకిలీ పాస్‌పోర్టుతో కెనడా వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. అక్కడి నుంచే భారత్‌లో వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించారు. పంజాబ్‌లో హత్యలకు కుట్రపన్నాడన్న కేసులో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద భారత్ నిజ్జర్‌ను 2020లో ఉగ్రవాదిగా ప్రకటించి మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చించింది. ఇతని తలపై పదిలక్షల రివార్డు ప్రకటించింది. భారత్‌లోని నిజ్జర్ ఆస్తులను భారత జాతీయ దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకుంది. ఇంతటి కరుడుగట్టిన ఉగ్రవాదికి ఏకంగా కెనడా పార్లమెంటు సభ్యులు నివాళులు అర్పించడం నిజంగా అభ్యంతరకరమే. తమ ఈ చర్యను కెనడా సమర్థించుకోవడం పరోక్షంగా తీవ్రవాదానికి బలపరుస్తున్నట్లుగా చెప్పొచ్చు. అందుకు వారికున్న కారణాలు వారికి ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు నిజ్జర్ హత్యకేసులో అనుమానిత జాబితాలో భారత్ హైకమిషన్ సంజయ్ వర్మ పేరును కూడా కెనడా ప్రభుత్వం చేర్చడంతో భారత్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. కెనడా తాత్కాలిక హైకమిషనర్ స్టివార్డ్ వీలర్స్‌సహా ఆరుగురు దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించింది. అక్టోబరు 19వ తేదీ అర్ధరాత్రిలోపు భారత్‌ను వీడాలని ఆదేశాలను జారీ చేసింది. అలాగే కెనడాలో విధులు నిర్వర్తిస్తున్న భారత దౌత్యవేత్త, దౌత్య అధికారులను, సిబ్బందిని స్వదేశానికి రప్పిస్తామని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. మొత్తం మీద నిజ్జర్ హత్య భారత్ కెనడాల మధ్య చిచ్చురగులుస్తున్నది.

అవసరానికి ఆదుకునే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

ప్రతి ఒక్కరూ ఒక విషయాన్ని గురించి తరచుగా ఆలోచిస్తుంటారు. దాన్ని గురించి బహిరంగంగా చెప్పగలవాడే విజయవంతమైన రాజకీయవేత్త.



థియోడర్ రూజ్వెల్ట్

# ముంచుకొస్తున్న ఆహార సంక్షోభాన్ని ఆపలేమా?

**అర్బన్ అగ్రికల్చర్ వల్ల పండే పంటలు తక్కువ ధరలకు బీద ప్రజలకు అందించవచ్చు. పోషకాలు ఎక్కువగా ఉండే వంగడాలతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ దేశాలన్నీ ప్రోత్సహించాలి. లేదంటే 2040 కల్లా వ్యవసాయ భూమి నిస్సారమైపోతుందని ఎఫ్ఏఓ నివేదిక తెలియచేస్తున్నది. ప్రపంచ మానవాళికి 98శాతం ఆహారాన్ని అందించే నేలను సారవంతంగా ఉంచే సాంకేతికతను అలవర్చుకొని చౌడు భూముల్లో కూడా పంటలను పండించే వ్యవసాయ విధానాలను అలవర్చుకొని, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తే ప్రపంచ ఆకలికేకలను ఆపడం మరింత సులభమే.**



డాక్టర్ శెట్టెం ఆంజనేయులు

ప్రపంచంలోని ప్రజలందరికీ సురక్షితమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవడం ఆయా దేశాల పాలకుల కనీస కర్తవ్యం. ఆహార భద్రతను పర్యవేక్షరిస్తూ ప్రపంచ దేశాలకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఐక్యరాజ్యసమితి అనుబంధంగా ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) 1945 అక్టోబరు 16న స్థాపించబడినది. ప్రస్తుతం 195సభ్య దేశాలుగా ఉన్నసంస్థ అక్టోబరు 16ను ప్రపంచ ఆహార దినంగా జరుపుకోవడం ఆనవాయితీ. మెరుగైన జీవితం, మెరుగైన భవిష్యత్తుకోసం ఆహార హక్కు అనే నినాదంతో 2024 సంవత్సరపు ప్రపంచ ఆహార దినాన్ని జరుపుకుంటున్నాం. ఎఫ్ఏఓ ప్రకారం ఆహార భద్రత అంటే ఆరోగ్యకరమైన జీవనాన్ని గడిపేందుకు అవసరమైన సురక్షితమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రజలందరికీ అన్ని కాలాల్లో అందుబాటులో ఉంచడమే. వివిధ అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రకారం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా 85కోట్ల మంది ఆకలితో నిద్రిస్తున్నారు. 42 శాతం ప్రపంచ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడానికి తగినంత ఆర్థిక స్తోమత లేదు. 2023 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం సహారా, దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు అత్యధిక ఆకలి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగాను, పశ్చిమాసియా ఉత్తరాఫ్రికాలో సాధారణ ఆకలి స్థాయిలో కలిగిన ప్రాంతాలుగాను నమోదయినాయి. అలాగే తొమ్మిది దేశాలు భయంకర ఆకలి స్థాయిలో ఉండగా, 34 దేశాలు ఆందోళనకరమైన, 37 దేశాలు తీవ్రమైన, 50 దేశాలు మధ్యస్థ ఆకలి స్థితిలో ఉన్నవి. పోషకాహార లోపం ఉన్న ప్రజలు ప్రపంచవ్యాప్తంగా 2017లో 57.2 కోట్లు ఉంటే 2023లో వీరి సంఖ్య 73.5 కోట్లకు పెరిగింది అని జి.హెచ్.ఐ సూచి సూచిస్తున్నది. ప్రపంచ ఆకలి సూచి 2023 ప్రకారం మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక తర్వాత మనదేశం ఉండడం గమనార్హం. 2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం, వాతావరణ మార్పులు, భూతాపం వల్ల ఆహార ఉత్పత్తి పంపిణీలకు మరింత విఘాతం కలుగుతున్నది. ఇటువంటి సంధి కాలంలో ఆహార భద్రత మరింత ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నది. గత సంవత్సరంలో ఎల్‌నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదైనది. ముఖ్యంగా ఆగ్నేయాసియాలో వర్షాభావం వల్ల అన్ని ప్రధాన ఆహార ధాన్యాల దిగుబడులు తగ్గాయని ప్రపంచబ్యాంకు నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి 670 మిలియన్ల మంది ఆకలితో అలమటిస్తారని ప్రపంచబ్యాంకు గ్లోబల్ మిషన్ అంచనా వేసింది. 2050 నాటికి ప్రస్తుతం ఉన్న ఆహార ఉత్పత్తి రెట్టింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు ఇది సూచించింది. అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు వాతావరణ వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. వాతావరణ మార్పులకు కారణంగా గత సంవత్సరంలో ఐరోపా, అమెరికా, చైనా దేశాల నదులలో నీటిమట్టం అడుగంటిపోయింది. మొరాకో, స్పెయిన్ దేశాలలో కూరగాయల ఎగుమతులు దెబ్బతినడంతో బ్రిటిష్ సూపర్ మార్కెట్లు వెల వెలపోయాయి. భారత్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. 2023-24లో ధాన్యం ఉత్పత్తి 3.35 శాతం తగ్గవచ్చునని భారత వ్యవసాయశాఖ ఒక ప్రకటన చేసింది. వాతావరణ మార్పులతోపాటు ఉక్రెయిన్ యుద్ధం తెచ్చిపెట్టిన ఎరువుల కొరత ప్రపంచ ఆహారఉత్పత్తిపై విపరీత ప్రభావాన్ని చూపుతున్నది. పంటల దిగుబడి పెంచేందుకు నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం, ఎరువులు అవసరం. వరి పంటకుఫాస్ఫరస్ చాలా అవసరం.




వివిధ కారణాల వల్ల భారత్ మొరవకో నుంచి అధిక ధరకు ఫాస్ఫేట్ దిగుమతి ఒప్పందం కుదుర్చుకుంది. ఫాస్ఫరస్ ఎరువులు నిలిచిపోతే ప్రపంచ విపణిలో దీని ధరలు పెరిగిపోతాయి. ఫాస్ఫరస్ కొరత ఏర్పడితే భారత్‌లో వరి దిగుబడి అమాంతంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటి గణాంకాల ప్రకారం ప్రపంచంలో సగభాగం జనాభాకు బియ్యమే ప్రధాన ఆహారం. ఎరువుల కొరతతో భారత్ నుంచి బియ్యం ఎగుమతులు మందగించితే ప్రపంచంలో ఆహార కొరత ఎదురుకాబోతుంది. చాలా దేశాలు తమ వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువుల కొరకు చాలా మటుకు దిగుమతిపైనే ఆధారపడి ఉన్నవి. ఎరువుల ధరలు మితిమీరి పెరిగితే బీద దేశాల్లో అంత ధరనుపెట్టి దిగుమతి చేసుకోలేవు. దీనివల్ల ఆహారధాన్యాలు పండక ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందంలోని కొన్ని నిర్బంధ నియమాలు భారత్‌తోసహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు శరాఘాతంగా మారాయి. ఆయాదేశాల్లో అమలవుతున్న జాతీయ ఆహార భద్రతా పథకాలకు ఇవి తీవ్ర అవరోధాన్ని కలిగిస్తున్నాయి. ఆహార భద్రతకు విఘాతం కలిగించే మరో అంశం ఆహార వృధా. ప్రపంచవ్యాప్తంగా ఆహార వృధాపై ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యూకేకి చెందిన వెస్ట్ అండర్ రిసోర్స్ యాక్షన్ ప్రోగ్రాం సంస్థలు ఆహార వృధా సూచి నివేదిక 2024పేరుతో విడుదల చేసినవి. దీనిప్రకారం ప్రపంచంలో 2022లో 550కోట్ల టన్నుల మేర ఆహార పదార్థాలు ఉత్పత్తి అయ్యాయి. వీటిలో 105 కోట్ల టన్నుల ఆహార పదార్థాలు వృధా అయినట్లు లెక్కతేలింది. 2019లో ఉత్పత్తి అయినమొత్తం ఆహారంలో 17శాతం వృధా అయినట్లు గుర్తించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా వృధాఅయిన ఆహారంలో గృహాల వాటా 60శాతం అంటే 631మిలియన్ టన్నులు. హోటల్లో, రెస్టారెంట్లో 28 శాతం అంటే 290 మిలియన్ టన్నులు. ఇతర చోట్ల 12శాతం వృధా అయింది అంటే 131 మిలియన్ టన్నులు. అత్యధికంగా మాల్దీవుల్లో వార్షిక తలసరి ఆహారవృధా 207కిలోలుకాగా భారత్‌లోఅది 55కిలోలని నివేదిక విశ్లేషించింది. ప్రజలు తాజాఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం సరైన నిల్వసదుపాయాలు లేమి, అధిక ఉష్ణోగ్రతల వల్ల పదార్థాలు త్వరగా పాడవడమే వృధాకు ప్రధాన కారణాలుగా విశ్లేషిస్తున్నారు. ఈ సూచిక ప్రకారం భారత్‌లో యేటా ఇళ్లవద్దే సుమారు ఎనిమిది కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతున్నది. సరఫరా నిల్వ వ్యవస్థలలో లోపాలు లక్షల టన్నులు తిండిపదార్థాలు చెడిపోతున్నాయి. పండుగలు, వేడుకల సందర్భంగా అధికమొత్తంలో వంటలు త యారు చేస్తున్నప్పటికీ చివరికి వాటిలో ఎక్కువ భాగాన్ని పారబోస్తున్నారు. ఆహారం వృధా వల్ల ప్రపంచానికి యేటా సుమారు 83లక్షల కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లుతున్నట్లు భారత్‌లో దాదాపు లక్ష కోట్లరూపాయలు వృధా అవుతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. వృధాఅయిన ఆహార పదార్థాలను డంపింగ్ యార్డులు చెత్తకుప్పల్లో పడేయడం వల్ల అవి కుళ్లిపోయే క్రమంలో ప్రమాదకరమైన ఉద్గారాలు వాతావరణంలోకి వెలువడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల్లో 10 శాతం వరకు కల్తిన ఆహారం నుంచే వస్తున్నట్లు అంచనా. ఈ తరుణంలో ఆహార పంటలను పండించడానికి అర్బన్ అగ్రికల్చర్‌ను ప్రోత్సహించాలి. నగరాలు, నగరాల పరిసరాలలో ఇళ్లపైన, ఖాళీస్థలాల్లో చేపట్టే వ్యవసాయ కార్యక్రమాలని అర్బన్ అగ్రికల్చర్‌గా చెప్పవచ్చు. దీనివల్ల పోషకాలతో కూడిన తాజా ఆహార ఉత్పత్తులను స్థానికంగా అందుబాటులోనికి తీసుకొనిరావచ్చు. దూరప్రాంతాల నుంచి ఆహారాన్ని తరలించాల్సిన అసవరాన్ని తగ్గించవచ్చు. అర్బన్ అగ్రికల్చర్ వల్ల పండే పంటలు తక్కువధరలకు బీద ప్రజలకు అందించవచ్చు. పోషకాలు ఎక్కువగా ఉండే వంగడాలతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ దేశాలన్నీ ప్రోత్సహించాలి. లేదంటే 2040 కల్లా వ్యవసాయ భూమి నిస్సారమైపోతుందని ఎఫ్ఏఓ నివేదిక తెలియచేస్తున్నది. ప్రపంచ మానవాళికి 98శాతం ఆహారాన్ని అందించే నేలను సారవంతంగా ఉంచే సాంకేతికతను అలవర్చుకొని చౌడు భూముల్లో కూడా పంటలను పండించేవ్యవసాయ విధానాలను అలవర్చుకొని, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తే ప్రపంచ ఆకలికేకలను ఆపడం మరింత సులభమే. ●

# ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తేనే సామాజిక న్యాయం

సంపతి రమేష్

భారతదేశం అనాదిగా నిచ్చెన మెట్ల కులవ్యవస్థలోకూరుకుపోయినది. ఇందులో షెడ్యూల్డ్ కులాలను అట్టడుగు స్థాయిలో ఉంచారు. వీరంతా వేల సంవత్సరాల నుంచి సామాజిక హక్కులు నిరాకరించబడి, అస్పృశ్యత, అంటరానితనమనే వివక్షకు గురైనారు. ఎస్సీ కులాల్లో సామాజిక సమానత్వం కోసం అమలుపరిచిన ఉప వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదే ఇ.వి చెన్నయ్య వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2004 కేసు. ఇందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 నుంచి అమల్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఉపకులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్రప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కిచెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో 20 యేళ్ల నిరీక్షణకు తెరపడింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ వర్సెస్ దేవీందర్ సింగ్ కేసు విషయంలో ఇ.వి చెన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పును పున:సమీక్షించి ఆగస్టు 1, 2024న ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ప్రకారం ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టాలు అమల్లో ఉన్నట్టే కదా. తెలుగు రాష్ట్రాల్లో కూడా అమలైన 2000నాటి ఎస్సీ వర్గీకరణ చట్టం కూడా అమల్లో ఉన్నట్లే. అలాంటప్పుడు ప్రస్తుత నోటిఫికేషన్‌లో కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేయవచ్చు కదా. అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో ప్రస్తుత నోటిఫికేషన్లలో వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. అప్పుడు పాత పెద్దమనుషుల ఒప్పందం 1956లోని సెక్షన్ 119 కింద ముల్కీ నిబంధనలకు రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు 1972 అక్టోబర్ 3న చారిత్రాత్మక తీర్పునిచ్చింది. అనగా కొత్త చట్టంలో స్థానికత తొలగించినప్పుడు పాత చట్టంలోని స్థానికత చెల్లుబాటు అవుతుందని 1972 నాటి కోర్టు తీర్పు సారాంశం. దీన్ని బట్టి ఎస్సీవర్గీకరణపై 2000నాటి పాత చట్టం అమలులో ఉన్నట్టే. ప్రస్తుత ఉద్యోగ నియామకాల్లో కూడా దీన్ని వర్తింపచేయవచ్చు కదా. ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నుఅధ్యయనం చేసేందుకు దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ వర్గీకరణకోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించింది. ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఇది 60రోజుల్లోగా నివేదిక సమర్పించాలని గడువు విధించారు. అనంతరమే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుచేస్తామని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల ఇప్పుడు జరిగే గ్రూప్-1, గ్రూప్-2, ఇతర అత్యున్నత ఉద్యోగనియామకాల్లో ఎస్సీలకు అన్యాయం జరుగుతుంది. అయితే కమిషన్ అధ్యయనం తర్వాత వర్గీకరణ అమలైతే ఎస్సీలకు మరింత లాభం జరగవచ్చేమో కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో చాలా నష్టంజరగవచ్చు. కావున పాత ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను ప్రస్తుత నోటిఫికేషన్‌లో తక్షణం వర్తింప చేయాలి. గ్రూప్ -1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఇతర ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లెన్నో యేళ్ల తర్వాత వస్తుంటాయి. ఎస్సీ ఉపకులాలు వీటినికోల్పోతేఒక తరం నష్టపోతుంది. కాబట్టి ప్రభుత్వం పునరాలోచించి ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా సామాజిక న్యాయం చేయాలి. ●

# ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి!

తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైకాపా మహిళా నేత దివ్వల మాధురిపై దేవస్థానంవారు కేసు నమోదు చేయించారు. అది కూడా సోషల్‌మీడియాలో విజువల్స్‌తో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన తర్వాత మాత్రమే దేవస్థానం అధికారులు స్పందించారు. నిజానికి ఆవిడకు, సహచరుడు దువ్వాడ శ్రీనివాస్‌కి ఆలయ నిబంధనలకు విరుద్ధంగా దర్శనం, తదితర మర్యాదలు జరిగినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇటువంటి విషయాల్లో, ఆలయ పవిత్రతను కాపాడుతామంటున్న అధికారులు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలి. కేసులు నమోదు చేయించి చేతులు దులుపుకుంటే సరిపోదు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. జరిగిన, జరుగుతున్న అక్రమాలకు ఆలయ అధికారులదే పూర్తి బాధ్యత.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధరలను తగ్గించాలి

ఇవాళ ప్రతి వస్తువులధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏమార్గాలు లేవా? పాలకులు ఆలోచించాలి. సామాన్యుడు జీవించే పరిస్థితులు కల్పించాలి.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### కల్తీనెయ్యిపై దర్యాప్తుకి ముహూర్తం ఎప్పుడో?

తిరుమల స్వామివారి ప్రసాదంలో గత పాలకుల నిర్వాకంతో కల్తీ జరిగినట్లు జాతీయ డైరీ సంస్థ ప్రయోగశాల నిర్ధారణ వెలుగులోకి వచ్చి నెల రోజులు గడిచింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తుని కాదని సుప్రీంకోర్టు సి.బి.ఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఓ కొత్త దర్యాప్తు బృందానికి విచారించామని ఆదేశాలు ఇచ్చి పది రోజులు గడిచిపోయాయి. సి.బి.ఐ పర్యవేక్షణలో దర్యాప్తు అంటే ఎన్నిసంవత్సరాలు పడుతుందో ఎవరూచెప్పలేరు? ఇంకా దర్యాప్తుకి శ్రీకారం చుట్టలేదంటేనే దర్యాప్తు తీరు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పలుఅక్రమాలకు పాల్పడిన గత పాలకులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

-మేడసాని నిర్మలా దేవి, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### యువతలో మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం, ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడిని ఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం పాఠశాల, కళాశాలల ఒత్తిడి, సోషల్ మీడియా డిమాండ్, సమాజంలో తమ సొంత గుర్తింపును సృష్టించడానికి మానసికంగా సంఘర్షణకు గురవుతూ, పోరాడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్‌లు, షేర్‌చాట్, ఫేస్ బుక్, యూట్యూబ్ వంటివాటితో గడుపుతున్న టీనేజర్లు ఎక్కువగా హిక్కోమోరి సింద్రోమ్ బారినపడుతున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఫలితంగా యుక్తవయస్సు నుండే యువత పలు మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కరవు భత్యం మంజూరులో జాప్యం

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరవు భత్యంమంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇప్పటికే సుమారు అయిదు డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అయినా ఇప్పటికీ ఒక్క డి.ఏ కూడా ఇవ్వకపోవడంతో ఆయా ఉద్యోగులు అసంతృప్తిలో ఉన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరుగుతున్న ధరలకనుగుణంగా కరవు భత్యం ఇవ్వాలి. దసరా పండు రోజు డి.యేలు ప్రకటిస్తారని అందరూ ఆశపడ్డారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న అన్ని డి.ఏలను మంజూరు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాపల్లిజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వాన్నంగాఉన్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో అప్పులు చేసి తెచ్చిన పప్పు కూడుగా డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లోకి వెళ్లిపోవడం వల్ల కెసిఆర్ స్వార్థం కారణంగా కాంగ్రెస్ వారి తెలివి తక్కువ ఆలోచనకారణంగా విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిన్న రాష్ట్రంగా మారింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారి ఉద్యోగుల సంఖ్యనుపెంచేసింది. రోడ్లు అధ్వాన్నంగా ఉండడంవల్ల యాక్సిడెంట్లు విపరీతంగాజరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజల రక్షణ కోసం రోడ్ల మీద దృష్టిపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# హర్యానాలో బిజెపిది వ్యూహాత్మక విజయం

డాక్టర్ తిరుణహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన హర్యానా, కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు దేశం దృష్టిని ఆకర్షించాయనే చెప్పాలి. రెండు జాతీయ పార్టీలు అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌లు తమ బలాన్ని చూపించుకోవటానికి హర్యానా, కాశ్మీర్ ఎన్నికలను ఒక వేదికగా చేసుకున్నాయి. హర్యానాలో గెలవాలని కాంగ్రెస్, కాశ్మీర్‌లో గెలిచి తన జైత్రయాత్రను కొనసాగించాలని బిజెపిలు సర్వశక్తులు ఒడ్డాయి. కాని ఫలితాలు రెండుపార్టీల ఆలోచనలకు భిన్నంగా వెలువడ్డాయి. రెండురాష్ట్రాలలో ఎగ్జిట్ పోల్ అంచనాలను తలక్రిందులు చేస్తూ ఫలితాలు వెలువడిన తీరు రెండు పార్టీలను ఆలోచనలో అంతర్మథనంలో పడేసినాయి. ముఖ్యంగా హర్యానాలోగెలిచామని అతిధీమాతో గెలుపుముందు బొక్కబోర్లా పడ్డ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరీ దయనీయంగా మారింది. హర్యానాలో కాంగ్రెస్ ఓటమి విశ్లేషకుల అంచనాలకు కూడా అందలేదంటే హర్యానాలో కాంగ్రెస్ ఓటమి స్వయంకృతాపరాధం, బిజెపి గెలుపు వ్యూహాత్మకమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హర్యానాలో వరుసగామూడోసారి గెలిచి బిజెపి హర్యానా రాజకీయ చరిత్రను తిరగరాసిందనే చెప్పాలి. హర్యానాలో బిజెపి వ్యూహాత్మకంగా విజయాన్ని సొంతం చేసుకుంటే అతి విశ్వాసంతో కాంగ్రెస్ ఓటమిని కొనితెచ్చుకుంది. హర్యానా శాసనసభ ఎన్నికలలో గెలుపు అంత సులభం కాదని గ్రహించిన బిజెపి ఎన్నికలకు ఒక సంవత్సరం ముందుగానే తన వ్యూహాలకు పదును పెడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత నుండి బయటపడటానికి తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ లాల్ కట్టర్‌ని తప్పించి రాష్ట్రంలో మెజార్టీ వర్గాలైన ఓబిసీల నుండి నాయబ్ సింగ్ సైనీని ముఖ్యమంత్రిగా చేయటం, 21 మంది ఓబీసీలను శాసనసభ ఎన్నికలలో పోటీకి దింపటం, 60మంది కొత్త ముఖాలకు ఎమ్మెల్యేలుగా పోటీ చేయటానికి అవకాశం కల్పించటం బిజెపికి కలిసి వచ్చింది. బలమైన జాట్ సామాజిక వర్గం బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తుందని గ్రహించిన బిజెపి అగ్రనాయకత్వం జాటేతర వర్గాలైన ఓబీసీలు, రాజపుత్‌లు, బ్రాహ్మణ, పంజాబీల ఓట్లను తనకు అనుకూలంగా సంఘటితం చేసుకోవటంలో విజయవంతమైంది. అలాగే పట్టణ ప్రాంతాలు ముఖ్యంగా ఫరీదాబాద్, గురుగాం లాంటి ప్రాంతాలలో తన పట్టు సడలకుండా చేసుకోవటం, రైతుల వ్యతిరేకతను తగ్గించుకోవటానికి పంటలకు మద్దతు ధరలను పెంచటంతో బిజెపి హర్యానాలో గతంలో కంటే 8 శాసనసభా స్థానాలు అదనంగా గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని మూడోసారి ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లలో చీలిక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, (లాడ్లీ బెహన్ 500కే గ్యాస్ సిలిండర్) ధర్మేంద్ర ప్రధాన్ వ్యూహాలు, బిజెపి సంఘటితంగా పనిచేయటం హర్యానాలో బిజెపిని విజయ తీరాలకు చేర్చాయి. ముఖ్యంగా అమిత్‌షా రాజకీయ వ్యూహాలు, మంత్రాంగంతో ఓడిపోతుందనే చోట కూడా బిజెపి విజయం సాధించగలిగింది. హర్యానా శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి స్వయంకృతాపరాధం. ఓడిపోయే చోట తన వ్యూహాలతో బిజెపి గెలిస్తే, గెలుస్తుందనే చోట కూడా కాంగ్రెస్ తన అతి విశ్వాసంతో అహంకారంతో ఓడిపోయింది. గెలుపుపై అతి ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం చివరికి రాహుల్ గాంధీ సూచనని కూడా పెడచెవిన పెట్టి, కనీసం ఆరు శాసనసభ స్థానాలు ఇచ్చినా పొత్తుకు సిద్ధపడిన తన ఇండియా కూటమి భాగస్వామి ఆప్‌తో పొత్తు పెట్టుకోవటానికి నిరాకరించటం కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద తప్పిదంగానే భావించాలి. ఈ ఎన్నికలలో ఆప్‌కు 1.79 శాతం ఓట్లు వస్తే కాంగ్రెస్‌కు, బిజెపికి మధ్య ఓట్ల వ్యత్యాసం 0.85 శాతం మాత్రమే. జాట్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడాకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం, దళిత నాయకురాలు సిర్సా, లోక్ సభ సభ్యురాలు కుమారి షెల్జాకు ప్రాధాన్యత ఇవ్వకపోవటం కూడా కాంగ్రెస్ పరాజయానికి ఒక కారణంగా భావించాలి. జాట్ ల్యాండ్‌లో కూడా కాంగ్రెస్ 16శాసనసభ స్థానాలు గెలిస్తే, కాంగ్రెస్‌కు ధీటుగా భారతీయ జనతా పార్టీ కూడా 15 శాసనసభ స్థానాలు గెలిచిందంటే జాట్‌లు బిజెపిని తీవ్రంగా వ్యతిరేకించలేదనే విషయం స్పష్టమవుతుంది. మరొకవైపు ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు గంపగుత్తగా కాంగ్రెస్ వైపుకు మొగ్గలేదు. బిఎస్‌పి, ఆజాద్ సమాజ్ పార్టీ వలన దళిత ఓట్లలో చీలిక రావటం, కుమారి షెల్జాకు ప్రాధాన్యత దక్కకపోవటం, బిజెపి దీన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడటంతో, కాంగ్రెస్‌కు దళిత ఓట్లలో నష్టంజరిగింది. బిజెపి కలసికట్టుగా ఎన్నికలను ఎదుర్కొంటే కాంగ్రెస్ వర్గాలుగా విడిపోయి గెలుపు గుర్రాలకు కాకుండా సొంత మనుషులకు టికెట్లు కేటాయించి గెలిచే చోట కాంగ్రెస్‌పార్టీ చేజేతులా ఓటమి కొనితెచ్చుకుంది. హర్యానా, కాశ్మీర్ ఎన్నికల ఫలితాల ప్రభావం మహారాష్ట్ర, జార్ఖండ్, బీహార్, ఢిల్లీ శాసనసభ ఎన్నికలపై కూడా పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, బీహార్‌లలో ఎన్డీఏ కూటమి అధికారంలోఉంటే, ఢిల్లీ, జార్ఖండ్‌లలో ఇండియా కూటమి అధికారంలో ఉంది. ఈ నాలుగు రాష్ట్రాలలో రాజకీయ పరిణామాలు అస్పష్టంగా ఉన్న నేపథ్యంలో గెలుపుకోసం హర్యానాలో అవలంబించిన వ్యూహాలనే బిజెపి ఈ నాలుగు రాష్ట్రాలలో కూడా అవలంబిస్తే, ఇండియా కూటమిలోని పార్టీలు తట్టుకొని నిలబడి బలమైన పోటీఇవ్వగలుగుతాయా, గెలవగలుగుతాయా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఉంటే నాలుగు రాష్ట్రాలలో ఇండియా కూటమికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడేది. కానిహర్యానాలో కాంగ్రెస్ ఓటమి, బిజెపి గెలుపు నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపెడుతుంది. హర్యానా శాసనసభ ఎన్నికలలో ఓటమి తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. తన రాజకీయ వ్యూహాలను మార్చుకోవాలి. తనకు బలం ఉన్న హర్యానాలో ఆప్‌తో పొత్తు పెట్టుకోవటానికి కాంగ్రెస్ సిద్ధపడలేదు. కాని తనకు బలం లేని కాశ్మీర్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకునే ద్వంద్వ వైఖరిని కాంగ్రెస్ పార్టీవిడనాడాలి. మిత్రపక్షంతో బిజెపి వ్యవహరించే తీరు, కాంగ్రెస్ వ్యవహరించే తీరు భిన్నంగాఉంది. బీహార్‌లో ఒక్క లోక్‌సభ సీటుగెలిచిన హిందుస్థాన్ అవామీ లీగ్ నేత జితిన్ రామ్ మాంజికి, కర్ణాటకలో ఒక్క లోక్‌సభ స్థానం గెలిచిన జనతా దళ్ సెక్యులర్ నేత కుమారస్వామికి, ఉత్తరప్రదేశ్ ఒకే ఒక్క లోక్‌సభ స్థానం గెలిచిన రాష్ట్రీయ లోక్‌దళ్ నేత జయంత్‌సింగ్ చౌదరికికేంద్ర క్యాబినెట్ పదవులు బిజెపికేటాయించింది. ఇందుకు భిన్నంగా ఇండియా కూటమిలో ఉన్నపార్టీలను కాంగ్రెస్‌పార్టీ అడుగడుగునా చిన్నచూపు చూస్తుంది, అవమానిస్తుంది. గత బీహార్ శాసనసభ ఎన్నికలలో ఆర్‌జెడి అధికారంలోకి రాకపోవటానికి కారణం కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ కాలం చెల్లిన నేతలతో కాలానుగుణంగా తన రాజకీయ వ్యూహాలను మార్చుకోకపోతే కాంగ్రెస్‌పార్టీ కాలగర్భంలో కలుస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ తాను బలపడాలి. ●



మంగళవారం చెన్నైలో పలుప్రాంతాలు జలమయమైన దృశ్యం



భారీ వర్షాలతో నీట మునిగిన చెన్నై విమానాశ్రయం

# తమిళనాడును ముంచెత్తుతున్న వర్షాలు

## విద్యాసంస్థలకు సెలవు, ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోమ్

**చెన్నై, అక్టోబరు 15:** తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు సహా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు ప్రవేశించింది. ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో సిఎం స్టాలిన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా నేడు పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. విద్యార్థుల భద్రత దృష్ట్యా, చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు సహా పలు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ఆదేశించింది.

మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులకు ఈ నెల 18 వరకు వర్క్‌ఫ్రం హోం అవకాశం కల్పించాల్సిందిగా సిఎం ఎంకె స్టాలిన్ ఐటి సంస్థలకు సూచించారు.

అక్టోబర్ 12 నుంచి 16 మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. రెండురోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# టెలికాం రంగంలో మేటి దేశంగా భారత్



## ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** టెలికాంతో పాటు దాని సంబంధిత టెక్నాలజీలో భారత్ మేటి దేశంగా ఎదుగుతున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ సదస్సులో మంగళవారం ఆయన మాట్లాడారు. భారత్‌లో 120 కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉన్నారని, 95 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీలు భారత్‌లో జరుగుతున్నట్లు మోడీ చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ చాలా కీలకమైన టూల్‌గా మారినట్లు ఆయన తెలిపారు. గ్లోబల్ డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌కు చెందిన నియమనిబంధనలను రూపొందించాలని ప్రధాని మోడీ కోరారు. టెక్నాలజీని సామరస్యపూర్వకంగా వినియోగించేందుకు ఏం చేయాలి, ఏం చేయవద్దో అన్న అంశాలపై నిబంధనలను రూపొందించాలని ప్రధాని మోడీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారుల కోసం ఏవియేషన్ రంగం ఎలాంటి నిబంధనలను రూపొందించిందో అలాగే డిజిటల్ వరల్డ్ కోసం నియమనిబంధనలు తయారుచేయాలని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో గ్లోబల్ సంస్థలు ఏకం కావాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎథికల్‌గా వాడే అంశంపై కూడా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో 5జి టెలికాం సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. 6జి ఏర్పాటు కోసం కూడా పనులు మొదలైనట్లు ఆయన తెలిపారు.

## సీమ మీదుగా బెంగళూరు- గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా బెంగుళూరు- గుల్బర్గా- బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నఎంబర్ 06533 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30, నవంబర్ 02 తేదీల్లో బెంగుళూరు నుంచి రాత్రి 09:15 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 07:40 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31, నవంబర్ 03 తేదీల్లో గుల్బర్గా నుంచి ఉదయం 9:35 గంటలకు బయల్దేరి, అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గమధ్యంలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గీర్, వాడి, షాహాబాద్, స్టేషన్లలో నిలుస్తాయి.

# విశ్రాంతి తీసుకోను.. సాగుతూనే ఉంటా



## ఎన్‌సిపి అధినేత పవార్

## '84యేళ్లు' ప్లకార్డులపై స్పందన

**ముంబై, అక్టోబరు 15:** మహారాష్ట్రలో త్వరలో జరగబోయే ఎన్నికలలో గెలుపు కోసం రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సభలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) అధినేత శరద్ పవార్ మాట్లాడుతున్నప్పుడు కొంతమంది యువకులు '84యేళ్లు' అని రాసి ఉన్న ప్లకార్డులు చూపించటంతో శరద్ పవార్ స్పందించారు. 'నా ఫోటో కింద 84 ఏళ్లు అని రాసిన ప్లకార్డులు పట్టుకొన్న యువకులు ఉన్నారు. మీరు బాధ పడకండి. మన ప్రయాణం సుదీర్ఘమైనది. మహారాష్ట్రను తగిన బాటలో నడిపేంతవరకు ఈ వృద్ధుడు ఆగిపోడు. 84 యేళ్లు అయినా, 90 సంవత్సరాలు పూర్తయినా రాష్ట్రం కోసమే కృషి చేస్తాను. అంతవరకు విశ్రాంతి తీసుకొనేది లేదు. నేను సాగిపోతూనే ఉంటా' అంటూ పవార్ వ్యాఖ్యలు చేశారు. సీట్ల విషయంలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో విభేదాలు వచ్చాయన్న ఊహాగానాలకు పవార్ తీవ్రంగా స్పందించారు. తమ కూటమిపై ఎన్నో ఆరోపణలు వచ్చినా, ఆయన వాటిని తోసిపుచ్చారు. మహారాష్ట్రతో పాటు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం వెల్లడి చేసే అవకాశం ఉంది. ఈరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు ఎన్నికల కమిషన్ సమావేశం అవుతుంది.

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు మూడు లోక్‌సభ స్థానాలు, కనీసం 47 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీలను కూడా ఈసి ఖరారు చేసే అవకాశం ఉన్నది. మహారాష్ట్రలో 288 మంది శాసనసభ్యులు ఉన్నారు. అసెంబ్లీకి ఉన్న గడువు ఈ సంవత్సరం నవంబర్ 26తో పూర్తవుతుంది. బిజెపి, శివసేన, ఎన్సీపీ పార్టీలతో కలిసి ఉన్న మహాయతి సంకీర్ణ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్నది. మరోసారి రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి శిండే వర్గీయులు ప్రయత్నిస్తుంటే, మహావికాస్ అఘాడీ కూటమి అధికారం చేజిక్కించుకో వటానికి గట్టిగానే ప్రయత్నాలు చేస్తోంది.

# హిందూమతంలో ఉండలేను.. బౌద్ధంలోకి వెళ్తున్నా

## కర్ణాటక మంత్రి మహదేవప్ప



**బెంగళూరు, అక్టోబరు 15:** హిందూమతంలో కులాల పిచ్చి కొనసాగుతోందని, ఎటువంటి మార్పులు రావడం లేదని బౌద్ధ మతాన్ని స్వీకరిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మహదేవప్ప ప్రకటించారు. సోమవారం ధర్మచక్ర పరివర్తనా దినాన్ని పురస్కరించుకుని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. హిందూమతంలో కులాల ప్రాధాన్యం జబ్బు వీడలేదని, ఇకపై మార్పులు వచ్చే లక్షణాలు కనిపించడం లేదన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం, భ్రాతృత్వాన్ని బోధించే బౌద్ధ మతాన్ని ఇష్టపడతానని ఆ పోస్టులో రాశారు. వ్యక్తి ఎదుగుదలకు కరుణ, సమానత్వం ముఖ్యమని మంత్రి మహదేవప్ప ప్రస్తావించారు. కుల పిచ్చితో ఉన్న హిందూ మతంలో మార్పు వచ్చే లక్షణాలు ఎక్కడా సాధ్యం కావడం లేదన్నారు. అలాంటి మార్పు తర్వలో రావాలన్నారు. భారత మూల మతంగా బౌద్ధధర్మాన్ని ప్రచారం చేయాలని భావిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో ప్రతిష్టాత్మక మైసూరు దసరా ఉత్సవాల్లో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు విజయవంతమయ్యేందుకు దాదాపు 20 రోజులుగా మైసూరులోనే ఉంటూ పర్యవేక్షించారు. సాక్షాత్తు మంత్రే హిందూమతంపై విరుచుకుపడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దసరా ముగిసిన ఒక్కరోజునే ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించడం సర్వత్రా చర్చకు కారణమవుతోంది.



## ఎన్నికల ఉచితాలపై ఇసికి 'సుప్రీం'నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు15:** రాజకీయ పార్టీలు ఇచ్చే ఎన్నికల ఉచిత హామీలపై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. కేంద్రానికీ, భారత ఎన్నికల సంఘానికీ సుప్రీంకోర్టు నోటీసులను పంపింది. ఎన్నికలప్పుడు రాజకీయ పార్టీలు ఎరగా చూపే ఉచిత హామీలను లంచాల కింద పరిగణించాలన్న అభ్యర్థనతో బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఎన్నికల సమయంలో ఉచిత హామీలను కట్టడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోమని పోల్ ప్యానెల్‌కు ఉత్తర్వులు మంజూరు చేయమని అభ్యర్థించారు. ఇటువంటి వాగ్దానాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారం ఎక్కువ అవుతుందని కోరారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ అభ్యర్థనను పరిశీలించింది. ఇటువంటి విషయంపైనే పెండింగ్ ఉన్న అనేక కేసులతో పాటు ఈ అంశంపైన కూడా విచారణ జరపాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ విషయమై కేంద్రంతో పాటుగా ఈసీకి నోటీసులను కోర్టు జారీ చేసింది. ఈ విషయంగా సత్వర విచారణ జర పాలని ఫిర్యాదుదారుని తరపు న్యాయవాది విజయ్ హన్సారియా అభ్యర్థించారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత హామీలు ఓట ర్లను ప్రభావితం చేయటంతో పాటు ఎన్నికల ప్రక్రియ శుద్ధతకు విఘాతమని కోర్టుకు తెలిపారు.

# జమ్ము-కాశ్మీర్‌లో నేడే కొత్త సర్కార్

## ప్రభుత్వం ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లాను ఆహ్వానించిన లెఫ్టినెంట్ గవర్నర్



**శ్రీనగర్, అక్టోబరు 15:** జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌సి, కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. జమ్ముకశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా రేపు ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లాను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆహ్వానించారు. ఈ విషయాన్ని ఒమర్ అబ్దుల్లా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అక్టోబర్ 16న ప్రమాణస్వీకారం చేయాల్సిందిగా ఆహ్వానిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ పంపిన లేఖను ట్వీట్‌కు జతచేశారు. కాగా, ఇటీవలె జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ మెజారిటీ సీట్లు దక్కించుకున్న విషయం తెలిసిందే. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగాను 42 స్థానాల్లో గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ నిలిచింది. ఇక ఇక్కడ ఎన్‌సికి కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాసనసభాపక్ష నేతగా ఒమర్ అబ్దుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరాయి. దీంతో 16న కొత్త ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణ స్వీకారానికి ఎల్జీ ఆహ్వానించారు. మరోవైపు జమ్ముకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. అది వెంటనే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. కాగా, జమ్ముకశ్మీర్‌లో 2018లో బిజెపి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ కూటమి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో శాసనసభను రద్దుచేసి, ఆరునెలలపాటు గవర్నర్ పాలన విధించారు. అది ముగియడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించింది. 2019లో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ ప్రధాని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ సమయంలో అక్కడ జరిగిన పరిణామాల, భద్రతాపరమైన కారణాలవల్ల 2019 సార్వత్రిక ఎన్నికలతో పాటు అక్కడ పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం వెనకడుగు వేసింది. దీంతో 2019అక్టోబర్ 31న రాష్ట్రపతి పాలనను పొడగిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అది ఇప్పటివరకు కొనసాగుతున్నది. కాగా 90 స్థానాలున్న జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో ఎన్‌సి,కాంగ్రెస్ కూటమికి 54మంది ఎమ్మెల్యేలమద్దతు ఉంది. బిజెపి 29స్థానాల్లో విజయం సాధించింది.

## బాహ్యప్రపంచంలోకి ఇరాన్ అత్యున్నత దళం ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖానీ



**తెహ్రాన్, అక్టోబరు 15:** ఇరాన్‌కు చెందిన అత్యున్నత దళం ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖానీ చాలారోజుల తర్వాత బాహ్య ప్రపంచానికి కనిపించారు. ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రాలను ఇరాన్ ప్రభుత్వ టివి ప్రసారం చేసింది. కొన్నాళ్లక్రితం ఇజ్రాయెల్ చేసిన దాడిలో ఆయన మరణించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఇరాన్ రహస్యాలను ఇజ్రాయెల్‌కు చేరవేయడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు వార్తలొచ్చాయి. హెజ్‌బొల్లా చీఫ్ హత్యలో కూడా ఖానీ పేరున్నట్లు కథనాలొచ్చాయి. ఒక దశలో ఇంటరాగేషన్‌లో ఆయన కుప్పకూలినట్లు వీటిల్లో పేర్కొన్నారు. నిన్న ఇరాన్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి పూర్తిగా అవాస్తమని దౌత్య వర్గాలు పేర్కొన్నాయి. ఆయనకు సుప్రీంలీడర్ ఖమేనీ చేతులమీదుగా అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు మరోవైపు ఐఆర్‌జిసి పేర్కొంది. ఇటీవల మరణించిన ఐఆర్‌జిసి కమాండర్ అబ్బాస్ నీలోఫరుసన్‌కు సంబంధించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇది ఇరాక్‌లోని కర్బలాలో జరిగింది. ఇరాన్‌కు విదేశాల్లో అవసరమైన ఆపరేషన్లను ఖుద్స్ ఫోర్స్ నిర్వహిస్తుంది. లెబనాన్‌లో హెచ్‌బొల్లా, గాజాలో హమాస్, యెమన్‌లో హుతీలకు ఇది చేదోడు వాదోడుగా ఉంటుంది. 2020నాటి ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఖాసిం సులేమానినిపై అమెరికా దాడిచేసి మట్టుబెట్టింది. అనంతరం ఆ బాధ్యతలను ఇస్మాయిల్ ఖానీకి అప్పచెప్పింది. ప్రస్తుతం గాజా, లెబనాన్‌లో జరుగుతున్న యుద్ధాల్లో ఆయనదే కీలక పాత్ర.

# ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదిరింపు





**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** విదేశాలకు వెళ్లే దేశీయ విమానాలకు బాంబు బెదిరింపులు, హెచ్చరికలు రావటం అలజడికి కారణం అయింది. తాజాగా ఢిల్లీ నుంచి షికాగో వెళ్తున్న ఎయిరిండియా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపు వచ్చింది. వెంటనే విమానాన్ని అత్యవసరంగా కెనడాకు మళ్లించామని విమానయాన సంస్థ తెలిపింది. ఢిల్లీ-షికాగో మధ్య నడిచే ఎయిరిండియా విమానం ఏఐ127 మంగళవారం ఢిల్లీ నుంచి బయలుదేరింది. విమాన భద్రతకు ముప్పు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో ఒక పోస్ట్ కనిపించటంతో, ముందస్తు జాగ్రత కోసం విమానాన్ని కెనడాలోని ఇకాలూట్ ఎయిర్‌పోర్టుకు మళ్లించామని ఎయిరిండియా వెల్లడించింది. భద్రతా నిబంధనల ప్రకారం, విమానంతో పాటు ప్రయాణికులను సోదా చేస్తామని పేర్కొంది. సోదా పూర్తయ్యే వరకు ప్రయాణికులకు సహాయం చేయటానికి అక్కడి ఎయిర్‌పోర్టు విభాగాలన్నింటినీ అప్రమత్తం చేశామని, అనంతరం వారి ప్రయాణం కొనసాగు తుందని ఎయిరిండియా ప్రకటించింది. కాగా, మంగళవారం తెల్లవారజామున ఢిల్లీ నుంచి బయలుదేరిన విమానం, అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 7 గంటలకు షికాగో చేరుకోవలసి ఉండగా, ప్రస్తుతం ఆ విమానం ఇంకా కెనడాలోని ఎయిర్‌పోర్టులోనే ఉన్నట్లు ఆన్‌లైన్ ట్రాకింగ్ ప్రకారం సమాచారం అందింది.

## కేరళ మహిళ అప్పు తీర్చిన లులు గ్రూప్ చైర్మన్ అలీ



**కేరళ, అక్టోబరు 15:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న, తలదాచుకునేందుకు నీడ కూడా లేని, ఇద్దరు పిల్లలు కలిగిన కేరళ మహిళను ఒక బిలియనీర్ ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారు. ఆ మహిళకు ఉన్న అప్పును తీర్చి, అదనంగా పది లక్షల రూపాయలు ఇచ్చి, తన సహృదయాన్ని చాటుకున్నారు. ఆయన ప్రముఖ వ్యాపారవేత్త, లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసఫ్ అలీ. యూసఫ్ అలీ చూపిన దాతృత్వం నెట్టింట్లో విహారం చేస్తూ, ఎన్నో ప్రశంసలను మూటగట్టుకుంటోంది. కేరళలోని నార్త్ పరవుర్ నివాసి అయిన సంధ్య, ఆమె భర్త గృహ నిర్మాణం కోసం ఓ ప్రైవేటు సంస్థలో 2019లో రూ.4 లక్షల అప్పు తీసుకున్నారు. కాగా, రెండేళ్ల తర్వాత భార్యాపిల్లలను విడచి సంధ్య భర్త వెళ్లిపోవటంతో రుణభారం మొత్తం సంధ్యపై పడింది. పెరిగిన వడ్డీలతో సహా మొత్తం రూ.8 లక్షలు అయింది. వడ్డీతో సహా మొత్తాన్ని చెల్లించమని ఆమెను హెచ్చరించామని అప్పు ఇచ్చిన సంస్థ తెలిపింది. అనంతరం చట్టపరంగా చర్యలు తీసుకోవటం ప్రారంభించింది. పొట్టకూటికై ఒక బట్టల దుకాణంలో ఆమె పని చేస్తోంది. ఆమె పనిలోకి వెళ్లగానే అప్పు ఇచ్చిన సంస్థ ఆమె ఇంటిని స్వాధీన పరచుకొన్నది. ఈ సంగతి తెలిసి సంధ్య, తన సామాన్లు తీసుకుంటానని ఎంత అభ్యర్థించినా, సంస్థ వారు ఒప్పుకోలేదు. దీంతో సంధ్య, తన ఇద్దరు పిల్లలతో కలిసి కట్టుబట్టలతో రోడ్డున పడింది. ఈ విషయంగా స్థానికులు సంస్థపై ఆగ్రహంతో రగిలిపోయారు. ఇది అంతా స్థానిక మీడియాలో ప్రసారమవటంతో, ఈ విషయం కాస్తా, యూసఫ్ అలీ దృష్టికి వెళ్లింది. యూసఫ్ అలీ తన సిబ్బందిని పంపించి, ఆమె అప్పు మొత్తం చెల్లించారు. అంతేకాకుండా ఆమెకు రూ. 10 లక్షలు ఇచ్చి ఆర్థికంగా సాయపడ్డారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందించారు. యూసఫ్ అలీ దాతృత్వం అందరి మనసులనూ కదిలించింది. తన కుటుంబాన్ని ఈ దుస్థితి నుంచి బయటపడేసినందుకు మీడియా ముఖంగా యూసఫ్ అలీకి సంధ్య కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గత కొద్దికాలంగా లులు ఛైర్మన్ ఉదంతాలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. యూసఫ్ అలీ ఎప్పటికప్పుడు తన అభిమానులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తూనే వున్నారు. ఈ మధ్యనే ఎంతో ఖరీదుగల వాచ్‌ని ఓ అభిమానికి కానుకగా ఇచ్చారు. అంతే కాకుండా ఈయనతో సెల్ఫీ తీసుకోవటానికి ఒక యువతి ప్రయత్నిస్తుంటే, అది చూసి అలీ ఆమె దగ్గరకు తానే వచ్చి, ఫోటోకు నవ్వుతూ, సరదాగా ఫోజులిచ్చారన్నది తెలిసిన విషయమే.

## మనోవేదనతో ప్రభుత్వ ఉన్నతాధికారి ఆత్మహత్య



**కన్నూర్, అక్టోబరు 15:** బదిలీపై వెళ్తున్న తనకు వీడ్కోలు సభ జరుగుతుండగా, తనపై అవినీతి ఆరోపణలు రావటం అవమానంగా భావించిన ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. కన్నూర్ జిల్లాలో అదనపు మేజిస్ట్రేట్‌గా పని చేస్తున్న కేరళకు చెందిన నవీన్‌బాబుకు ఇటీవలే ఏడీఎంగా మరో ప్రాంతానికి బదిలీ అయింది. దాంతో సహోద్యోగులు సోమవారం ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఆ సభకు హాజరయ్యారు. నవీన్‌బాబు అవినీతికి పాల్పడ్డారని జిల్లా పంచాయతీల అధ్యక్షురాలు పీపీ దివ్య సభలో ఆరోపణలు చేశారు. పెట్రోల్ బంకుకు అనుమతినిచ్చే విషయంలో ఆ ఫైల్‌ను పక్కకు పెట్టారని, రెండ్రోజుల కిందటే ఆ ఫైలును ఆమోదించారని, దానికి కారణం తనకు తెలుసని ఆమె పేర్కొన్నారు. మరిన్ని విషయాలు మరో రెండ్రోజుల్లో బహిర్గతం చేస్తానని తెలిపారు. అదే సభలో ఉన్న జిల్లా కలెక్టర్ ముందే దివ్య తనపై ఆరోపణలు కురిపించటంతో, నవీన్‌బాబు అవమానంగా భావించి, మానసికంగా తీవ్ర వేదనకు లోనయ్యారు. మంగళవారం పల్లికున్నులోని తన క్వార్టర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారని నవీన్‌బాబు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# హర్యానాలో కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజీనామా



**హర్యానా, అక్టోబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత, కాంగ్రెస్ పార్టీ హర్యానా ఇన్‌చార్జ్ దీపక్ బబారియా తన పదవికి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ పరాజయానికి తాను నైతిక బాధ్యత వహిస్తున్నానని, ఆ కారణంగా రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి రాజీనామా లేఖను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇంతవరకూ హైకమాండ్ రాజీనామాపై స్పందించలేదన్నారు. ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు వస్తే రాజీనామా చేస్తానని ముందే చెప్పానని, తన స్థానాన్ని భర్తీ చేసుకోవచ్చని అధిష్ఠానానికి తెలియజేసానని బబారియా వివరించారు. ఫలితాలకు నైతికబాధ్యత వహించటంతో పాటు ఇతర ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయని, తన బాధ్యతలు స్వీకరించటానికి సిద్ధంగా ఉన్న వారిని ఈ స్థానంలో నియమించాలని కోరానని అన్నారు. గతంలో లోక్ సభ ఎన్నికలప్పుడు కూడా ఢిల్లీ ఇన్‌చార్జ్ పదవికి రాజీనామా చేస్తానని చెప్పానని, అధిష్ఠానం అప్పుడూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.



## అబ్దుల్‌కలాంకు సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అబ్దుల్ కలాంకు సిఎం రేవంత్‌తోపాటు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతిపై మావోయిస్టు పార్టీ సంతాపం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పౌర హక్కుల నేత, రచయిత ప్రొఫెసర్ సాయిబాబా మృతిపై మావోయిస్టు పార్టీ తీవ్ర సంతాపం తెలిపింది. ఈ మేరకు పా ర్టీ అధికార ప్రతినిధి జగన్ మంగ ళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయిబాబా నెలకొల్పిన ఆశయాలు, ఆదర్శాలను ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు కొనసాగించాలని జగన్ కోరారు. పౌర హక్కుల పరిరక్షణలో ప్రజల తరపున సాయిబాబ ఎంతగానో పోరాడారని జగన్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కూడా సాయిబాబా పాత్ర కీలకంగా వుందని, 1997 వరంగల్ డిక్లరేషన్ సదస్సుకు ఆయన నాయకత్వం వహించారని జగనఖ గుర్తు చేశారు. ప్రజల ప్రాథమిక హక్కులను కా పాడేందుకు సాయిబాబా చేసిన కృషిని అణగారిన వర్గాల వారు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. అనారోగ్యంతో వున్నా కూడా కేంద్రం ఆయనను జైల్లో నిర్బంధించి, చివరకు ఆయన మరణానికి కారణమయ్యిందని జగన్ తెలిపారు. తాడిత, పీడిత వర్గాల కోసం పోరాడిన సాయిబాబాకు మావోయిస్టు పార్టీ జోహార్లు అర్పిస్తుందని ఆయన వెల్లడించారు.

## తెలంగాణలో పలువురు సబ్‌రిజిస్ట్రార్ల బదలీ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో పలువురు గ్రేడ్ 1, గ్రేడ్ 2 సబ్ రిజిస్ట్రార్లను ప్రభుత్వం బదలీ చేసింది. ఈమేరకు మంగళవారం ప్రభుత్వ కార్యదర్శి డా.జ్యోతి బుద్ధ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా దూద్‌బౌలి సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న వై.వనజ కుమారిని కాప్రా సబ్ రిజిస్ట్రార్‌గా, శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్ బి.రాజశేఖర్ రెడ్డిని ఎంవిఎ రంగారెడ్డిగా, గండిపేట సబ్ రిజిస్ట్రార్ కె.మహేందర్‌ను వికారాబాద్‌కు, సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ జగన్మోహన్‌రాజును గోల్కొండ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌గా, పరిగి సబ్ రిజిస్ట్రార్ మధుసూధన్‌రెడ్డిని రంగారెడ్డి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ 2గా, కాప్రా సబ్ రిజిస్ట్రార్ సతీష్ కుమార్‌ను దూద్‌బౌలి సబ్ రిజిస్ట్రార్‌గా ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ సతీష్‌ను ఎంవి,ఎ సబ్ రిజిస్ట్రార్‌గా బదలీ చేశారు. అలాగే, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ సురేందర్‌ను పటాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ 1గా, పటాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ 1గా ఉన్న రవికాంత్‌ను కొడంగల్ సబ్ రిజిస్ట్రార్‌గా, స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఎండి అంజద్ అలీని, జనగాం సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అలాగే, మరో ఏడుగురు సబ్ రిజిస్ట్రార్స్‌ను ఆన్‌డ్యూటీ ప్రాతిపదికన వివిధ ప్రాంతాలకు బదలీ చేశారు.



హిమాచల్‌ప్రదేశ్ మనాలి పర్వతాన్ని అధిరోహించిన పోరాండ శివకుమార్‌రెడ్డి

## హిమచల్ పర్వతాన్ని అధిరోహించిన శివకుమార్ రెడ్డి

**దుబ్బాక, అక్టోబరు 15, ప్రభాతవార్త:** శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో (సె నో టూ డగ్స్) అనే థీమ్‌తో పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. హిమాచల్‌ప్రదేశ్ మనాలిలోని 14600 ఫీట్స్ (4250 మీటర్స్) కలిగిన మౌంట్ పతల్సు పర్వతాన్ని సోమవారం పోరాండ శివకుమార్‌రెడ్డి అధిరోహించడు. ఈ సందర్భంగా కోచ్ దీకొండ శివరామ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాఆత్మకంగా చేపట్టిన ( సె నో టూ డగ్స్) అనే నినాదాన్ని ఎంతో మంది యువతకు మాదాక ద్రావ్యాల పట్ల అవగాహన కల్పించే దిశగా పర్వతాన్ని అధిరోహించడం జరి గింది. పర్వతా రోహనకు దాదాపుగా 12 గంటల సమయం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్ద సాని రమేష్‌రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, డిఫెన్స్, స్పోర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పల్లె శ్యామ్‌సుందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛభారత్ కింద రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించండి

### కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌ను కలిసిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్ కింద ఎక్కువ నిధులను కేటాయించాలని బిజెపి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌ని కోరారు. మంగళవారం కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించడంపై అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కువ గృహాలు కేటాయించాలని కోరారు. హైదరాబాద్‌లో చెరువులు మురికి కూపాలుగా మారిపోయాయని, వాటిని శుభ్రం చేయడానికి కావాల్సిన నిధులను కేటాయించాలని కోరారు. స్వచ్ఛ భారత్ కింద ఎక్కువ నిధులను కేటాయింపులు చేయాలని, హైదరాబాద్‌లో ఉన్న పరిశ్రమల నుంచి ఎక్కువ మొత్తంలో సిఎస్ఆర్ నిధులను మల్కాజిగిరి నియోజకవర్గానికి కేటాయించేలా చూడాలని కోరారు.

## గోనె సంచిలో బాలిక మృతదేహం

**హైదరాబాద్ (జీడిమెట్ల), అక్టోబరు 15, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ కుమార్తెదిగా గుర్తించారు. 7నెలల నుంచి ప్రభాకర్ ఫ్యామిలీతో సూరారంలో నివాసం ఉంటున్నాడు. అక్టోబర్ 12న కూతురు జోష్న (7) కనిపించడం లేదని సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఈ క్రమంలో ఇవాళ బాసరగడి గ్రామంలో గోనెసంచిలో బాలిక మృతదేహం కనిపించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. బాలికను ఎవరు హత్య చేశారు.. ఎందుకు హత్య చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# గాంధీ, గాడ్సే సిద్ధాంతం రెండూ ఒకటి కావు

### దామగుండం ప్రాజెక్టుపై బిఆర్ఎస్‌ది మొసలి కన్నీరు

### మంత్రుల ముఖాముఖిలో 160 విన్నపాలు అందుకున్న పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** బిజెపిది గాడ్సే సిద్ధాంతం కాంగ్రెస్‌ది గాంధీ సిద్ధాంతమని ఈ రెండూ ఎప్పటికి ఒక్కటి కావు అని పంచాయతీరాజ్, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో సీతక్క పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ సమాజిక న్యాయం సమసమజ నిర్మాణం అనే సైద్దాంతిక పునాదితో ఈ దేశంలో పంచవర్షప్రణాళికలతో అణగారిన వర్గాల ఆర్థికస్వావలంభనకు పునాది వేసిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలాగా మాట్లాడటం సరికాదని దామగుండం ప్రాజెక్టుకు జివో ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ అని ఆమె ఆరోపించారు. బిఆర్ఎస్ మొసలికన్నీరు కారుస్తున్నదని విమర్శించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటలవరకు సీతక్క ముఖాముఖి కార్యక్రమం కొనసాగింది. మొత్తం 160 విన్నపాలు సీతక్కకు ప్రజల గాంధీభవన్‌లో అందించారు. ఇందులో 35 కలెక్టర్లకు సిఫార్సు చేయాలని వివిధ సమస్యలలతో ప్రజలు ఆర్జీ పెట్టుకొన్నవి ఉన్నాయి. పంచాయతీరాజ్‌శాఖకు చెందిన విన్నపాలు 41 వచ్చాయి. టిపిసిసి కి చెందినవి 7 వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించినవి 29 వివిధ మంత్రులశాఖకు చెందినవి 48 ఆర్జీలు మంత్రి దనసూరి అనసూయ స్వీకరించారు. భూములు లాక్కొన్నారని పదుల సంఖ్యలో వ్యక్తిగత సమస్యలతో వచ్చారని ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు. కొంత మంది గ్రామంలో పూర్వప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి పసిపిల్లల ఆరోగ్యం పోషణ సమస్యలు నివారణకు అంగన్‌వాడీ కేంద్రాలను తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు.



ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కబ్జాలకు గురైన తమ భూములు తనకే దక్కేలా చూడాలని, తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని, 98 డిఎస్‌సి అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలు కల్పించాలని అవినీతి ఇకారులను తొలగించాలని, టిఆర్ఎస్ హయాంలో తమపై దాడదులు చేసిన వారిని తొలగించాలని, తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని సీతక్కకు విన్నపాలు వచ్చాయి. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు త్వరగా పరిష్కరించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాలు అందించారు. పలువురు జిల్లా కలెక్టర్‌లు సంబంధిత శాఖ ఉన్నతాధికారలకు ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు జారీచేశారు. నియమ నిబంధనలకు అనుగణంగా ఆర్జీలు తక్షణం పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని తన సిబ్బందికి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

**ఆదిలాబాద్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ జరిపాం: మంత్రి సీతక్క**

ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ జరిపామని మంత్రి సీతక్క తెలిపారు. పార్లమెంట్ ఎంపి స్థానంలో గెలవకపోవడంతో కొంత యాక్టివిటి తగ్గిందని అయితే కార్యకర్తలలో మనోధైర్యం పెపొందించి మరింత ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికలలో పనిచేయిస్తామని ఆమె తెలిపారు. టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంతమ లబ్దిదారులకు అందేలా ఆదిలాబాద్ కార్యకర్తలు కృషిచేయాల్సి ఉంటుందని కాంగ్రెస్ ఇచ్చినహామిలు ఖచ్చితంగా అమలు చేస్తున్నదని ప్రతి అడవిబిడ్డకు తెలియజెప్పాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఆదిలాబాదద్ కాంగ్రెస్ ఇంచార్జ్ కందిశ్రీనివాసరెడ్డి నియోజకవర్గాల వారిగా సమస్యలను వివరించారు.

## భారతీయ ప్రమాణాలతో ప్రపంచానికి సుస్థిర భవిష్యత్తు

### ప్రపంచ ప్రమాణాల దినోత్సవాల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** సుస్థిర ప్రపంచాన్ని నిర్మించడంలో భారతీయ ప్రమాణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొ న్నారు. కేవలం నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగిస్తామని, నాణ్యమైన వాతా వరణాన్ని రూపొందించేందుకు సహకరి స్తామని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత కట్టుబాటు పెట్టుకోవాలన్నారు. మంగళవారం నగరంలోని ఒక హోటల్‌లో భారతీయ ప్రమాణాల బ్యూరో (బిఐఎస్) ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ప్రమా ణాల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. భారతీయ ప్రమా ణాల ప్రభావం ప్రతి ఒక్కరి జీవితాలపై ఉందని… మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన అలవాట్లనూ మార్చు కోవాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్రపంచ ప్రమాణాల దినోత్సవ సందేశంతో పాటు 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వ రయ్య, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయులు సుస్థిరా భివృద్ధి లక్ష్యాల సందేశాన్ని ఎప్పుడో వివరించారని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులతో కేవలం నాణ్యమైన వస్తువులే వినియోగిస్తామని… మార్కెట్‌లో నాణ్యతను డిమాండ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.మల్సూర్ మాట్లాడుతూ… తెలంగాణలో పారిశ్రామిక విప్లవం రాబోతుందన్నారు. పారిశ్రామిక విధానాలు మారుతున్నాయని, సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనలో తమ పాత్ర ఉంటుందని తెలిపారు. అనంతరం బిఐఎస్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ కార్యక్రమ సందేశాన్ని తెలియజేశారు. బిఐఎస్ విద్యాల యాల్లో ఏర్పాటు చేసిన స్టాండర్ట్స్ క్లబ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు స్వాతి, ప్రభుత్వ పాఠశాల, మౌలాలీ, డాక్టర్ వై.వాసు దేవరెడ్డి(గవర్నమెంట్ సిటీ కాలేజ్), డాక్టర్ నరహరి సుజాత(శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)ని సన్మానించారు. అనంతరం అతిథులు రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## నేటి నుంచి పోలీసు డ్యూటీమీట్

### పోలీసు అకాడమీలో నాలుగు రోజులపాటు కొనసాగనున్న క్రీడలు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీసు డ్యూటీ మీట్ బుధవారం మొదలుకానుంది. శివార్లలోని హిమాయత్ సాగర్‌లో గల రాష్ట్ర పో లీసు అకాడమిలో జరగనున్న ఈ పోలీసు డ్యూటీ మీట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాలకు చెందిన 400 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొననున్నారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించనున్నారు. డిజిపి జితేందర్ సహా ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు డ్యూటీ మీట్ జరగడం ఇదే తొలిసారి. రాష్ట్ర సిఐడి విభాగం పోలీసు డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సిఐడి చీఫ్ శిఖా గోయల్ పర్యవేక్షిస్తున్నారు. ఈ డ్యూటీ మీట్‌లో పలురకాల క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో విజేతలు వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న అఖిల భారత పోలీ సు డ్యూటీ మీట్‌లో రాష్ట్ర పోలీసు విభాగం తరపున పాల్గొనేందుకు ఎంపిక చేస్తారు.

## ప్రైవేటు భవనాలకు అద్దె బకాయిలు విడుదల చేయాలి

### మెస్‌చార్జీల పెంపునకు త్వరితగతిన కసరత్తు పూర్తి చేయండి

### కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి పాఠశాలలు సందర్శించాలి

### రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శులతో డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** గురుకుల పాఠశాలలు కొనసాగుతున్న ప్రైవేటు భవనాలకు వెంటనే అద్దె బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల యాజమానులతో మాట్లాడి అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో గురుకుల సొసైటీల కార్యదర్శులతో డిప్యూటీ సిఎం సమీక్ష నిర్వహించారు. గురుకులాల కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు. ఏఏ అంశాలను గమనించారు.ఏ చర్యలు చేపట్టారు నివేదిక ఇవ్వాలని సూచించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలను ఎప్పటికప్పుడు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినందున సంబంధిత అధికారులు సమావేశమై మెస్,కాస్మోటిక్స్, ట్యూటర్ల చార్జీల పెంపునకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని అధికారులను కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు,విద్య శాక ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న నేవీరాడార్

## దేశంలోనే మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

### దేశ భద్రతలో బిఆర్ఎస్ బాధ్యరాహిత్యం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** దేశభద్రతకు, రక్షణశాఖకు సంబంధించి మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు తెలంగాణకు రావడం శుభప్రదం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత నౌకదళానికి సంబంధించిన వెరీ లో ఫ్రీక్వెన్సీ(విఎల్ఎఫ్) కమ్యునికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్(రాడార్ సెంటర్) ఏర్పాటు కోసం ప్రాజెక్టు శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర క్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా భూమిపూజ జరగడం సంతోషకరం అన్నారు. తమిళనాడులోని తిరునెల్వేలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబోమ్మన్ రాడార్ స్టేషన్ దేశంలోని మొట్టమొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోందన్నారు. ఇప్పటికే అదునాతన వెరీ లో ఫ్రీక్వెన్సీ నావల్ కమ్యునికేషన్ స్టేషన్ తమిళనాడులోని తరునెల్వేలిలో ఉండగా, దేశంలో రెండో స్టేషన్ వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిప్స్, సబ్ మెరైన్‌లకు సంబంధించి కమ్యునికేషన్ సిస్టం ఏర్పాటు చేస్తారన్నారు. యుద్ధ సమయంలో, రెగ్యులర్ ప్రొగ్రామ్స్‌లో ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో కమ్యునికేషన్ చేసుకునేలా రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంలో 2010లో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదన వచ్చిందని, ఆ తరువాత అనేక రకాల అనుమతులు రావడం జరిగిందన్నారు. 2017లో డిసెంబరు 12న తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించి ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు అనుమతులు ఇస్తూ జిఓనెంబరు.44ను విడుదల చేశారన్నారు. 1100 హెక్టార్ల భూమిని హైదరాబాద్ ఫారెస్టు డివిజన్‌లోని దామగుండం అటవీ ప్రాంతంలో భూమిని విఎల్ఎఫ్ రాడార్ సెంటర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.



రాడార్ ప్రాజెక్టు అనుమతి విషయంలో బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ కుటుంబం బాధ్యరాహిత్యంగా, రెండు నాల్కాల ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఇది బిఆర్ఎస్ దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ఉన్నప్పుడు జిఓలు విడుదల చేస, ప్రాజెక్టు పనులు మొదలు పెట్టగానే సికింద్రాబాద్‌లోని బైసన్ పోలోల్యాండ్ సెక్రటేరియట్ కోసం ఇవ్వాలని, అప్పుడు పంచానామా చేసి భూమి కేటాయిస్తామని చెప్పింది. సెక్రటేరియట్ నిర్మాణానికి స్థలం ఇవ్వకూడదంటూ, ఇబ్బందలు వస్తాయంటూ చాలా మంది క్రీడాకారులు, పర్యావరణ వేత్తలు రక్షణ శాఖకు ఉత్తరాలు రాయడంతో పాటు కోర్టును ఆశ్రయించారన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోమాట మాట్లాడటం అలవాటే అన్నారు. దేశ భద్రత, రక్షణ విషయంలో బిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందన్నారు. మాజీ సిఎం కెసిఆర్ చైనా సైనికుల ఘర్షణలో భారత సైనికులు పారిపోయి వచ్చారంటూ దేశ భద్రత గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. పాకిస్తాన్‌పై బారత్ సర్జికల్ స్ట్రైయిక్‌పై ఆధారాలు, సాక్ష్యాలు ఏవి అంటూ బిఆర్ఎస్ నాయకులు బాధ్యతారాహితంగా మాట్లాడారన్నారు. దేశ రక్షణకు సంబంధించి కార్యక్రమాలను ఏ పౌరుడు వ్యతిరేకిచడం సరికాదు అన్నారు. 14 సంవత్సరాల క్రితమే రాడార్ స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అటవీ ప్రాతంలో చెట్లు, రక్షణ కోసం రూ.130కోట్లు అటవీశాఖకు రక్షణ శాఖ కేటాయించిందన్నారు. 209 ఎకరాల్లో కొంత ప్రాంతంలో మాత్రమే రాడార్ వ్యవస్థ పనిచేసే నేవి సిబ్బందికి నివాసాలను ఏర్పాటు చేస్తారన్నారు.

## ప్రజావాణికి భారీగా తరలివచ్చిన విఆర్ఎలు

### అందిన దరఖాస్తులు 406

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 15, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతీబా పూలే ప్రజాభవన్‌లో మంగళ వారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రాష్ట్రం నలు మూలల నుంచి వివిధ రకాలైన సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియజేసేందుకు పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు తరలి వచ్చారు. వీరిలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్( వీఆర్ఏ)లు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 61సంవత్సరాలు పై బడిన 3797మంది విఆర్ఏ వారసులకు కారుణ్య నియామకం కోసం జారీ చేసిన జీవో నంబర్లు 81,85లను వెంటనే అమలు చేయాలని, వీఆర్ఏలు ప్రజావాణీ ఇంచార్జ్,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలను కల్సి కోరారు. వీఆర్ఏల సమస్యలను విని వారు సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పాటు సబ్ కమిటీ దృష్టికి తీసికెళ్తామని, పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. యూరోపియన్ దేశాల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ బంజారాహిల్స్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ తమనుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి ముఖం చాటేసిందని, బాధితులు ప్రజావాణీ కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. ఈ విషయంపై స్పందించిన చిన్నారెడ్డి నగర పోలీస్ కమీషనర్ కు లేఖ రాసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళ వారం నిర్వహిం చిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. వీటిలో గృహనిర్మాణశాఖ కు సంబంధించి 174 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 38దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌శాఖకు సంబంధించి 34దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 30 దరఖా స్తులు, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖా స్తులు అందినట్లు అధికారులు తెలియ జేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, దివ్య

## సహజ్‌మార్గ్ ఫౌండేషన్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను అందజేసిన ఎల్ఐసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** సహజ్ మార్గ్ స్పిరిచువాలిటీ ఫౌండేషన్ హాస్పిటల్‌కు లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) అంబులెన్స్‌ను అందజేసింది. ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ తరఫున అంబులెన్స్‌ను ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అందజేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ పొలిమేరలోని కొత్తూర్ మండలం చేగూర్ గ్రామంలో ఉన్న హాస్పిటల్ వద్ద అంబులెన్స్ అం దజేత కార్యక్రమం జరిగింది. సహజ్ మార్గ్ ఫౌండేషన్ ప్రపంచంలోనే పెద్దదైన మెడిటేషన్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఫౌండేషన్ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చే క్రమంలో ఎల్ఐసి అంబులెన్స్‌ను అందజేసింది. ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఆసుపత్రి కార్యక్రమాలకు అంబులెన్స్‌ను వినియోగించుకోనుంది. ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ కిషోర్ ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ తరఫున అందజేసిన అంబులెన్స్‌ను స్వీకరించారు. చెగూర్‌లోని గ్రామస్తులకు అందుబాటులో ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు బాగా అందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో 20 పడకలు ఉన్నాయి, 8 మంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారు. చెగూరు చుట్టూ 30 కి.మీ. వరకు ప్రజలకు ఆ ఆసుపత్రి వైద్య సేవలు అందిస్తోంది. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం లేదా నామమాత్రపు చార్జీలతో వైద్యం అందించడం ఈ ఆసుపత్రి ప్రత్యేకత. ప్రతి నెల 8 నుంచి 10 సార్లు అంబులెన్స్ అవసరం ఉండేదని, కానీ ఇప్పుడు ఎల్ఐసి అందించిన అంబులెన్స్ వల్ల ఆ అవసరాలు తీరుతాయని డాక్టర్ కిశోర్ తెలిపారు. పునీత్ కుమార్ మాట్లాడుతూ తమ ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ విస్తృతమైన ప్రజా సేవా కార్యక్రమాలను చేపడుతుందని, ఈ క్రమంలో వెయ్యి కోట్ల వరకు కార్పరస్ ఫండ్‌ను కూడా సమకూర్చుకుందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను కూడా అందజేస్తున్నామన్నారు. ఎల్ఐసి తరఫున జిబివి రామయ్య,ప్రమోద్ కుమార్ సాహూ,ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వైద్యవృత్తి అన్నింటికన్నా గొప్పది

## జూడాల సమస్యల పరిష్కారానికి

## రూ.200 కోట్లు కేటాయింపు

## గాంధీ మెడికల్ కళాశాలలో వసతిగృహాలకు మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన

### విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** వైద్య వృత్తి మానవత్వంతో కూడుకున్నదనీ, అన్నింటికన్నా గొప్ప వృత్తి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జూడాల సమస్యల పరిష్కారం కోసం 2 రోజుల్లో రూ.200 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో సీనియర్ రెసిడెంట్ల హాస్టల్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ గత పాలకులు దాదాపు 6 ఏళ్లుగా గాంధీలో ఐవీఎఫ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని చెప్పి పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిసారిగా ఐవిఎఫ్ సెంటర్‌ను గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందనీ, పేద మహిళలకు తల్లి కావాలనే ఆకాంక్ష నెరవేరాలని పేర్కొన్నారు. 15 రోజుల్లో పేట్ల బుర్జు మెటర్నిటీ ఆసుపత్రిలో కూడా ఐవీఎఫ్ కేంద్రం ఏర్పాటు చేస్తామనీ, వరంగల్, నిజామాబాద్‌లో కూడా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. గత పాలకులు ఎన్నికల ముందు 8 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి మౌలిక వసతులు లేకుండానే ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గత 7 నెలల్లో కష్టపడి 8 కొత్త మెడికల్ కాలేజీలు తెచ్చామనీ, రాష్ట్రంలో కనీసం 6 క్యాన్సర్ కేంద్రాలు, సుమారు 73 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్య వైద్యంకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హాస్టల్ భవనాలు లేక చాలాకాలంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారనీ, ఐవీఎఫ్‌ను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి గాంధీ ఆసుపత్రిలో ప్రారంభించామన్నారు. వైద్యులు ఓపికగా రోగులకు సేవ చేయాలనీ, ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకే అనే అభిప్రాయం పోగొట్టాల్సిన బాధ్యత వైద్యులదేనని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం సూచించారు.

## టిపిసిసి అనుబంధ సంఘాల సమావేశం వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అనుబంధసంఘాల సమావేశం వాయిదా వేస్తూ టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ పత్రికా ప్రకటన విడుదలచేశారు. బుధవారం మధ్యాహ్నం మూడుగంటలకు టిపిసిసి అనుబంధ సంఘాల చైర్మన్ అధ్యక్షుల సమావేశం జరుగాల్సి ఉంది. అయితే హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశం, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ల సమావేశం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉంటుంది. కార్పొరేటర్ల సమావేశం మూడుగంటలకు ఉంటుంది.



## ఉద్యోగుల పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

### సమస్యలను పరిష్కరించాలంటూ

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని టీఎన్‌జీవో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని, ఏపీ నుంచి తెలంగాణకి తిరిగి వచ్చిన తెలంగాణ ఉద్యోగులకి పోస్టింగ్స్ ఇచ్చి.. జీతాలు చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏ మరియు బిల్లులను విడుదల చేయాలన్నారు. జీవో 317ను పునః సమీక్షించాలని, సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎసను పునరుద్ధరించాలని సీఎస్‌ని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్వరలో అన్ని సమస్యలకి పరిష్కారం చూపుతామని తెలియజేశారని టీఎన్‌జీవో నేతలు తెలిపారు.

## పకడ్బందీగా రైతు బీమాకు మొబైల్ యాప్

**హైదరబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రైతు బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు గాను ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను వ్యవసాయ శాఖ అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ యాప్‌తో పథకం అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను నివారించి, సజావుగా అమలు చేయడంలో భాగంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. రాష్ట్రంలోని 18 నుండి 60 ఏళ్ల లోపు వయసు ఉన్న రైతులు ఏ కారణం వల్ల మృతి చెందినా, సంబంధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున సాయం అందిస్తోంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యతో 10 శాతం మంది రైతు కుటుంబాలకు ఈ పథకంలో సాయం అందడం లేదు. ప్రధానంగా వయో పరిమితి, ఆధార్‌లో తప్పులు, నామినీ పేర్లు సరిగా లేకపోవడం, బ్యాంక్ ఖాతల నెంబరులో పొరపాట్లు, మరణ ధృవీకరణ పత్రాల జాప్యం, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో రైతు కుంటుంబాలకు బీమా పరిహారం అందడం లేదు. వీటితో పాటు బీమా పరిధిలోకి కొత్త రైతుల నమోదులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని మరింత పటిష్టంగా, సమస్యలు లేకుండా ఉండేలా యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది.

# తెలంగాణలో నవంబరు నుంచి స్క్రాప్ పాలసీ అమలు

### 15 యేళ్లు దాటిన వాహనాలను తుక్కుగా మార్పు

### తుక్కు కేంద్రాల నిర్వహణకు నాలుగు సంస్థల దరఖాస్తు

### మూడింటి తనిఖీ పూర్తి, వారం, పది రోజుల్లో అనుమతి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో కాలం చెల్లిన వాహ నాలను తుక్కుగా మార్చే ప్రక్రియ నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానుంది. వారం రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహన తుక్కు విధానాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వాహనాలను తుక్కుగా మార్చే కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ తుది ధశకు చేరుకుంది. ఇందుకోసం ప్రైవేటు కేంద్రాలకు అనుమతి ఇవ్వనున్నారు. పదిహేనేళ్లు దాటిన వాహనాలను తుక్కుగా స్వచ్ఛందంగా మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటి సెంటర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ విధానం కింద తెలంగాణకు మూడు కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. ప్రస్తుతానికి స్క్రాపింగ్ కోసం నాలుగు ప్రైవేట్ సంస్థలు దరఖాస్తు చేశాయి.

అయితే, ఆయా కేంద్రాలు కేంద్రం విధించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా ? లేదా ? అనే అంశాలను తేల్చేందుకు ఇటీవల అధికారులు వాటిని తనిఖీ చేశారు. మరో పది రోజుల్లో వాటిలో అనుకూలమైన కేంద్రాలను పచ్చజెండా ఊపనున్నారు. ఆ వెంటనే వాహనాలను తుక్కుగా మార్చే ప్రక్రియ ప్రారంభం కానుంది.

కాలం చెల్లిన వాహనాలను స్క్రాపింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2021లో చట్ట సవరణ చేసింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఈ విధానం 16 రాష్ట్రాలలో అమలులో ఉంది. తుక్కు విధానం ప్రకటించిన ఈ వారం రోజుల్లో తెలంగాణలో కేవలం ఐదుగురు వాహనదారులు మాత్రమే తమ 15 ఏళ్లు దాటిన వాహనాలను తుక్కుగా మార్చేందుకు ఆసక్తి చూపారు. అయితే, ఈ విధానం నిర్బంధం కాకపోవడంతో పదిహేనేళ్లు దాటిన వాహనాలకు ఫిట్‌నెస్ చేయించి గ్రీన్ టాక్స్ చెల్లించి మరో ఐదేళ్లు నడుపుకునే విధానం అమలవుతోంది. గ్రీన్ టాక్స్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దీంతో చాలా రాష్ట్రాలు స్క్రాపింగ్ విధానంలో దాన్ని కొనసాగిస్తున్నాయి. ఇటీవలే పొరుగు రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వం కూడా దాన్నే అనుసరించాలని నిర్ణయించి పాలసీలో పొందుపరచింది. దీంతో కాలం తీరిన వాహనాలను తుక్కుగా మార్చడం కంటే గ్రీన్ టాక్స్ చెల్లించి ఐదేళ్లు చొప్పున రెండు దఫాలు అనుమతి పొంది నడుపుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేంద్రం ఈ విధానం తెచ్చిన తరువాత ఢిల్లీ మినహా దేశవ్యాప్తంగా కేవలం 44000 వాహనాలను మాత్రమే తుక్కుగా మార్చారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో కాలం చెల్లిన తుక్కు వాహనాల స్క్రాపింగ్‌కు సంబంధించి ఓ పెద్ద వాహన తయారీ సంస్థకు స్క్రాపింగ్ సెంటర్ ఉంది. వెహికిల్ స్క్రాపింగ్ ఫెసిలిటి సెంటర్‌కు నిర్వహణకు అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసింది. కానీ అ తరువాత స్పందించడం మానేసింది. దీంతో దరఖాస్తు చేసిన మరో మూడు కేంద్రాల వద్దకు వెళ్లి అక్కడి వసతులను తనిఖీ చేసి వచ్చారు. ఇదిలా ఉండగా, తెలంగాణ రవాణా శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 15 ఏళ్లు గడువు తీరిన వాహనాలు దాదాపు 21 లక్షలకు పైగా ఉన్నాయి. వీటిలో సింహభాగం అంటే 9 లక్షలకు పైగా గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఆ తరువాతి స్థానంలో రంగారెడ్డి జిల్లాలో 2.3 లక్షల వాహనాలు ఉన్నాయి. వీటిలోనూ అధిక శాతం ద్విచక్ర వాహనాలే కావడం గమనార్హం.

# రుణభారం తగ్గింపునకు నీటిపారుదలశాఖ కసరత్తు

### వడ్డీభారం తగ్గింపునకు ప్రణాళికలు

### దీర్ఘకాలిక రుణాలవైపు నీటిపారుదలశాఖ మొగ్గు

### ఏసియా ఇన్‌ఫ్రా స్ట్రక్షర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ భేటీ



**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖ ప్రస్తుతం తీసుకున్న రుణాలను స్వల్పకాలికం నుంచి దీర్ఘకాలిక రుణాలుగా మార్పు చేయడం ద్వారా వడ్డీచెల్లింపుల భారంలో వెసులుబాటు లభించడంతోపాటు ఖజానా మీద ఒత్తిడి తగ్గించడానికి దోహదపడుతుందని రాష్ట్ర నీటిపారుదలశాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు,. మంగళవారం జలసౌధలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అద్యక్షతన ఏషియల్ ఇన్ఫ్రాస్ట్రక్షర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ప్రతినిధులతో ఆయన సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ భేటిలో నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జ, ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఇఎన్‌సి అనీల్‌కుమార్, నాగేందర్‌రావు, డిప్యూటి ఇఎన్‌సి కె.శ్రీనివాస, ఏఐఐబి ప్రతినిధి సంగ్మాకిమ్,రాజేష్‌యాదవ్‌లు పాల్గొని పెండింగ్ ప్రాజెక్టుల రుణాల విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త ఆయకట్టును సృష్టించి ఆహారభద్రత సాధించడానికి పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తిచేయాల్సి ఉంటుందని దీనికి దీర్ఘకాలిక రుణాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే విధంగా గతంలో ప్రభుత్వం ఆలోచనా రాహిత్యంగా చేసిన రుణాలు దీర్ఘకాలిక రుణాలుగా మార్చాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలిపారు. ఏఐఐబి ప్రతినిధులు ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులకు కూడా వాటిని వర్తింపచేయాలని కోరారు. ఎస్ఎల్‌బిసి, పాలమూరు రంగారెడ్డిలతో పాటు నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులకు దీర్ఘకాలిక ఋణాలు ఉపయోగించడం ద్వారా త్వరితగతిన తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని ఉత్తమ్ తెలిపారు.ఆసియా మౌళిక వసతుల కల్పన పెట్టుబడుల బ్యాంకు అధికారులతో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రామకృష్ణరావు రుణాల మార్పు, దీర్ఘకాలి రుణాలు పొందం వంటి అంశాలపై సమాలోచనలు చేయాలని మంత్రి నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జకు ఆదేశాలు జారీచేశారు. ప్రాజెక్టుల పాలనపరమైన అనుమతులు త్వరగా పొందాలని కూడా ఉత్తమ్ సలహా ఇచ్చారు. దీర్ఘకాలిక రుణాలు నీటిపారుదలశాఖ తీసుకొని ఇఎంఐ మొత్తం కూడా తగ్గించుకోవడానికి వీలవుతుందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలకు తొలోదకాలు ఇచ్చి నాసిరకమైన ప్రాజెక్టులు కట్టడంతో అందులో నీరు కూడా నిలుపుకోని పరిస్థితి దాపురించింది. మరోవైపు పెనుభారం ఖజానాపై పెరిగింది. ఈ భారం తగ్గించుకొంటూ కొత్త ప్రాజెక్టులు పకడ్బందిగా నాణ్యతా ప్రమాణాలతో కట్టడానికి నీటిపారుదలశాఖ కసరత్తు ప్రారంభించింది. స్వల్పకాలిక రుణాలతో పోల్చితే దీర్ఘకాలిక రుణాలు తీసుకొంటే ప్రస్తుత గత ప్రభుత్వ కారణంగా దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిలో లాభదాయంకగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

### మంత్రి కొండా సురేఖ, ఎంపి రఘునందన్‌రావులపై

# అసభ్యకర పోస్టులు

### ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు

**హైదరబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో పాటు మెదక్ ఎంపి రఘు నందన్ రావుపై సోషల్ మీడియాలో వరుసగా అసభ్యకర పోస్టులు పెట్టిన ఇద్దరు నేరగాళ్లను సైబర్ క్రైం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఇందులో ఒకరు జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి మహేష్, నిజా మాబాద్ జిల్లా కోనాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ దేవన్నలు వున్నారు. తమపై కొందరు వ్యక్తులు అనుచితంగా పోస్టింగులు చేయడంపై కొండా సురేఖతో పాటు ర ఘునందన్ రావులు వేరు వేరుగా ఇటు హైదరాబాద్ అటు దుబ్బాకలో ఫిర్యాదులు చేయడం తెలిసిందే. దీనిపై నిగ్గు తేల్చేందుకు సైబర్ క్రైం పోలీసులు పలు బృందా లుగా విడిపోయి గాలింపు చేబట్టగా ఇందులో ఇద్దరు నేరగాళ్లు మంగళవారం పట్టుబడ్డారు. వీరిని రిమాండుకు తరలించగా మిగతా వారి కోసం గాలింపు చేబట్టారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరచిన సమస్యలను పరిష్కరించాలి

### టిజెఎంయు నేత హనుమంతు ముదిరాజ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీజీఎస్‌ఆర్టీసీకి సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను వెంటనే పరిష్కరించాలని టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టీజేఎంయూ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ సచివాలయంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి టీజీఎస్ఆర్‌టిసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. హనుమంతు ముదిరాజ్ 2013కు సంబంధించిన బాండ్ డబ్బులు చాలామందికి ఇచ్చారనీ, అయితే ఇంకా మిగిలిన అందరికీ ఇవ్వాలని కోరారు.

# తల్లిదండ్రులు గర్వించే స్థాయికి ఎదగాలి: మంత్రి సీతక్క

### సైదాబాద్‌లోని ప్రభుత్వ సదనం, పరిశీలన గృహాన్ని సందర్శించిన మంత్రి



ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 15, ప్రభాతవార్త :** సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలుర సదనం, ప్రభుత్వ బాలుర పరిశీలన గృహాన్ని మంత్రి సీతక్క మంగళవారంనసందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జువెనైల్ హోం అంటే పరివర్తన కేంద్రమని, ఇక్కడ నుంచి బయటకు వెళ్లే వారు మంచి లక్షణాలతో వెళ్లాలన్నారు. జీవితంలో చిన్న పొరపాటుకు కూడా తావివ్వకూడదని, ఎదుటి వారిని గౌరవిం చాలని, అభిమా నించా లని, ప్రేమించాలని అన్నారు. ఇది శిక్షా కాలం కాదని శిక్షణా సమ యమని, మీ అందరిలో మార్పు రావాలని అన్నా రు. పరిస్థితుల ప్రభావం వల్ల ఇక్కడికి వచ్చి ఉండవచ్చని, ఇక్కడ ఒక్క క్షణం కూడా వృథా చేసుకోవద్దని, మాన సికంగా బలోపేతం అవుతూ మంచి పౌరులుగా ఎదగాల న్నారు. హోంలో లైబ్రరీ, యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, స్ఫూర్తి ప్రధాతల పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు గర్వించే స్థాయికి ఎదగాలని సదనంలోని బాలురకు మంత్రి సూచించారు. అందరు కలిసి మెలసి ఉండాలని, సోదర భావంతో మెలగాలన్నారు. మీలోని సృజనాత్మకతకు పదును పెట్టాలన్నారు. సిబ్బంది మానవతా దృక్పథంతో పనిచేయాలని, విధ్యార్థులకు అండగా నిలవాలని సూచించారు. తెలిసి తెలియక చేసిన తప్పులతో ఇక్కడకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకువస్తున్నామని అన్నారు. విద్య, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామని, టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. విలు విద్యలో జాతీయ స్థాయి వరకు రాణించడం అభినందనీయన్నారు. ఇక్కడి అవసరాలను సమీక్షించి విధ్యార్థులు కోరిన అన్ని వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు సదనంలోని ఆర్చరీని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లి, డిప్యూటీ డైరెక్టర్ మీర్జా అలీ బేగ్, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్‌కు భద్రత పెంపు

### మహారాష్ట్ర మాజీమంత్రి బాబాసిద్దిఖీ హత్య ప్రభావం..

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ముంబాయిలో మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీని గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్చి చంపిన తరువాత బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు అక్కడి సర్కారు భద్రతను పెంచింది. ఈ మేరకు మంగళవారం నిర్ణయం తీసుకున్నారు,. సల్మాన్ ఖాన్‌కు ప్రస్తుతం వై ప్లస్ భద్రత వుం డడం తెలిసిందే. బాబా సిద్దిఖీ హత్య తరువాత వై.ప్లస్ భద్రతలో మరో లేయర్‌ను అదనంగా చేర్చారు. దీంతో పాటు ముంబాయిలోని సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద భద్రత ను మరింత పెంచారు. ఆయనకు ఇప్పుడున్న పోలీసు ఎస్కార్టులో అదనపు సిబ్బందిని కేటాయించారు. గత ఏప్రిల్ నెలలో సల్మాన్ ఖాన్ వుండే గెలాక్సీ అపార్ట్‌మెంట్ ఎలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ను లక్ష్యం చేసుకుని కాల్పులకు దిగడం తెలిసిందే. ఈ ఘటన సంచలనం రేపింది. కాగా అపార్ట్‌మెంట్ బయట కాల్పులకు దిగిన షార్ప్ షూటర్లను పోలీసులు అరెస్టు చేసి విచారించగా తాము లారెన్స్ బిష్ణోయ్ నియమించిన కిరాయి హంతకులమని, సల్మాన్ ఖాన్‌ను చంపేందుకు వచ్చినట్లు తెలిపారు. దీని తరువాత సల్మాన్ ఖాన్‌కు వై.ప్లస్ భద్రతను కేటాయించారు. దీని తరువాత ఆయన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో రాకపోకలు సాగిస్తున్నారు.

సల్మాన్‌ఖాన్ ఎక్కడకు షూటింగ్‌కు వెళ్లినా అక్కడి పోలీసులకు ముందుగానే సమాచారం ఇస్తారు. షూటింగ్ లోకేషన్‌లో స్థానిక పోలీసులు ముందుగానే బందోబస్తు ఏర్పాటు చే స్తారు. దీంతో పాటు మహారాష్ట్రలోని పన్వేల్‌లో గల సల్మాన్ ఖాన్ ఫాం హౌస్ వద్ద కూడా భద్రతను పెంచారు. ఫాం హౌస్ బయట, లోపల 24 గంటల పహారా ఏ ర్పాటు చేశారు. గత జూన్ నెలలో తన ఫాం హౌస్‌కు వచ్చిన సమయంలో సల్మాన్ ఖాన్‌ను హత్య చేసేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ పథకం రచించగా చివరి నిమిషంలో పోలీసులు దానిని విఫలం చేశారు. సల్మాన్ ఖాన్ ప్రయాణిస్తున్న కారును ఆపి, ఆయనపై ఎకె 47తో కాల్పులు జరపాలని బిష్ణోయ్ గ్యాంగ్ వ్యూహం రచించగా చివరి నిమిషంలో అది బెడిసి కొట్టింది. కాగా సల్మాన్ ఖాన్‌కు భద్రత కోసం నియమించిన పోలీసులు అన్ని రకాల ఆయుధాలను వినియోగించడంలో శిక్షణ పొందినట్లు ముంబయి పోలీసులు తెలిపారు.

వీటికి అదనంగా సల్మాన్ ఖాన్ వ్యక్తి గత అంగరక్షకుడు షేరాతో పాటు ప్రైవేటు ప్రైవేటు సెక్యూరిటీ అదనంగా వుంటుంది.

# అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

### లక్షలాది మంది భక్తులు హాజరు

### భారీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసిన ఉత్సవం

### అశోక్ గజపతి రాజుతో పాటు మంత్రులు కొండపల్లి, సంధ్యారాణి హాజరు

**విజయనగరం,అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రం విజయనగరంలో మంగళవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లమ్మ సిరిమాను సం బరం అంబరాన్ని తాకింది.లక్షలాది మంది భక్తు లు ఈ ఉత్సవాన్ని వీక్షించి తరించారు. మెయిన్‌రోడ్డులో ఉన్న పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి ఈ సిరిమాను సమీపంలోని విజయనగరం పూసపాటి గజపతుల కోట వరకు మూడు సార్లు తిరిగింది. సిరిమాను పై పూజారి బంటుపల్లి వెంకటరావు సాంప్రదాయ బద్ధంగా కూర్చుని ఉండగా భక్తులు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం సిరిమానును కదిలించి అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు మూడు సార్లు తిప్పారు.ఈ సిరిమాను ఉత్సవం చూసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరై సిరిమాను వేడుకను తిలకించారు. సిరిమానుకు ముందు బెస్తవారి అంజలి రథం, తెల్లఏనుగు తదితర వాహనాలు కూడా తిరిగాయి. ముందు నుంచి పగడ్బందీగా చేసిన ఏర్పాట్లు మేరకు ఎలాంటి ఆలస్యం జరుగకుండా సకాలం లోనే సిరిమాను ఊరేగింపును నిర్వహించారు. సుమారు 3.30 గంటల ప్రాంతంలో సిరిమాను తొలి సారి కదలగా 5.15 గంటల సమయానికి మూడు సార్లు పూర్తయి తిరిగి సిరిమాను ఆలయ సమీపంలోని మూడులాంతర్లరకు చేరింది. ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగ కుండానే ఉత్సవం విజయవంతం కావడంతో దేవాదాయశాఖ అధికారులతో పాటు వివిధ శాఖ లకు చెందిన అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.గతంతో పోలిస్తే ఈ ఏడాది జన ప్ర వాహం ఎక్కువే వచ్చినప్పటికి పోలీసులు నాలు గు వైపులనుంచి కోట సమీపానికి పెద్ద సంఖ్యలో భక్తులు రాకుండా ఎక్కడికక్కడ బారికేడ్లు కట్టి భక్తులను నిలువరించడంతో ఎలాంటి రద్దీ లేకుం డా ఉత్సవం పూర్తయింది.భక్తులు దూరం నుంచే సిరిమానును వీక్షించి నమస్కారం చేసుకునా న్నరు. మొక్కులు చెల్లించుకున్నారు. సిరిమాను ఉత్సవం అనంతరం ఆలయం వద్దకు మొత్తం జనం చరుకునేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతం రాత్రి వరకు కిక్కిరిసింది. విజయనగరం ఎస్పి వకుల్ జిందల్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బం దోబస్తు ఏర్పాటయింది. కాగా సిరిమాను ఉత్సవాన్ని పూసపాటి వంశీయులకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు,ఆయన సతీమణి సునీలా గజపతిరాజు, ఆయన కుమార్తె విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజులతో పాటు రాష్ట్ర ఎంఎస్‌ఎంఇశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఉండి ఎంఎల్‌ఏ రఘు రామకృష్ణంరాజు, విజయనగరం , విశాఖపట్నం ఎంపిలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, తదితరులు కోట బురుజు పై నుంచి వీక్షించారు. కాగా ఎం ఎల్‌సి బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి, మాజీ ఎంపి బొత్స ఝాన్సిలక్ష్మి ప్రతి సంవత్సరం లాగానే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద కూర్చుని సిరిమాను ఉత్సవాన్ని వీక్షించారు. సిరిమాను ఉత్సవానికి ముందు మంత్రులు కొండపల్లి శ్రీనివాస్,గుమ్మడి సంధ్యారాణి, ఎంఎల్‌ఏలు అదితి గజపతిరాజు,రఘురామకృష్ణంరాజు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్ తదితరులు పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవానికి పోలీసు శాఖ రాష్ట్ర అదనపు డిజిపి ప్రతాప్, దేవాధాయ శాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ తదితరులు కూడా హాజరు కాగా ముఖ్య ఉత్సవ అధికారిగా త్రినాథ్ వ్యవహరించారు.



మంగళవారం విజయనగరంలో సిరిమాను సంబరం,సిరిమానుపై అధిరోహించిన పూజారి వెంకటరావు

16-10-24 TERA PAGE 8F:16-10-24 TERA PAGE 8F.qxd 10/15/2024 8:53 PM Page 1



# 'రూ.240 కోట్లతో బాక్సాఫీస్ షేక్ చేస్తున్న వేట్టయన్

సూపర్ స్టార్ రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించినచిత్రం వేట్టయన్-ది హంటర్. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. సుభాస్కరన్ నిర్మాతగా వ్యవహరించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద సత్తా చాటుతోంది. ఏసియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేశారు. సీడెడ్ ఏరియాలో శ్రీ లక్ష్మీ మూవీస్ రిలీజ్ చేసింది. గ్లోబల్‌గా అన్నిఏరియాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతూ రిలీజైన కొద్ది రోజుల్లోను 240 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది ఈ సినిమా. ఇది ఇండియన్ సినిమా చరిత్రలో ఓ మైల్ స్టోన్ అని చెప్పుకోవడమే గాక, లైకా ప్రొడక్షన్స్‌కి మంచిబూస్టింగ్ అని చెప్పొచ్చు. టి.జె జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో పవర్ పుల్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షక లోకాన్ని కట్టిపడేశాయి.ప్రతి షాట్‌లో డైరెక్టర్ టేకింగ్ హైలైట్ అయింది. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, మంజు వారియర్, ఫాహిద్ ఫాజల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుశారా విజయన్ నటన ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. ప్రతి యాక్టర్ కూడా తన ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. అనిరుధ్ అందించిన సంగీతం ఈ సినిమా విజయంలో కీలకం అయింది. లైకా ప్రొడక్షన్స్‌కు చెందిన నిర్మాత సుభాస్కరన్ ఈ సినిమాకు వస్తున్న స్పందన పట్ల గర్వపడుతూ ప్రేక్షక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానుల మద్దతుతో ఈసినిమా విజయవంతంగా ప్రదర్శించబడుతుంది.సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు తారాగణం మొత్తానికి గుర్తుండిపోయే చిత్రంగా ఈ సినిమా నిలుస్తుందని చెప్పుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. లైకా ప్రొడక్షన్స్‌కు చెందిన జికెఎం తమిళ కుమారన్, రెడ్ జాయింట్ మూవీస్ బ్యానర్‌పై ఎం షెన్‌బాగమూర్తి ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.



# అక్టోబర్ 20న 'మెకానిక్ రాకీ' ట్రైలర్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించడానికి రెడీగా ఉన్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా కూయరియాసిటీని క్రియేట్ చేసింది. మొదటి రెండు పాటలకు కూడా అద్భుతమైన స్పందనవచ్చింది. రవితేజ ముళ్ళపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పై నిర్మిస్తున్నారు. సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారుమేకర్స్. మెకానిక్ రాకీ నవంబర్ 22న థియేటర్లలోకిరానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్‌తో కనిపించారు. మీనాక్షి సాంప్రదాయ చీరలో, శ్రద్ధా మోడరన్ అవుట్ ఫిట్‌లో ఆకట్టుకున్నారు. మెకానిక్ రాకీ ట్రైలర్‌ను ఈ నెల 20న విడుదల చేయనున్నట్లు పోస్టర్‌లో తెలియచేశారు మేకర్స్. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని డివోపిగా పనిచేస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. తారాగణం: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష.






# ఈ నెల 31న 'క' రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 31న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. 'క' సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ప్రెస్ మీట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ క సినిమాను ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా రిలీజ్ చేయాలని నిర్ణయించాం. ఆ రోజు చాలా సినిమాలు రిలీజ్‌కు వస్తున్నాయి. థియేటర్స్ దగ్గర పోటీ ఉంది. మేము ఈ నెల 31న రిలీజ్ చేయడానికి కారణం మా వంశీ నదిపాటి. ఆయన మూవీ చూసి మంచి ప్రైస్ ఇచ్చి సినిమా రిలీజ్ చేస్తున్నారు. మా అందరికీ క సినిమాపై సినిమాపై నమ్మకం ఉంది. ఆడియెన్స్ చాలాఎంపికగా థియేటర్స్‌కు వెళ్తున్నారు. కంటెంట్ నచ్చితేనే టికెట్ బుక్ చేసుకుంటున్నారు. మామూవీ టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏదో కొత్త కంటెంట్ మూవీలో ఉండబోతోంది అనే వైబ్ క్రియేట్ అయ్యింది. కంటెంట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ కలిపి క సినిమాను థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం. తమిళంలో సహా అన్ని భాషల్లో ఈ నెల 31న రిలీజ్ చేయాలనే ప్లాన్ చేస్తున్నాం. తమిళనాట స్థానిక సినిమాలు ఎక్కువగా ఉన్నందున థియేటర్స్ అందుబాటులో లేవు అన్నారు. డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ మా క సినిమా ఈ నెల 31న రిలీజ్‌కు వస్తుండడం హ్యాపీగా ఉంది. కథ విన్నప్పటి నుంచి మాకు కిరణ్ ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఏ విషయంలోనూ ఆయన ఇంటర్ ఫియర్ కాలేదు. మేము ఇమాజిన్ చేసుకున్నట్లు మూవీని రూపొందించాం అన్నారు. డైరెక్టర్ సుజీత్ మాట్లాడుతూ, 70 దశకం నేపథ్యంలో క సినిమా సాగుతుంది. అప్పట్లో మనకు సమాచారం ఇచ్చేది పోస్ట్ మ్యాన్. ఆ కాలంలో అభినవ్ వాసుదేవ్ అనే ఓ పోస్ట్ మ్యాన్ జీవితంలో జరిగే కథ ఇది అన్నారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, మా క సినిమాను ఈనెల 31న రిలీజ్ చేస్తున్నాం. మూవీ కంటెంట్ మీదపూర్తి నమ్మకం ఉంది. తప్పకుండా క సినిమా ప్రేక్షకాదరణ పొందుతుంది. కంటెంట్ బాగున్న సినిమాను ఎంత కాంపిటేషన్‌లో అయినా ప్రేక్షకులు చూస్తారు. ఈ నెల 30నే ప్రీమి యర్స్ వేయబోతున్నాం. పండుగకు నాలుగు రోజులు సెలవులు వస్తుండడం అడ్వాంటేజ్ అనుకుంటున్నాం అన్నారు. హీరోయిన్ తన్వీరామ్ మాట్లాడుతూ, క సినిమా లో హీరోయిన్‌గా నటిస్తుండడం హ్యాపీగా ఉంది. దర్శకులు కథ చెప్పినప్పుడు ముందు లైన్‌గా చెప్పారు. ఆ తర్వాత ఫుల్ స్క్రిప్ట్ చెప్పినప్పుడు తర్వాత ఏం జరుగుతుంది అనే క్యూరియా సిటీ కలిగింది.



# డిసెంబర్ 20న 'యూఐ'

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ యూఐ. లహరి ఫిల్మ్స్, జి.మనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కెపి శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్‌తో ఆడియన్స్‌ని ఫాంటసీ వరల్డ్‌లోకి తీసుకెళ్లారు ఉపేంద్ర. తాజాగా మేకర్స్ యూఐ రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. డిసెంబర్ 20న ఈ చిత్రం వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఉపేంద్ర పెద్ద మిషన్ గన్ పట్టుకొని డైనమిక్‌గా నిలుచున్న రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఇందులో రేష్మా నానయ్య, నిది సుబ్బయ్య, మురళీ శర్మ అండ్ పి.రవిశంకర్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ బి.లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్: శివకుమార్ జె, సినిమాటోగ్రఫీ హెచ్‌సి వేణుగోపాల్, వివిఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ సూపర్ వైజ్ చేస్తున్నారు.



# 'ది డీల్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఈశ్వర్ సినిమాతో వెండితెరకు పరిచయమైన హను కోట్ల హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా ది డీల్. ఈ చిత్రాన్ని సిటడెల్ క్రియేషన్స్, డిజి క్వెస్ట్ బ్యానర్‌పై డాక్టర్ అనితరావు సమర్పణలో హెచ్ పద్మా రమకాంతరావు, రామకృష్ణ కొళివి నిర్మించారు. చందన, ధరణి ప్రియ హీరోయిన్స్‌గా నటించారు. ది డీల్ సినిమా అక్టోబర్ 18న విడుదల కాబోతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బసిరెడ్డి మాట్లాడుతూ, ది డీల్ సినిమాను చూశాను. చాలా బాగుంది. నెక్ట్ సీన్ ఏం జరుగుతుందో అనే క్యూరియాసిటీతో మూవీ మొత్తం ఆకట్టుకుంటుంది. ఈ సినిమా టీమ్ బాగా కష్టపడి పని చేశారు. ఈ సినిమా విజయం సాధించి హనుకు, ఇతర టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ మూవీ టీమ్ నాకు చాలా దగ్గరి వాళ్లు. ది డీల్ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే ఆశిస్తున్నాను. నటీనటులు, టెక్నికల్ టీమ్ కష్టపడి వర్క్ చేశారు. సినిమా సక్సెస్ అయి అందరికీ మంచి గుర్తింపు తీసుకువస్తుందని అని అన్నారు. సంగీత దర్శకుడు ఆర్ఆర్ ధృవన్ మాట్లాడుతూ, ది డీల్ సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది అన్నారు. హీరోయిన్ చందన మాట్లాడుతూ, తీన్మార్ వార్తల్లో రాధగా మీ అందరి ఆదరణ పొందాను. నేను న్యూస్ ఛానెల్‌లో ఉన్నప్పుడే ది డీల్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది అన్నారు. నటుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ, ది డీల్ సినిమా ఈ నెల 18న థియేటర్స్‌లోకి వస్తోంది. మీ అందరి ఆదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. మూవీ ప్రెజెంటర్ డా.అనితా రావు మాట్లాడుతూ, మా ది డీల్ సిఇనమాకు ప్రతి ఆర్టిస్ట్, ప్రతి టెక్నీషియన్స్ బాగా సపోర్ట్ చేశారు. ఇది థ్రిల్లర్ సినిమా కాబట్టి వాళ్లతో షూటింగ్‌కు ముందే బాగా డిస్కస్ చేసేవాళ్లం అన్నారు. యాక్టర్ మహేశ్ పవన్ మాట్లాడుతూ, ది డీల్ సినిమాలో మంచి కంటెంట్ ఉంది అన్నారు. హీరో, దర్శకుడు హను కోట్ల మాట్లాడుతూ, ఈ రోజు మమ్మల్ని బ్లెస్ చేసేందుకు వచ్చిన బసిరెడ్డికి, మిర్యాల రవీందర్ రెడ్డికి థాంక్స్ అన్నారు.



# 'సూర్య 45' అనౌన్స్‌మెంట్

జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒండ్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవితం. ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లు రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్, తమ బిగ్గెస్ట్ మూవీ సూర్య 45ని పూజా కార్యక్రమంతో ప్రారంభించింది. ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించనున్న ఈ చిత్రం ప్రొడక్షన్ హౌస్ యొక్క మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మూకుతి అమ్మన్, వీట్ల విశేషం వంటి హిలేరియస్, సోషల్ రెస్పాన్సిబులిటీ కలిగిన చిత్రాలకు దర్శకత్వం వహించిన ఆర్జే బాలాజీ ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఆర్‌జె బాలాజీ ప్రస్తుతం సూర్య 45 ప్రీ-ప్రొడక్షన్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఎక్సయిటింగ్ స్క్రిప్ట్‌పై ఒక సంవత్సరానికిపైగా పని చేస్తున్న ఆయన, ఈపక్కా ఎంటర్‌టైనర్ కోసం లొకేషన్‌లను ఖరారు చేయడానికి రెక్కీ కోసం అనేక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. అకాడమీ అవార్డ్-విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. రెహమాన్, ఇంతకుముందు సిల్లును ఒరు కాదల్, ఆయుధ ఎళుతు, 24 వంటి క్లాసిక్ చిత్రాలలో కలిసి పని చేశారు. నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్-కంపోజర్ కాంబో పని చేస్తున్న ఈ చిత్రం బిగ్గెస్ట్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉండబోతోంది. ఆర్‌కె బాలాజీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నటీనటులు, టెక్నిషియన్స్‌ని ఎంపిక చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీని 2024 నవంబర్‌లో సెట్స్ పైనఇ తీసుకువెళ్లి 2025 సెకండ్ హాఫ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# 'మట్కా' నుంచి సాంగ్ రిలీజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా రిలీజ్‌కు రెడీగా ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. మేకర్స్ ఫస్ట్ సింగిల్ లేలే రాజా విడుదల చేసి మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేశారు. జివి ప్రకాష్ కుమార్ మెమరబుల్ రెట్రో పాటను స్కోర్ చేసారు. 70, 80ల స్టైల్‌లోని కంపోజిషన్ థంపింగ్ బీట్‌లతో అద్భుతంగా ఉంది. భాస్కరభట్ల సాహిత్యం రెట్రో అనుభూతిని కలిగిస్తుంది. నీతి మోహన్ వోకల్స్ కట్టిపడేశాయి. ఈ పాటలో వరుణ్ తేజ్ డిఫరెంట్ గెటప్‌లలో ఆకట్టుకున్నారు. కలర్‌ఫుల్ పబ్ బ్యాక్‌డ్రాప్‌లో చిత్రీకరించిన పాటలో నోరా ఫతేహి రెట్రో లుక్‌లో అలరించింది. ఎక్స్‌ట్రార్డినరీ డ్యాన్స్ మూవ్స్‌తో సోఫియాగా గ్లామర్ క్వీన్‌లా కనిపించి మెస్మరైజ్ చేసింది జానీ మాస్టర్ చేసిన కొరియోగ్రఫీ వింటేజ్ వైబ్స్‌ని తీసుకొచ్చింది. ఇది మ్యూజికల్ ప్రమోషన్‌లకు పెర్ఫెక్ట్ స్టార్ట్, నెక్ట్స్ వచ్చే సాంగ్స్ కోసం స్టేజ్‌ని సెట్ చేసింది. టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో థియేట్రికల్ ట్రైలర్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి మరో హీరోయిన్‌గా కనిపించనుంది. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# 'పాండురంగాపురం' చిత్రంతో హీరోగా శివకృష్ణ..

ఎస్.ఎస్ కనెక్ట్ ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై షరీఫ్ షేక్ దర్శకత్వంలో షరీఫ్ ఎస్.కె. నిర్మిస్తున్న చిత్రం పాండు రంగాపురం. పాత కథి అనేది ట్యాగ్‌లైన్. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ్, మలయాళం భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రం సారథి స్టూడియోలో చిత్రయూనిట్ సభ్యుల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా దర్శకుడు షరీఫ్ షేక్ మాట్లాడుతూ, మా పాండు రంగా పురం చిత్రం హర్రర్, కామెడీ, లవ్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. అద్భుతమైన కథ, కథనాలతో అందరికీనచ్చే పాన్ఇండియా చిత్రంగా తెరకెక్కిస్తున్నాము. మానిర్మాత మంచి అభిరుచి ఉన్న నిర్మాత, అద్భుతమైన చిత్రంగా మీ ముందుకువస్తాము అనిఅన్నారు. హీరో శివకృష్ణ మాట్లాడుతూ, నా తొలి చిత్రంతోనే ఇలాంటి కాన్సెప్ట్‌తో మీ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. కథ, కథనాలు చాలాఅద్భుతంగా ఉన్నాయి. ఎన్నోరోజులు ఈ కథ మీద వర్క్ శ్రా క్రూ దర్శకులు అద్భుతమైన పాన్ ఇండియా చిత్రంగా అన్ని హంగులు ఈ చిత్రంలో ఉండేవిధంగా తయారు చేశాడు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ కుమార్, మేనేజర్: గోపి, అసోసియేట్ డైరెక్టర్స్: యం.సూర్య, సిహెచ్. చరణ్, కె. వడ్డేటి.



# సవాలే అయినా సాధిద్దాం !



పురుషులతో సమానంగా మహిళలూ ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ, ఉన్నత పదవులు చేపట్టడానికి మాత్రం చాలామంది ఆసక్తి చూపడం లేదంటు న్నాయి పలు అధ్యయనాలు. ఇందుకు కుటుంబ సభ్యుల అనారోగ్యాలు పెళ్లి, పిల్లలు, వారి చదువులు.. ఇలా కారణాలు చాలానే. ఓ పక్క ఈ బాధ్యతలూ, మరో పక్క విధుల్నీ సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందే అయినా కొన్ని మార్పులతో ఈ సవాళ్లను అధిగమించొచ్చంటున్నారు నిపుణులు.

మంచి కెరియర్‌లో స్థిరపడాలన్న కల.. ఉద్యోగంలో చేరడంతోనే అది పూర్తయిపోదు. విధులకు హాజరైన మొదటి రోజు నుంచే భవిష్యత్తుని ఊహించాలి. దానికి అనుగుణంగా జీవన ప్రయాణానికి ప్రణాళిక వేసుకోవాలి. పెళ్లి, పిల్లలు వంటి విషయాల్లో స్పష్టతే కాదు.. ఎక్కడ విరామం తీసుకోవాలి? కొత్త బాధ్యతలు తీసుకున్నప్పుడు రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు నడవడానికి ఎవరి సాయం కోరాలి? వంటి విషయాలన్నింటిపై స్పష్టత ఉంటే మీకు ఇబ్బంది ఉండదు.

అవకాశాలు సృష్టించుకోవడం, వచ్చినప్పుడు అందిపుచ్చుకోవడం రెండూ మీ కెరియర్‌కి కీలకమే. అందుకు తగ్గ నిర్వహణా సామర్థ్యాలు మీకున్నాయో లేదో గమనించుకోండి. లేదంటే..

వాటిని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. అవసరమైతే ప్రొఫెషనల్ ఆర్గనైజింగ్ కౌన్సెలర్స్ సాయం తీసుకోండి, ప్రాధమ్యాలు, పని విభజన, నైపుణ్యాల నిర్వహణ ఎలా చేసుకోవాలో చెబుతారు. ఇది మీరు ఉన్నతంగా ఎదిగేందుకు కొంతవరకూ తోడ్పాటునివ్వొచ్చు. పనికి పరిధి ఉండదు. మూసధోరణీ అసలే తగదు. కాలానుగుణంగా వచ్చే మార్పులతో పాటూ ప్రత్యేకంగా మీరున్న రంగంలోని కొత్త పోకడల్ని నిశితంగా పరిశీలించే అలవాటు చేసుకోండి. దానికి తగ్గట్లుగా మీలో ఏ మారునపలు చేసుకోగలరో ఆలోచించండి. స్మార్ట్ వర్క్ చేయడం, వారంలో కొన్నిరోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వంటివి ఏవైనా ఎంచుకోవచ్చు. అప్పుడు సులువుగా రెండు పనుల్నీ చక్కబెట్టు కోవచ్చు. కెరియర్‌లోనూ ముందుకెళ్లొచ్చు.

# లక్షల మంది నిరాశ్రయులకు ఇంటి భోజనం


స్నేహ

ఒకరి కడుపు నింపితే వచ్చే ఆనందమేంటో తెలుసా? అలాగని మీరు తినగా మిగిలింది ఇవ్వొద్దు. మీకు చేసుకునేటప్పుడే ఇద్దరికి ఆదనంగా వండండి. మనవల్ల ఒకరు తృప్తిగా భోంచేశారన్న భావన కలుగుతుంది. మీరే స్వయంగా ఇచ్చారనుకోండి.. ఆ కడుపు నిండిన వారి ముఖంలోని ఆనందం మీకు మరింత సంతోషాన్ని తెచ్చిపెడుతుంది.. అంటూ లక్షలమంది నిరాశ్రయులకు ఇంటి భోజనాన్ని అందిస్తున్నారు స్నేహమోహన్‌దాస్. పండగ సందర్భంగా ఈ కలియుగ అన్నపూర్ణని గూర్చి తెలుసుకుందాం..

మనం పెద్ద పెద్ద దానాలే చేయక్కర్లేదమ్మా.. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టినా చాలు. అదీ గొప్ప సాయమే అనేవారట స్నేహ వాళ్లమ్మ. ప్రత్యేక దినాల్లో పేదలు, పిల్లలను ఇంటికి పిలిచి మరీ అన్నం పెట్టేవారట. అది చూసి అమ్మ, తాతయ్యలతో కలిసి స్నేహం కూడా పెద్దయ్యాక ప్రతివారం గుడిదగ్గర పేదవాళ్లకి భోజనం అందివ్వడం మొదలుపెట్టారు. కడుపు నిండా తినివాళ్లు 'చల్లగా ఉండమ్మా' అనిదీవిస్తోంటే.. ఆ మాటలకంటే వాళ్ల కళ్లల్లోని సంతృప్తే ఆమెకు ఆనందాన్ని ఇచ్చేది. వీళ్లది చెన్నై. స్నేహ అన్నామలై యూనివర్సిటీ నుంచి సోషల్‌వర్క్‌లో పిజి చేశారు. గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా.

ఏం చేసినా పేదవారి కడుపు నింపాలి అనే ఆలోచించేవారమె. చదువుకునేప్పుడు రెస్టరంట్‌లో తిన్నాక చాలామంది టిప్ ఇవ్వడం గమనించిన స్నేహకి ఓ ఆలోచన తట్టింది. రెస్టరంట్ వారితో మాట్లాడి కౌంటర్ దగ్గర ఓ గాజు డబ్బా ఉంచారు. వాళ్లిచ్చేటోకెన్ వెనక రూ.30 ఇవ్వండి. ఒకరి కడుపునింపుతామని రాయించారు. వినియోగదారులు కౌంటర్‌లో అదనంగా రూ.30 చెల్లించి, ఆ టోకెన్‌ని డబ్బాలో వేస్తే చాలు. ప్రతినెలా స్నేహ, తన స్నేహితులు అక్కడికి వచ్చి కూపన్‌లను బట్టి, డబ్బులు సేకరించుకుని వెళ్లేవారు. వాటితో సరకులు కొని వంట చేసి పేదలు, ఫుట్‌పాత్‌లపై ఉండేవారు, అనాథ పిల్లలకు పంచేవారు. అలా సాగుతోన్న తన దారిని 2015లోని చెన్నై వరదలు మార్చాయి. ఆ సమయంలో ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. వారంతా ఆకలితో అలమటించడం చూసిన ఆమె ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా 'ఫుడ్‌బ్యాంక్ ఇండియా' పేరుతో ఆహార సేకరణ మొదలుపెట్టారు. అయితే అందరూ వారు తినగా మిగిలింది ఇవ్వడం చూసి.. మిగిలింది కాదు.. మీతోపాటు మరో ఇద్దరికి వండి దాన్ని ఇవ్వండి.అదే వారికిచ్చే గౌరవం అంటూ ప్రచారం చేశారు. దీనికి స్పందన బాగా వచ్చింది. తనే వారి దగ్గర్నుంచి ఆహారం సేకరించేవారు. అదిచూసి వలంటీర్లూ ముందుకొచ్చారు. ఈమె సేవల గురించి తెలిసి దేశంలోని ఇతర ప్రాంతాల వారూ స్పందించడం మొదలుపెట్టారు. అలా ఇతర నగరాలకూ తన సేవలు విస్తరించారు స్నేహ. సరిగ్గా కొవిడ్‌కి ముందు ఆవిడకు ప్రసవమైంది. ఆ అనిశ్చిత పరిస్థితికి ఆమె కూడా కంగారుపడినా.. ఎంతోమంది ఉపాధి కోల్పోవడం, ఆకలితో అలమటిస్తూ ఉండటం చూసి తట్టుకోలేకపోయారు. కరోనాతోపాటు ఆకలితోనూ పోరాడాలనుకుని అడుగు బయటపెట్టారు. 'గ్రేటర్ చెన్నై కార్పొరేషన్'తో కలిసి పనిచేశారు. పేదవారికి ఆహారం, సరకులు, మందులు ఇవ్వడమే కాదు నీడలేని వారిని షెల్టర్ హోమ్‌లకీ పంపారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ కమ్యూనిటీ కిచెన్‌నీ ఏర్పాటు చేశారు. కేవలం ఆ సమయంలోనే లక్షలమంది కడుపు నింపారామె. ఆ ఏడాది ప్రధాని మోదీ స్ఫూర్తినిచ్చే మహిళల్ని ఎంపిక చేసి, తమ గురించి ఆయన 'ఎక్స్' హ్యాండిల్‌లో పోస్ట్ చేసే అవకాశమిచ్చారు. వారిలో 33 ఏళ్ల స్నేహ కూడా ఒకరు. 'పోషకాహారం అందరి హక్కు అని భావిస్తాన్నేను. అందుకే తాజా ఆహారానికే మా ప్రాధాన్యం. కొన్నిసార్లు వండింది తీసుకుంటే.. ఇంకొన్నిసార్లు ఎవరైనా ఇచ్చిన సరకులనువండించి పంచుతుంటాం. ఎవరూ ఆకలితో ఉండొద్దు అనేదే నా ధ్యేయం అంటారీమె. 'ఫుడ్‌బ్యాంక్'కి దేశవ్యాప్తంగా 20కిపైగా ఛాప్టరులున్నాయి. కేవలం ఆహారం పంచడమే కాదు.. పేదలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేలామా చేస్తున్నారు. తన ఆలోచనతో ఇంతమంది ఆకలి తీరుస్తోన్న స్నేహ.. అన్నపూర్ణే కదూ !

# పిల్లలు అబద్ధాలు ఆడుతున్నారా?

ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.



**అంచనా వేయండి..** పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.


**వాస్తవాలను వివరించండి..** వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారు లతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొను క్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడ కూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి.

# టమాటా పాలక్ పాస్తా

పసందైన క్రీమీ టమాటా పాలకూర పాస్తా తయారీ చాలా కష్టమనుకుంటారు. నిజానికిది సులభమే. ఎలా చేయలంటే

**కావలసినవి :** 2 కప్పుల పాస్తా, 2 చెంచాలు ఆలివ్ నూనె, చెంచా చొప్పున మిరియాల పొడి, వెల్లుల్లి తరుగు, కాస్త ఉప్పు, ఒక ఉల్లపాయ, 2 టొమాటోలు, 50 గ్రాములు మష్రూమ్స్, కట్ట పాలకూర, 5 చెంచాలు వెజ్ మేయోనేజ్, 2 టేబుల్ స్పూన్ల చీజ్ తురుము తీసుకోవాలి.



**తయారీ :** పాస్తాలో ఉప్పు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించండి. అడుగంట కుండా అప్పుడప్పుడు కలియ తిప్పు తుండాలి. దించేసి, నీళ్ల తీసేయండి. కడాయిలో నూనె వేసి.. సన్న సెగమీద వెల్లుల్లి, ఉల్లి తరుగు వేయించండి. అర నిమిషం తర్వాత టొమాటో ముక్కలు రెండు నిమిషాల తర్వాత మష్రూమ్ ముక్కలు, పాలకూర తరుగు వేసి.. ఇంకో మూడు నిమిషాలు ఉడికించండి. చిటికెడు ఉప్పు, పావు చెంచా మిరియాల పొడి వేసి కలపండి. ఒకసారి కడాయి పక్కకు తీసి. మేయోనేజ్ వేసి కలిపి.. మళ్లీ స్టవ్వు మీద పెట్టండి. నీరు ఇంకి తర్వాత.. ఉడికించిన పాస్తా జతచేసి కలియతిప్పి దింపేయండి. ఇది రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కూడా.

# స్నేహం కోసం..



కొంత మంది స్నేహితుల మధ్య ఉండే స్నేహం చూసినవారెవరైనా ఆశ్చర్యపోతారు. అటువంటి స్నేహితులు కూడా ఆకస్మాత్తుగా విడిపోవడం అందరినీ విస్మయానికి గురి చేస్తుంది. ఎంతటి స్నేహాన్నైనా కలకాలం నిలుపుకోవలంటే కొన్ని నియమాలను అనుసరించాల్సిందే అంటున్నారు నిపుణులు.

రోజూ ఎందరినో కలుస్తుంటాం. అయితే కొందరే మనసుకు దగ్గరవుతారు. వారితో స్నేహం చేయాలనిపిస్తుంది. అలాగే అవతలివారు కూడా మనకు స్నేహహస్తాన్ని చాపాలంటే మనవంతు కృషి తప్పనిసరి. ముఖ్యంగా వారెదుట అసమానతలు ప్రదర్శించకూడదు. ఎదుటివారి అభిప్రాయాలను గౌరవిస్తూ.. వారు చెప్పేది పూర్తిగా వినడంతోపాటు మన ఆలోచనలను కూడా పంచుకోవాలి. మనసులో ఉన్నదే మాట్లాడితే మరీ మంచిది. ఎలాగైనా వాళ్లతో స్నేహం చేయాలనుకుని అబద్ధాలు చెప్పడం మంచిది కాదు. కాలక్రమేణా మన గురించి నిజం తెలిస్తే అప్పటివరకు ఏర్పడిన స్నేహం చెడిపోయే ప్రమాదం ఉంది.

**నిలుపుకోవాలి....** స్నేహాన్ని పొందడం ఎంత ముఖ్యమో.. దాన్ని నిలుపుకోవడం అంతకన్నా ముఖ్యమని తెలుసుకోవాలి. లేదంటే మంచి స్నేహాన్ని కోల్పోయిన వాళ్లమవుతాం. ఎదుటివారు మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. వ్యక్తిగత గౌరవాన్ని పాటిస్తూ.. ఎదుటివాళ్ల మర్యాదను కాపాడాలి. స్నేహితులు అవమానపడితే ఆ వేదన మనది కూడా అయితేనే మంచి స్నేహమవుతుంది. అలాగే.. సరదాగానే కదా.. అంటూ నలుగురెదుట వారిని తక్కువ చేసి మాట్లాడితే మనోభావాలను కించపరిచిన వాళ్లమవుతాం. అంతేకాదు.. మన స్నేహాన్ని మనమే తక్కువ చేసుకున్నట్లే. ఆలోచనలు, భావాలు వేరువేరుగా ఉన్నాకూడా పరస్పరం గౌరవించుకొంటే చాలు. ఆ స్నేహాన్ని కలకాలం నిలుపుకోవచ్చు.


**కష్టం వస్తే..** సమస్యలొచ్చినప్పుడు నేనున్నాననే భరోసా స్నేహంలో ఉండాలి. వారి కష్టాన్ని పరిష్కరించడంలో కుడి భుజంగా మారగలగాలి. మనతో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బందినైనా దాటగలమనే నమ్మకాన్ని వారికి అందించాలి. ప్రతిఫలాన్ని ఎదురుచూడకుండా, చేయందించామంటే చాలు. ఆ స్నేహం మనకు జీవితాంతం తోడుంటుంది.

# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

# చర్మం రంగు మారితే..

రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లొచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.



- బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.
- పైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం తిరిగి నిగారించేలా చేస్తాయి.
- స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం.

# ఇంటి తోటకు ఇవి చాలు.. !

ఆరోగ్య కారణాల రీత్యా నేడు అందరి ఇళ్లలో మిద్దెతోటలు, బాల్కనీ తోటలంటూ చాలా మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలు ఆరోగ్యంగానే ఉన్నాయా..! అని ఎప్పుడైనా ఆలోచించారా? వాటిని కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందామా.. !

**అరటి తొక్కల నీళ్లు..** మన ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగా పెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు.

**నిమ్మనీరు..** ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది. నిమ్మకి బదులు నారింజ తొక్కలను కూడా వాడవచ్చు.

# శ్రీరామ భక్తుడు


ఆధ్యాత్మికం



హనుమంతుడు గొప్ప రామ భక్తుడని అందరికీ తెలుసు. ఆయన చిరంజీవి కావడంవలని అన్ని అవతారాల కాలంలోనూ మనకు కన్పిస్తాడు. కృష్ణావతార కాలంలో హనుమంతుడు ద్వారకా నగరంలోని ఒక వనంలో ప్రవేశించి, అక్కడి పరిసరాలను చిందరవందర చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తాడు. ఆయన ఎవరో ఎవ్వరికీ అంతుపట్టలేదు. ఏదో బలమైన కోతి అల్లకల్లోలం చేస్తున్నదని ప్రజలు శ్రీకృష్ణుడికి తెలియజేస్తారు. ఆ కోతిని పట్టుకోవడానికి శ్రీకృష్ణుడు కొందరు బలవంతులను పంపుతాడు కానీ, ఆ కోతి ఎవ్వరికీ లొంగక పోవడంతో అప్పుడు శ్రీకృష్ణుడు ఆ కోతిని తన ఆస్థానానికి తీసుకురమ్మని గరుత్మంతుడ్ని పంపుతాడు. శ్రీకృష్ణుని ఆస్థానానికి రావాలని హనుమంతునికి తెలియజేస్తాడు గరుత్మంతుడు. శ్రీకృష్ణుడు అయితే నాకేంటి, నేను హనుమంతుణ్ణి. శ్రీరాముని అజ్ఞ తప్ప మరొకరి ఆజ్ఞను పాటించను. అని చెబుతాడు హనుమంతుడు. ఆ తర్వాత శ్రీకృష్ణుడు మరొకరిని పంపుతాడు. శ్రీరాముడు నిన్ను రమ్మని పిలుస్తున్నాడు. ఆయన దర్శనానికి రావాలి అని చెప్పగానే హనుమంతుడు వెంటనే సవినయంగా అతని వెంట వెళతాడు అప్పుడు శ్రీకృష్ణుడు, శ్రీరాముని రూపంలో అతనికి దర్శనమిస్తాడు. వెంటనే హనుమంతుడు ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసి, తన కన్నీటితో శ్రీకృష్ణుని పాదాలు కడుగుతాడు. తరువాత శ్రీకృష్ణుని ఆజ్ఞను శిరసావహిస్తూ ద్వారాకనగరానికి ఎలాంటి హానీ తలపెట్టకుండా అక్కడనుండి వెళ్లిపోతాడు.



# కళ్లకి '20' సూత్రం



ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి. ✱. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! ✱. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ✱. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. ✱. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది.



# హాకీ లీగ్‌కు ముగిసిన వేలం

## అత్యధికంగా వెగ్‌సెజ్‌కు రూ.40 లక్షలు

**ఢిల్లీ:** ఏడేళ్ల విరామం తర్వాత మళ్లీ మొదలవుతున్న హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)కు సంబంధించి పురుషుల విభాగం వేలం కార్యక్రమం ముగిసింది. హైదరాబాద్ తూఫాన్స్ జట్టు, కళింగ లాన్సర్స్ జట్టు, సూర్మా హాకీ క్లబ్ తదితర ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొన్నాయి. వేలం రెండో రోజు బెల్జియం స్టార్ మిడ్‌ఫీల్డర్ విక్టర్ వెగ్‌సెజ్‌కు అత్యధికంగా 40 లక్షల రూపాయలు లభించాయి. పంజాబ్‌కు చెందిన సూర్మా హామీ క్లబ్ విక్టర్‌ను కొనుగోలు చేసింది. 28 ఏళ్ల విక్టర్ బెల్జియం తరపున ఇప్పటి వరకూ 175 మ్యాచ్‌లు ఆడాడు. 2020 టోక్యో ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన బెల్జియం జట్టులో, 2018 ప్రపంచ కప్ సాధించిన బెల్జియం జట్టులో విక్టర్ కీలక సభ్యుడుగా వ్యవహరించాడు. ఇక నెదర్లాండ్స్‌కు చెందిన థియరీ బ్రింక్‌మన్, అరుధర్ వాన్ డోరెన్‌లను కళింగ లాన్సర్స్ జట్టు వరుసగా 38 లక్షల రూపాయలకు, 32 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. భారత్ యువ ఆటగాడు మొరాంగ్‌థేమ్ రబిచంద్రను కళింగ లాన్సర్స్ జట్టు 32 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఇక భారత్‌కే చెందిన అంగద్‌బీర్ సింగ్‌ను కళింగ లాన్సర్స్ జట్టు 26 లక్షల రూపాయలకు, రాజిందర్‌ను 23 లక్షల రూపాయలకు హైదరాబాద్ తుపాన్స్ జట్టు కైవసం చేసుకుంది.




# మరో పోరుకు టీమిండియా సిద్ధం

## నేటి నుండి న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్

**ఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్ చేరడమే లక్ష్యంగా టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసిన రోహిత్ సేన, తదుపరి ఈ నెల 16వ తేదీ నుండి న్యూజిలాండ్‌తో జరిగే పోరులోనూ ఇదే తరహా ఫలితాన్ని పునరావృతం చేయాలని పట్టుదలగా ఉంది. ఇందుకోసం ఇప్పటికే భారత్ జట్టు ప్రాక్టీస్‌లో తలమునకలైంది. మరోవైపు శ్రీలంక గడ్డపై టెస్టుల్లో 0-2తో వైట్ వాష్ అయిన న్యూజిలాండ్ జట్టు కనీసం భారత్‌లోనైనా సత్తా చాలనే పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రోహిత్ సేన ప్రస్తుతం అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, న్యూజిలాండ్ ఆరో స్థానంలో ఉంది. టీమిండియా-న్యూజిలాండ్ మధ్య జరిగే టెస్టు సిరీస్‌లో తొలి టెస్టు ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకూ బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలోను, రెండో టెస్టు 24 నుండి 28 వరకూ పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలోను, మూడో టెస్టు నవంబరు 1 నుండి 5వ తేదీ వరకూ ముంబైలోని వాఖండే స్టేడియంలోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మూడు టెస్టులు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరుగుతాయి.



# న్యూజిలాండ్‌తో భారత్ ఢీ

## 24 నుండి మహిళల వన్డే సిరీస్

**ఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ జరగనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ ఛాంపియన్‌షిప్ కింద ఈ సిరీస్ జరుగుతుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ ఈ నెల 24, 27, 29 తేదీల్లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనుంది. మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమవుతాయి. వన్డే ప్రపంచ కప్‌కు ముందు భారత్‌కు ఈ సిరీస్ చాలా కీలకం కానుంది. మరికొద్ది నెలల్లో న్యూజిలాండ్ వన్డే వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇవ్వనుండి. కాగా తాజాగా మహిళల టీ20 వరల్డ్ కప్ మెగా టోర్నీలో భారత్ మహిళల జట్టు అనూహ్యంగా ఇంటిదారి పట్టింది. న్యూజిలాండ్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో వచ్చిన ఫలితాల ఆధారంగా భారత్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించకుండానే గ్రూప్ లీగ్ దశలోనే వెనుదిరిగింది. అంతు ముందుకు భారత్ ఆస్ట్రేలియా చేతిలో 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడిపోవడంతో పాకిస్థాన్, న్యూజిలాండ్ మ్యాచ్ కీలకమైంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినట్లయితే పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న భారత్ సెమీస్‌కు వెళ్లి ఉండేది. అయితే పాకిస్థాన్‌పై 54 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మహిళల టీ20 వరల్డ్ కప్ పాయింట్ల పట్టికలో 3వ స్థానంలో ఉన్న న్యూజిలాండ్ రెండో స్థానానికి చేరడంతో భారత్ సెమీస్‌కు వెళ్లకుండానే కథ ముగిసింది.

# విదేశీ ఆటగాళ్లకు షాక్



## ఐపిఎల్ వేలానికి ముందు ఔట్

## ఊహించని ఫ్రాంఛైజీల నిర్ణయం

**ఢిల్లీ:** త్వరలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజను ప్రారంభం కానుండగా, దీనికి ముందు ఆటగాళ్ల మెగా వేలం నవంబరులో నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇందుకోసం మొత్తం 10 ఫ్రాంచైజీలు తమ సన్నాహాలను ప్రారంభించాయి. ఈ వేలం దృష్ట్యా ఏ ఆటగాళ్లను రిటైన్ చేయాలి, ఎవరిని విడుదల చేయాలనే దానిపై ఫ్రాంచైజీలు జాబితాలను సిద్ధం చేస్తున్నాయి. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు అన్ని ఫ్రాంచైజీలకు ఈ నెల 31వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. ఐపీఎల్ కొత్త నిబంధనల ప్రకారం అన్ని ఫ్రాంచైజీలు తమ జట్లలో ఆరుగులు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవచ్చు. ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్డ్, ఇద్దరుఅన్ క్యాప్డ్ ప్లేయర్లను మాత్రమే ఉంచుకోవచ్చు. దీంతో మెగా వేలానికి ముందు విడుదల చేసే జాబితాలో ఐదుగురు దక్షిణాఫ్రికా ప్లేయర్లను ఫ్రాంచైజీలు చేర్చాయి. వారిలో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఎన్రిక్ నోర్కియాను ఢిల్లీ క్యాపిటల్స్ వదిలించుకునేందుకు సిద్ధమవుతోంది. ఢిల్లీ రూ.6.5 కోట్లకు నోర్కియాను కొనుగోలు చేసింది. కానీ అతని ప్రదర్శన సీజన్ తర్వాత సాధారణమైంది. ఐపీఎల్-2024లో నార్కియా ఆరు మ్యాచ్‌ల్లో 42 సగటు, ఎకానమీ రేటు 13.36 వద్ద కేవలం 7 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో అతని విడుదలకే ఢిల్లీ మొగ్గుచూపుతోంది. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ఐడెన్ మార్క్రామ్, మార్కో జాన్సెన్ ఇరువురు విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. వీరిద్దరినీ ఇప్పుడు వదులు కోవడానికే సన్ రైజర్స్ నిర్ణయం తీసుకుంది. దక్షిణాఫ్రికా టీ20 కెప్టెన్ మార్క్రామ్ గత కొన్నేళ్లుగా సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. దీనితో పాటు, అతను ఎస్ఎ20 లీగ్‌లో హైదారబాద్ ఫ్రాంచైజీ జట్టు తూర్పు కేఫ్‌కు కూడా కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే 2024 ఐపీఎల్‌లో అతని ప్రదర్శన జట్టుకు ప్రత్యేకమైనదిగా కనిపించ లేదు. మార్క్రామ్ 11 మ్యాచ్‌ల్లో ఒకే అర్థ సెంచరీ, 220 పరుగులు మాత్రమే చేశాడు. ఇక ఇదే ఐపీఎల్‌లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలింగ్, ఆలౌ రౌండర్ మార్కో జాన్సెన్ ప్రదర్శన కూడా ప్రత్యేకంగా ఏమీ లేదు. అతని నిరాశ పరిచే ప్రదర్శనను పరిగణలోకి తీసుకుని హైదరాబాద్ ఫ్రాంచైజీ మెగా వేలానికి ముందే సాగనంపనుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో హైదరాబాద్ తరపున మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడగా, ఇందులో ఒకే ఒక వికెట్ మాత్రమే తీసుకోగా, బ్యాటింగ్‌లో 18 పరుగులకే పరిమితమయ్యాడు. ఇప్పుడు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ ఈ ఇరువురి విదేశీ ఆటగాళ్లను బయటకు పంపుతోంది. అలాగే దక్షిణాఫ్రికాకు చెందిన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ నాండ్రే బెర్గర్ రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ద్వారా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో అరంగేట్రం చేశాడు. నాండ్రేను వేలంలో రాజస్థాన్ రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ సీజనులో ఈ బౌలర్ రాజస్థాన్ తరపున ఆరు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను 20.71 సగటు, 8.52 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఇక దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ ఈ సీజనులో ముంబై ఇండియన్స్ తరపున మంచి ప్రదర్శన చేశారు. ఈ సీజనులో అతను 10 మ్యాచ్‌లు ఆడి 26.23 సగటుతో 13 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ ప్రదర్శన 4/34గా నిలిచింది. అయితే ఇతనిని విడుదల చేయాలా వద్దా అనే సందిగ్ధంతో రాజస్థాన్ ఉంది.



# రంజీట్రోఫీలో విదర్భ విజయం

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నీ సీజన్‌ను ఆంధ్ర జట్టు ఓటమితో ఆరంభించింది. మాజీ ఛాంపియన్ విదర్భ జట్టుతో నాగ్‌పూర్‌లో ముగిసిన గ్రూప్ బి తొలి రౌండ్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు 74 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. కాగా 318 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి ఆంధ్రా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 86.4 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 1 వికెట్ నష్టానికి 79 పరుగులతో చివరి రోజు ఆటను కొనసాగించిన ఆంధ్ర జట్టు ఒక దశలో ఒక వికెట్ నష్టానికి 177 పరుగులతో పటిష్టంగా కనిపించింది. అయితే ఓపెనర్ అభిషేక్‌రెడ్డి 78 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్స్, షేక్ రషీద్ 74 పరుగులు, 7 ఫోర్లు చేసి 12 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో ఆంధ్రా జట్టు పతనం మొదలైంది. కెప్టెన్ రికీ భుయ్ 26 పరుగులు, 1 ఫోర్, 1 సిక్స్, శశికాంత్ 25 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో కాస్త పోరాడినా కేఎస్ భరత్ 2 పరుగులు, అశ్విన్ హెబర్ 3 పరుగులు చేసి నిరాశ పరిచారు. విజయ్, లలిత్ మోహన్, సత్యనారాయణరాజు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ అయ్యారు. చివరిగా వికెట్‌గా శశికాంత్ వెనుదిరిగాడు. విదర్భ జట్టు బౌలర్లు ఆదిత్య ధాకరే 4/47, హర్ష దూబే 4/69, అక్షయ్ వాఖరే 2/71తో ఆంధ్ర జట్టు పతనాన్ని శాసించారు.

# ఇక భారత్‌లోనే డేటా సెంటర్లు: ఆకాశ్ అంబానీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ యేడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. ఆత్మనిర్భర్‌లో భాగంగా డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రతి రంగంలోనూ ముందు కెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటి సారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటిఎస్ఎ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3వేల మంది పారిశ్రామిక, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. ది ఫ్యూచర్ ఈ నౌ థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కిపైగా దేశాల నుంచి 400కుపైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈ సందర్భం




గా కేంద్రమంత్రి సింధియా దేశీయ టెలికం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీలో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వంచర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# భారీ సంఖ్యలో వాట్సప్ ఖాతాలపై నిషేధం..

**ముంబై, అక్టోబరు 15:** మెటాకు చెందిన మెసేజింగ్ యాప్ వాట్సప్‌ను మనదేశంలో కోట్లాది మంది వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు దీన్ని అడ్డాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా మోసాలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ఖాతాలపై వాట్సప్ నిషేధం విధించింది. ఒక్క ఆగస్టులోనే సుమారు 80 లక్షల ఖాతాలను సరించిఆగస్టు నెలలో భారీ సంఖ్యలో ఖాతాలపై నిషేధం విధించినట్లు వాట్సప్ తెలిపింది. మొత్తం 84.58 లక్షల ఖాతాలపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఇందులో సుమారు 16.61 లక్షల ఖాతాలను ముందు జాగ్రత్త చర్యగా బ్యాన్ చేశామని తెలిపింది. మోసానికి ఆస్కారం ఉండే బల్క్ మెసేజ్‌లు లేదా అసాధారణ మెసేజ్‌లను వాట్సప్ తన ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ముందుగానే గుర్తించి ఈ చర్యలు చేపట్టింది. అలాగే ఆగస్టు నెలలో గ్రీవెన్స్ మెకానిజం ద్వారా యూజర్ల నుంచి 10,707 ఫిర్యాదులు అందినట్లు వాట్సప్ వెల్లడించింది. వాట్సప్ టర్మ్స్ అండ్ కండీషన్లను ఉల్లంఘించినందుకుగానూ వాట్సప్ ఈ తరహా చర్యలు తీసుకుంటుంది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేతకు బల్క్, స్పామ్ మెసేజులుపంపించడం నిబంధనలకు విరుద్ధం స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా వాట్సప్ చర్యలు తీసుకుంటుంది. అనుచిత ప్రవర్తన, వేధింపులు వంటి విషయాల్లో యూజర్ల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఖాతాలను వాట్సప్ బ్యాన్‌చేస్తుంటుంది.




బ్యాన్ చేసింది. తమ ప్రైవసీ పాలసీని ఉల్లంఘించినందుకుగానూ ఈచర్యలు చేపట్టినట్లు వాట్సప్ తెలిపింది. ఐటి యాక్ట్, 2021 నిబంధనలను అను

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు సూచీలను పడేశాయి. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఆయిల్ రిఫైనింగ్, పెయింట్స్ స్టాక్స్ మాత్రం రాణించడం విశేషం. చివరికి సెన్సెక్స్ 152.93 పాయింట్లు నష్టపోయి 81,820.12 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 70.60 పాయింట్ల నష్టంతో 25,057.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.04గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# టాటా గ్రూప్ నుంచి 5 లక్షల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** రాబోయే ఐదేళ్లలో తయారీ రంగంలో టాటా గ్రూప్ 5 లక్షల ఉద్యోగాలుసృష్టించబోతోందని ఆ గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో ఈ ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఇండియన్‌ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సింపోజియంలో ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. తయారీరం గంలో పెద్దఎత్తున ఉద్యోగ సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని చెప్పారు. సెమీ కండక్టర్, ప్రెసిషన్ మానుఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని చంద్రశేఖరన్ అన్నారు. అస్సోంలోని సెమీ కండక్టర్ ప్లాంట్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలకు సంబంధించి పలు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ ప్లాంట్ల వల్ల



పర్యావరణ వ్యవస్థలో మరిన్ని చిన్న చిన్న పరిశ్రమలు కూడా ఏర్పాటు కానున్నాయని చెప్పారు. తయారీ రంగంలో ఈ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగాలంటే ప్రభుత్వ సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ వంటి తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8-10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రశేఖరన్ చెప్పారు.

# వాణిజ్యం


# త్వరలో మేడిన్ ఇండియా మొబైల్స్: మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ ఫోన్ల తయారీ గురించి ప్రస్తావించారు. సెమీకండక్టర్ విభాగంలో పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పిన ఆయన త్వరలోనే పూర్తిగా మేడిన్ ఇండియా మొబైల్స్ తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొబైల్ తయారీ యూనిట్లు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. 2014లో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 200కి చేరిందన్నారు. ఇంతకుముందు ఫోన్లకు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు ఏకంగా ఆరు రెట్లు మొబైల్స్‌ను ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచ దేశాలకు మేడిన్ ఇండియా మొబైల్స్ అందించాలని చూస్తున్నాం. సెమీ కండక్టర్స్ రంగంలో భారీ పెట్టుబడులు పెడు తున్నాం అని మోడీ వెల్లడించారు. ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయన్నారు. సాంకేతి కత వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మంచి కోసమే వినియోగించాలని హితవు పలికారు.



# గూగుల్ 'న్యూక్లియర్ పవర్' కొనుగోలు!

**ముంబై, అక్టోబరు 15:** ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ తన కృత్రిమమేధ వ్యవస్థలకు అవసరమయ్యే ఎనర్జీ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. భవిష్యత్తులో సంస్థ అవసరాలు తీర్చడానికి వీలుగా స్మాల్ మాడ్యులర్ న్యూక్లియర్ రియాక్టర్ల నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంది. ప్రపంచంలోనే ఒక కార్పొరేట్ సంస్థ ఈ మేరకు వివిధ ఎస్ఎంఆర్‌ల నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవడం ఇది మొదటి సారి కావడం విశేషం. గూగుల్ సంస్థ కైరోస్ పవర్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపింది. 2030 నాటికి కైరోస్ పవర్‌కు చెందిన ఎస్ఎంఆర్ ద్వారా విద్యుత్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పింది. 2035 నాటికి మరిన్ని రియాక్టర్‌లను అందు బాటులోకి తీసుకొచ్చే దిశగా పనిచేయాలని నిర్ణయించింది. ఈ ఒప్పందంలోని అంశాల అమలు తుది దశ చేరేనాటికి ఆరు నుంచి ఏడురియాక్టర్ల ద్వారామొత్తం 500 మెగావాట్ల విద్యుత్‌ను గూగుల్ కొనుగోలు చేయనుంది. అందుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, ఏ ప్రాంతంలోని రియాక్టర్ల నుంచి కొనుగోలు చేయబోతున్నారో మాత్రం తెలియ చేయలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.